నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం
బాపట్ల
శనివారం | 16 ఆగస్టు 2025 | పేజీలు 8









4 లో...

## పేదరిక నిర్మూలనే కూటమి లక్ష్యం

నిరుపేదలకు స్వాతంత్ర్య ఫలాలు అందేలా చేస్తాం

79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి గొట్టిపాటి రవికుమార్

హాజరైన ఎమ్మెల్యేలు వేగేశన, కొండయ్య, కలెక్టర్, ఎస్పీ

ఆకట్టుకున్న ప్రభుత్వ శకటాలు, స్టాల్స్, అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులకు సన్మానం

ప్రభుత్వాధికారులు, వివిధ రంగాల ప్రతినిధులకు ప్రశంసాపత్రాలు అందజేత

## ప్రకాశం ప్రగతికి బాటలు



5 లో...

జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

జాతీయ జెండాను ఆవిష్కరించిన మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి

హాజరైన ఎంపి మాగుంట, ఎమ్మెల్యే దామచర్ల, జిల్లా కలెక్టర్, ఎస్పీ, ప్రజాప్రతినిధులు

ఆకట్టుకున్న ప్రభుత్వ శకటాలు, స్టాల్స్, అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులకు సన్మానం





## స్త్రీశక్తి పథకాన్ని ప్రారంభించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్

గుర్తింపు కార్డుతో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ప్రయాణం ఉచితం

ఐదు రకాల బస్సుల్లో రాష్ట్రమంతా ఉచిత ప్రయాణం

8 లో...

సూపర్ సిక్స్ పథకాలు సమర్థవంతంగా అమలు చేస్తున్నాం



8 లో...

## కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సందడిగా 'ఎట్ హోం'

హాజరైన మంత్రి స్వామి, ఎంపి మాగుంట, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు



## మహిళా సాధికారతకు తొలి ప్రాధాన్యత

'స్త్రీ శక్తి' పథకం ప్రారంభోత్సవంలో మంత్రి స్వామి, ఎంపి మాగుంట, కలెక్టర్, ప్రజాప్రతినిధులు



8 లో...

# పోరాట వీరుల బలిదానంతోనే స్వాతంత్ర్య ఫలాలు: కలెక్టర్

సూర్య ప్రతినిధి బాపట్ల



ఎంతోమంది ప్రాణత్యాగాలు, పోరాట వీరుల బలిదానంతోనే స్వాతంత్ర్య ఫలాలు అందుకున్నామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవంలో భాగంగా శుక్రవారం స్థానిక కలెక్టరేట్ పై జాతీయ జెండాను జిల్లా కలెక్టర్ ఎగురవేశారు. త్రివర్ణ పతాకానికి ఆయన సెల్యూట్ చేసిన తదుపరి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా కలెక్టర్ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రజలనుద్దేశించి ఆయన ప్రసంగించారు. నేటి పిల్లలే రేపటి భావి భారత పౌరులని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అన్నారు. ఎంతోమంది త్యాగాల చేత, ప్రాణాలు అర్పించడం చేత, వారు సర్వాన్ని కోల్పోవడం ద్వారా ఒక వలస సామ్రాజ్యవాద ప్రభుత్వం చేతి నుండి మనం స్వాతంత్ర్యాన్ని పొందామని ఆయన తెలిపారు. స్వాతంత్ర్యం పొందిన తర్వాత స్వేచ్ఛ వాయువులు పీల్చుకుంటున్నామని అన్నారు. మనం మన స్వదేశీ ప్రభుత్వంలో ఎవరిమీద ఆధారపడకుండా, స్వతంత్రంగా, ఆర్థికంగా ఎంతో బ్రహ్మాండమైన పురోగతిని సాధిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి జిల్లా సంయుక్త కలెక్టర్ జి గంగాధర్ గౌడ్, కలెక్టర్ కార్యాలయ పరిపాలనాధికారి మల్లికార్జున రావు, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## చందోలు స్టేషన్‌లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: చందోలు పోలీస్ స్టేషన్ లో 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ట్రైనింగ్ ఎస్సై రాజ్యలక్ష్మి ఆవిష్కరించారు. ఏఎస్ఐ రామయ్య, పోలీస్ సిబ్బంది, సచివాలయం మహిళ సంరక్షణ కార్యదర్శులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## జెండా ఆవిష్కరించిన ఎంపిపి దెందుకూరి

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: 79 వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా పిట్టలవానిపాలెం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జెండాను ఎంపీపీ దెందుకూరి సీతారామరాజు ఆవిష్కరించారు. వైస్ ఎంపీపీ చేబ్రోలు కృపానందం, చందోలు ఎంపీటీసీ -3 చల్లపల్లి విజయరాజు, ఎంపీడీవో అమర్తులూరి ఎలీషా బాబు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## శ్రీచైతన్య పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

అద్దంకి, మేజర్‌న్యూస్: పట్టణంలోని బంగ్లరోడ్ నందుగల శ్రీచైతన్య పాఠశాలలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయు కే. రవీంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా ప్రముఖ న్యాయవాది బత్తుల రామకోటయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.జాతీయజండాను ఎగురవేసిన అనంతరం 150 మీటర్ల జాతీయజెండాతో విద్యార్థుల చేత పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. సాంస్కృత కార్యక్రమాలు జరిపించారు. కార్య క్రమంలో ఆర్ ఐ అనిల్, కో ఆర్డినేటర్ శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సపాల్ అంజుమ్, డీన్ . కోటయ్య, ఇన్చార్జ్ గిరి, ఏ ఓ నారాయణ, మరియు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## మురళీమోహన్‌కు సత్కారం

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని వెల్లటూరు గ్రామంలో ఉన్న హిందూ దేవాదయ లోకల్ ఫండ్ సత్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్లటూరులో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న డాక్టర్ గుర్రం మురళీమోహన్ ను పలువురు సత్కరించారు.ఇటీవల హైదరాబాదులో భారత సేవా రత్న అవార్డు అందుకున్న సందర్భముగా,గత సంవత్సరం కృష్ణా నది వరదల సందర్భంగా లంక గ్రామాల్లో విద్యార్థిని విద్యార్థులకు ఫోరం తరపున.చేసిన సేవలు గుర్తింపుగా,ఓల్డ్ లైబ్రరీ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసి గ్రంథాలయంలో చదువుతున్న ఉద్యోగులకు చేసిన సేవలకు గుర్తింపుగా,పాఠశాల లోని విద్యార్థిని విద్యార్థులు సృజనాత్మకతను వెలికి తీయడంలో ప్రేరణ కల్పించడంలో చేసిన కృషికి గుర్తింపుగా ఈ కార్యక్రమంలో ఏవో.రమేష్,మోటూరు పుణ్య శ్రీనివాసరావు, కాట్రాగడ్డ నాగ మల్లేశ్వరరావు,గ్రామ పెద్దలు,సర్పంచ్ బొజ్జ రవికుమార్,ఎంపీటీసీ వాకా వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సగర్వంగా ఎగిరిన మువ్వన్నెల కీర్తి పతాకం



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: దేశ సమైక్యతకి తలమానికం ఎందరో మహానుభావుల స్వతంత్ర సంబరాల త్యాగఫలం అని అగ్నికుల రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ అన్నారు. 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం నిజాంపట్నం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బొమ్మిడి రామకృష్ణ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నాయకులు, కార్యకర్తలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ కమల్ తాతా నాగేశ్వర రావు, పాఠశాల ప్రిన్సిపాల్ షంషీర్, రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు కారేపల్లి గౌరీ శంకర్, ఆల్ ఇండియా పోర్ట్ ట్రస్ట్ వర్కర్ ఫెడరేషన్ రాష్ట్ర సభ్యులు మరియు భారతీయ జనతా మజ్దూర్ సెల్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పిన్ని సాంబశివరావు, మెరైన్ బోట్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ నరసిం హమూర్తి నాయుడు, నిజాంపట్నం మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఇమ్రాన్ ఖాన్, పి. వెంకటేశ్వరరావు, వి. వెంకటరమణ, డి, బిక్షాలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మండలంలోని ఆయా ప్రభుత్వ మరియు ప్రైవేటు కార్యాలయలో, పాఠశాలలో శుక్రవారం జాతీయ పతాకాన్ని ఎగుర వేసి ఘనంగా జరుపుకున్నారు. అలాగే నిజాంపట్నం మండల పరిషత్ కార్యాలయం ఇన్చార్జి ఎంపీడీవో కుమార స్వామి ఆధ్వర్యంలో మరియు పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి ఎం .శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య, ఎంపీపీ మోపిదేవి హరినాథ్ బాబు పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో కుమారస్వామి, ఎంపీటీసీ నాజర్ ఖాన్, సర్పంచ్ కట్ట పోలేరమ్మ, ఉప సర్పంచ్ మార్కండేయులు, కార్యదర్శి ఎం. శ్రీనివా సరావు, పంచాయితీ మెంబర్లు,, సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీస్ ప్రధాన కార్యాలయంలో పంద్రాగస్టు వేడుకలు



సూర్య ప్రతినిధి బాపట్ల: 79 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ సంప్రదాయ జాతీయ గీతాల ఆలాపన నడుమ జాతీయ జెండాను ఎగురవేసి, గౌరవ వందనం సమర్పించారు. అనంతరం పోలీస్ సిబ్బంది, అధికారులు, జిల్లా ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. 1947 ఆగస్టు 15 న వచ్చిన స్వాతంత్ర్యం వారి త్యాగఫలితమన్నారు.జెండా వందన కార్యక్రమా నికి విచ్చేసిన విద్యార్థులకు, పోలీస్ అధికారుల కు, సిబ్బందికి, డిపిఓ సిబ్బందికి జిల్లా ఎస్పీ మిఠాయిలు అందజేశారు. ఏఓ బి.శ్రీనివాస రావు, సిసిఎస్ డిఎస్పి పి.జగదీష్ నాయక్, ఎఆర్ డిఎస్పీ పి.విజయసారది, ఎస్.బి ఇన్స్పెక్టర్ నారా యణ, ఆర్ఐ లు షేక్.మౌలిద్దీన్, టి.శ్రీకాంత్ ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లోనే సాధన మండల బ్రహ్మ విద్యాశ్రమంలో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు జరుగుతాయని ఆశ్రమం అధ్యక్షురాలు బూరెలే అరుణకుమారి శుక్రవారం తెలిపారు.ఈ సందర్భంగా సాధన మండల స్వర్ణోత్సవాలు కూడా నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఉదయం ఎనిమిది గంటల నుండి సాధన మండల ఆశ్రమంలో కార్యక్రమాలు జరుగుతాయని ఆమె పేర్కొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన,అనంతరం జగద్గురు శ్రీకృష్ణ పరమాత్మకు అభిషేకాలు,విష్ణు సహస్రనామహోమం నిర్వహిస్తార న్నారు.ఈ కార్యక్రమంలో హరి అన్నమయ్య శాస్త్రి ఉపన్యాసం ఉంటుందన్నారు.



## బగలాముఖి ఆలయంలో జాతీయ పతాక వందనం

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని చందోలు గ్రామంలో గల శ్రీ భగలాముఖి అమ్మవారి ఆలయంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా జాతీయ పతాకమునకు జండా వందన కార్యక్రమాన్ని ఆలయ ఈవో జి నరసింహమూర్తి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు, దేవస్థానం సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ఆదేశానుసారం మండల కేంద్రం పిట్టలవానిపాలెం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మండల పార్టీ అధ్యక్షులు మహమ్మద్ అఫ్జల్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరి యానెట్ సౌపాటి మాట్లాడుతూ భారతదేశ ప్రజలకు బాపట్ల జిల్లా వాసులకు 79 వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కూటమి నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షలు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



## పారిశుధ్య కార్మికులకు నూతన వస్త్రాలు

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద భారతదేశం79వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం గ్రామ సర్పంచ్ ధారా రవి కిరణ్మైచెన్నయ్య జాతీయ జెండాను ఎగురవేసి వందన కార్యక్రమం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ బూర్లె రామ ప్రసాద్,పాలకవర్గ సభ్యులు, సచివాలయ సిబ్బంది,పారిశుధ్య కార్మికులు,స్కూలు పిల్లలు మరియు గ్రామ ప్రజలుపాల్గొన్నారు.స్వతంత్ర దినోత్సవం పురస్కరించుకొని పారిశుధ్య మహిళా కార్మికులకు వారు చేసి న సేవలను గుర్తించి గ్రామ సర్పంచ్ ధారా రవి కిరణ్మై చెన్న య్య చీరలను బహుకరించారు. కార్యక్రమంలో కార్యా లయ సెక్రటరీ నాయక్,పలువురు పంచాయతీ సభ్యులు పాల్గొన్నారు.

## రెపరెపలాడిన త్రివర్ణ పతాకం



చీమకుర్తి, మేజర్‌న్యూస్: దేశ స్వాతంత్రం కోసం ఎందరో చేసిన పోరాటాలు అమరవీరుల త్యాగాలకు ప్రతిఫలంగానే స్వాతంత్ర ఫలాలు లభించాయని పలువురు వక్తలు పేర్కొన్నారు. చీమకుర్తిలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ఆర్ బ్రహ్మయ్య జాతీయ జెండాను ఎవరు వేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు ఎగురవేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు, మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది తదితరులు ఉన్నారు. చీమకుర్తి మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ వై.రామకృష్ణయ్య జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది ఉన్నారు. సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్ ఎం. మురళి బాబు జాతీయ జెండాను ఎగురవేశారు. పోలీస్ స్టేషన్లో సి.ఐ సుబ్బారావు జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఎస్సై కృష్ణయ్య, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రెపరెపలాడిన మువ్వన్నెల పతాకం



పొదిలి, మేజర్‌న్యూస్: మండలంలో 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఎంవి కృష్ణారెడ్డి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శోభన్ బాబు, జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలో జూనియర్ సివిల్ జడ్జి ప్రత్యూష, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో దేవి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పశు వైద్యశాలలో సహాయ సంచాలకులు డాక్టర్ వేణు, సర్కిల్ కార్యాలయంలో సిఐ టి వెంకటేశ్వర్లు, పోలీస్‌స్టేషన్లో ఎస్సై వివేమన, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సయ్యద్ ఇమామ్ సాహెబ్, నగర పంచాయతీ కార్యాలయంలో కమిషనర్ కేవల్ నారాయణరెడ్డిలు జాతీయ జెండాలను ఎగురవేశారు. అలాగే మండలంలోని కంబాలపాడు బిట్స్ బెల్లంకొండ కళాశాలలో బెల్లంకొండ కళాశాల అధినేతలు బెల్లంకొండ విజయలక్ష్మి, బెల్లంకొండ శ్రీనివాస్, వీరిశెట్టి కళాశాలలో కరస్పాండెంట్ మద్దిరాల శ్రీనివాసులు జాతీయ జెండాలు ఎగురవేశారు. ఆయా కార్యక్రమాలలో సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న ఎస్సై వి.వేమన



పొదిలి, మేజర్ న్యూస్: నేర నియంత్రణలో ప్రతిభ చూపిన ఎస్సై వి వేమన ఉత్తమ అవార్డు అందుకున్నారు. 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఒంగోలు పెరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు, ప్రశంసా పత్రాన్ని ఆయన అందుకున్నారు. ఉత్తమ అవార్డు అందుకున్న ఎస్ఐ వి వేమనను మండల ప్రజలు అభినందించారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న సిఐ టి.వెంకటేశ్వర్లు



పొదిలి, మేజర్‌న్యూస్: నేర నియంత్రణలో ప్రతిభ చూపిన సీఐ టి వెంకటేశ్వర్లు ఉత్తమ అవార్డు అందుకున్నారు. 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఒంగోలు పెరేడ్ గ్రౌండ్లో జరిగిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ చేతుల మీదుగా ఆయన ఉత్తమ అవార్డు, ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఉత్తమ అవార్డు అందుకున్న సిఐ టి వెంకటేశ్వర్లు ను మండల ప్రజలు అభినందించారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న కానిస్టేబుల్ గౌతమ్‌కుమార్



పొదిలి, మేజర్‌న్యూస్: పొదిలి పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న బోయలపల్లి గౌతమ్ కుమార్ ఉత్తమ అవార్డు అనుకున్నారు. 79వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఒంగోలు పెరేడ్ గ్రౌండ్లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్నారు. ఉత్తమ అవార్డు అందుకున్న కానిస్టేబుల్ గౌతమ్‌కుమార్‌ను మండల ప్రజలు అభినందించారు.

## ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా అవార్డు అందుకున్న జి.నరేంద్ర



చీమకుర్తి, మేజర్‌న్యూస్:స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా రాష్ట్రమంత్రి డోలబాలవీరాంజనేయస్వామి, జిల్లాకలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల్ కృష్ణ చేతుల మీదుగా చీమకుర్తి మండలం, ఆర్.ఎల్.పురం పంచాయతీ కార్యదర్శి జి.నరేంద్ర ఉత్తమ పంచాయతీ కార్యదర్శి గా ప్రశంసా పత్రం అందుకున్నారు. ఉత్తమ ప్రశంసా పత్రం అందుకోవడం సంతోషంగా ఉందని, మరింత పట్టుదలతో బాధ్యతలు నిర్వహిస్తానని పంచాయతీ కార్యదర్శి జి. నరేంద్ర తెలిపారు.

## దేవరాజుకు ఉత్తమ సేవకు ప్రశంసాపత్రం



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండల ఏపీఎంగా ఉత్తమ సేవలు అందించి నందుకు 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ ఏపీఎంగా మంత్రి స్వామి చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్న మండల ఏపిఎం పి.దేవరాజ్‌కు పలు రాజకీయ నాయకులు, ఉద్యోగులు, కార్యాలయం సిబ్బంది అభినందనలు తెలిపారు.

## మంత్రి చేతులమీదుగా చీమకుర్తి సబ్ రిజిస్ట్రార్ మురళికి ఉత్తమ ప్రశంసాపత్రం

చీమకుర్తి, మేజర్‌న్యూస్:స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా రాష్ట్రమంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల్ కృష్ణ చేతుల మీదుగా చీమకుర్తి సబ్ రిజిస్ట్రార్ ఎం.మురళిబాబు ఉత్తమ ప్రశంసాపత్రం అందుకున్నారు. ఉత్తమ ప్రశంసా పత్రం అందుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఉత్తమ ప్రశంసా పత్రం అందుకున్న చీమకుర్తి సబ్ రిజిస్ట్రార్ ఎం. మురళి బాబును సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బంది సత్కరించి అభినందనలు తెలిపారు.



## మహిళలకు ఉచిత బస్సు ప్రారంభంతో చంద్రబాబు, గొట్టిపాటికి పాలాభిషేకం



పంగులూరు, మేజర్‌న్యూస్: స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూపర్ 6 పథకాలలో స్త్రీ శక్తి పథకంకింద మహిళలకు ఉచిత బస్సు కార్యక్రమం చేపట్టడం పట్ల మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మండలం లోని నూజిల్లపల్లి గ్రామంలో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఫ్లెక్సీలకు కృతజ్ఞతలతో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ జై పంగులూరు మండలం మహిళా అధ్యక్షురాలు గొట్టిపాటి వెంకటరత్నకుమారి, గ్రామ నాయకులు గొట్టిపాటి కాజా స్వామి, చందలూరు వివో అధ్యక్షురాలు కందిమల్ల శైలజ నూజల్లపల్లి వివో అధ్యక్షులు పెంద్యాల శకుంతల, గ్రామ మహిళలు హాజరై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి ఆంధ్రప్రదేశ్ విద్యుత్‌శాఖ మాత్యులు గొట్టిపాటి రవికుమార్‌కి కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని అన్ని ప్రభుత్వ మువ్వెన్నల జెండాలు, ప్రైవేటు పాఠశాలు ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ పతాక జెండాను ఎగుర వేసి 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఎఎస్సై వి.వి.రమణ రెడ్డి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ అశోక్ రెడ్డి, అగ్రికల్చర్ ఆఫీసులో ఏవో జవహర్ నాయక్, జాతీయ పతాక జెండాను ఎగురవేశారు. స్థానిక అటవి శాఖ కార్యాలయం నందు అటవిశాఖ అధికారి మువ్వల వెన్నెలజెండాను ఎగురవేశారు. స్థానిక ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ మస్తాన్ నాయక్, పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ చిత్తూరి హారిక, స్థానిక హైస్కూల్ భ్రమరాంబ, డిగ్రీ కళాశాల అధినేత బట్టు రమణారెడ్డి, ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సావిత్రి, జాతీయ పతాక జెండాలు ఎగరవేశారు.

## ఆల్ఫా స్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



పొదిలి, మేజర్‌న్యూస్: స్థానిక ఆల్ఫా స్కూల్లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ వేల్పుల వెంకట్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సిహెచ్ శ్రీధర్, సీనియర్ ఉపాధ్యాయులు శశికళ, ప్రిస్కిల్లా, ఏడుకొండలు,కోటా రెడ్డి, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు. వివిధ ప్రతిభ పరీక్షలలో రాణించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

## కర్మశాల పైకి దూసుకెళ్లిన కారు- వ్యక్తికి గాయాలు



సంతమాగులూరు మేజర్ న్యూస్: మండలంలోని సంతమా గులూరు పాత మాగులూరు గ్రామాల మధ్య నూతనంగా నిర్మిస్తున్న హిందూ కర్మశాల వద్ద శుక్రవారం ఉదయం నరసరావుపేట నుండి వినుకొండ వైపు వెళ్తున్న కారు అదుపుతప్పి కర్మశాలను ఢీకొని పల్టీలు కొట్టింది ఈ ఘటనలో వినుకొండ కు చెందిన టి వెంకట వీరాంజనేయులు కు తీవ్ర గాయాలు కాగా 108 సిబ్బంది అతనిని నరసరావుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు బాధితుడు మద్యం మత్తులో ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు










# పేదరిక నిర్మూలనే కూటమి లక్ష్యం

## నిరుపేదలకు స్వాతంత్ర్య ఫలాలు అందేలా చేస్తాం
## 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి గొట్టిపాటి రవికుమార్
## హాజరైన ఎమ్మెల్యేలు వేగేశన, కొండయ్య, కలెక్టర్, ఎస్పీ
## ఆకట్టుకున్న ప్రభుత్వ శకటాలు, స్టాల్స్, అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు
## స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులకు సన్మానం
## ప్రభుత్వాధికారులు, వివిధ రంగాల ప్రతినిధులకు ప్రశంసాపత్రాలు అందజేత

**సూర్యప్రతినిధి, బాపట్ల**

స్వాతంత్ర్య ఫలాలను అట్టడుగు నిరుపేదలకు అందించడం, తద్వారా పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించడమే ప్రభుత్వ లక్ష్యమని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం శుక్రవారం స్థానిక బాపట్ల జిల్లా కేంద్రంలో జరిగింది. బాపట్ల మహిళా ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలో వేడుకలు అంబరాన్నంటాయి. మంత్రి గొట్టిపాటి రవికుమార్ ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఎగరవేసి పోలీసుల నుంచి గౌరవ వందన స్వీకరించారు. పోలీసుల కవాతు ప్రేక్షకులను ఎంత గానో ఆకట్టుకుంది. ప్రాంగణంలో త్రివర్ణ పతాకాలు రెపరెపలాడాయి. చిన్నారుల కేరింతలు, కరతాల ధ్వనులతో మారుమోగింది. దేశభక్తి గీతాలతో విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. జాతీయత, సంస్కృతులను చాటుతూ తొమ్మిది ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల కు చెందిన విద్యార్థులు చేసిన ప్రదర్శ నలు ఆలోచింపజేశాయి. జిల్లా అభివృద్ధిని చాటుతూ ఏర్పాటు చేసిన శకటాల ప్రదర్శన ఆకర్షించాయి. తదుపరి స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులైన మరుప్రోలు శ్రీనివాస్‌రెడ్డి వెంకటేశ్వరమ్మ, యర్రం అన్నమ్మ, జాతీయ పతాకాన్ని రూపొందించిన పింగళి వెంకయ్య కుటుంబ సభ్యురాలైన పింగళి రమా దేవిలను శాలువా, పుష్పమాలలతో మంత్రి సత్కరించారు. వారికి అభివాదం చేసి బహుమతులు అందించారు. భారత సైన్యంలో అసువులు బాసిన అమరజవానుల కుటుంబ సభ్యులైన షర్మిల బేగం, షేక్ అత్తరున్నీసా, శింగంశెట్టి నాగసుజాత, రబియా బీబిలకు ఇంటి నివేశన స్థలాలు మంత్రి, కలెక్టర్ చేతులమీదుగా పంపిణీ చేశారు. ఒక్కరికి 300 గజాల చొప్పున స్థలాన్ని కేటాయిస్తూ పత్రాలను అందించారు. జిల్లాలోని చేనేత కార్మికుల అభివృద్ధికి ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తుందని, కుప్పడం పట్టుచీరలకు జాతీయ అవార్డు లభించడంతో చేనేతల కష్టాలు తీరుతాయని పేర్కొన్నారు.

ఎంతో మంది ప్రాణత్యాగాలు, పోరాటవీరుల బలిదానంతోనే స్వాతంత్ర్య ఫలాలు అందుకున్నామని జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. 79వ స్వాతంత్ర్య దినోత్స వంలో భాగంగా శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌పై జాతీయ జెండాను ఎగురవేశారు. త్రివర్ణ పతాకానికి ఆయన సెల్యూట్ చేసిన తదుపరి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ప్రజలను ద్దేశించి ప్రసంగించారు. నేటి పిల్లలే రేపటి భావి భారత పౌరులని అన్నారు.

మొదటి బహుమతి విద్యుత్ శాఖ, రెండో బహుమతి వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, మూడో బహుమతి మత్స్య శాఖ, పశుసంవర్ధక శాఖల శకటాలు కైవసం చేసుకున్నాయి. స్టాల్స్ ప్రదర్శనలో మొదటి బహుమతి వ్యవసాయ శాఖ, రెండో బహుమతి మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, మూడో బహుమతి జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థలు కైవసం చేసుకున్నాయి. ఈ కార్యక్రమంలో చీరాల వాస్తవ్యురాలు మహిత తన మైక్రో ఆర్ట్ ప్రతిభతో 65 పెన్సిళ్లపై డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జీవిత చరిత్రను, 86 పెన్సిళ్లపై నెల్సన్ మండేలా జీవిత చరిత్రను, 800 పెన్సిళ్లపై శ్రీమద్ భగవద్గీతలోని 700 శ్లోకాలను, 73 పెన్సిళ్లపై మహాత్మా గాంధీ జీవిత చరిత్రను, 25 పెన్సిళ్లపై శ్రీమతి డొక్కా సీతమ్మ గారి జీవిత చరిత్రను లిఖించారు. ఈ ప్రదర్శన చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి, చూపరులు ఆమె ప్రతిభను ప్రశంసించారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 360 మంది స్వయం సహాయక సంఘ సభ్యులకు ఉన్నతి పథకం ద్వారా 3.60 కోట్ల రుణం సహాయ కింద, 28 మంది లబ్ధిదారులకు పీఎంఈజీపి ద్వారా రుణం కింద 49.75 లక్షలు, 340 మంది ఎస్‌హెచ్‌జి వ్యాపారులకు వివిధ బ్యాంకుల ద్వారా సూక్ష్మ చిన్న, మధ్య తరహా రుణం కింద 6.70 కోట్లు, 25140 మంది ఎస్ హెచ్ జి సభ్యులకు బ్యాంక్ లింక్ ద్వారా రుణం కింద 140 కోట్ల 9 లక్షల రూపాయలు, పీఎం ఎఫ్ఎంఈ పథకం కింద 19 మంది లబ్ధిదారులకు 52 లక్షల 86 వేల రూపాయలు, 6,570 మంది ఎస్ హెచ్ జి సభ్యులకు శ్రీనిధి రుణం కింద 52 కోట్ల రూపాయల చెక్కులను, వికలాంగుల సంక్షేమ శాఖ ద్వారా 5 లాప్ టాప్ లు, వినికిడి మిషన్లను, జాతీయ కోడిగుడ్డు సమన్వయ కమిటీ ద్వారా 8 మంది ఎస్ హెచ్ జి మహిళలకు జీవనాధారం కింద కేవలం కోడిగుడ్డుతో తయారు చేసె పదార్థాలు అమ్మే బండ్లను మంత్రి గొట్టిపాటి రవికుమార్, కలెక్టర్ జె.వెంకట మురళి, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మరాజు, చీరాల ఎమ్మెల్యే ఎం.ఎం.మాలకొండయ్య, ఎస్పీ తుషార్ డూడి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు.

ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యురాలు పోతుల సునీత, బాపట్ల, చీరాల ఎమ్మెల్యేలు వేగేశన నరేంద్రవర్మ, ఎం.ఎం.కొండయ్య, ఏపి చేనేత కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ సజ్జల హేమలత, జిల్లా ఎస్పీ తుషార్‌డూడీ, ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డిఆర్‌ఓ జి.గంగాధర్‌గౌడ్, కలెక్టర్ కార్యాలయ పరిపాలనాధికారి మల్లికార్జునరావు, జిల్లా అధికారులు, ప్రముఖులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.











# స్వాతంత్ర్య స్ఫూర్తితో ప్రకాశం ప్రగతికి బాటలు

**జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**

**జాతీయ జెండాను ఆవిష్కరించిన మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి**

**హాజరైన ఎంపి మాగుంట, ఎమ్మెల్యే దామచర్ల, జిల్లా కలెక్టర్, ఎస్పీ, ప్రజాప్రతినిధులు**

**పేదరికం లేని సమాజం కూటమి ప్రభుత్వ ధ్యేయం**

**ఆకట్టుకున్న ప్రభుత్వ శకటాలు, స్టాల్స్, అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు**

**స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులకు సన్మానం**

**ప్రభుత్వాధికారులు, వివిధ రంగాల ప్రతినిధులకు ప్రశంసా పత్రాలు ప్రదానం**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఉదయం స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో రాష్ట్ర సాంఘిక సంక్షేమం, విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమం, గ్రామ వాలంటీరు శాఖా మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్‌లతో కలసి జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీసు వందనాన్ని స్వీకరించారు. అనంతరం మంత్రి స్వామి 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, న్యాయాధీశులకు, అధికారులకు, స్వచ్ఛంద సంస్థలకు, మీడియా ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులకు నా నమస్సుమాంజలి, అమరవీరులకు నా నివాళులు ఆర్పిస్తున్నానని తెలియచేస్తూ, ఎందరో మహానుభావుల పోరాటం, త్యాగం, కృషి ఫలితంగా 1947 ఆగస్టు 15న మనకు స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. ఇటీవల పహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి అంజలిఘటిస్తూ, ఆపరేషన్ సింధూర్‌ను విజయవంతం చేసిన మన సైనికులకు అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. పేదరికం లేని సమాజాన్ని నిర్మించడానికి, హంగు, ఆర్భాటాల్లేకుండా సమర్ధవంతమైన పారదర్శకమైన పాలన సాగించడానికి గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నో ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాలను చేపడుతున్నారని చెప్పారు. పేదరిక నిర్మూలన, మౌలిక సౌకర్యాల అభివృద్ధి, వరరుల సమర్ధ నిర్వహణ, ఈజ్ ఆఫ్ లివింగ్ అనే నాలుగు అంశాలను ప్రధానంగా తీసుకుని ప్రతి జిల్లాలో 15 శాతం వృద్ధి సాధించడమే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలుపుతూ జిల్లా ప్రగతిపై సమగ్రంగా తన సందేశాన్ని వివరించారు.

## స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులకు సన్మానం

ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధులు కీ.శే ప్రకాశం పంతులు మునిమనవడు సంతోష్‌కుమార్, కీ.శే గన్నవరపు వందనం కుమారుడు భాస్కర్‌రావు, కీ.శే కరవాది వెంకటేశ్వర్లు కుమార్తె సుబ్బలక్ష్మి, అల్లుడు శేషగిరిరావు, కీ.శే మాటుమడుగు సుబ్రహ్మణ్యం కుమార్తె దాసరి నాగసులోచనలను మంత్రి స్వామి సన్మానించారు. అలాగే మాజీ సైనికులను సత్కరించారు.





## ఆకట్టుకున్న ప్రభుత్వ శకటాలు, స్టాల్స్

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, విద్య, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, పంచాయతీ రాజ్, సంక్షేమ శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, వ్యవసాయ శాఖ, దాని అనుబంధ శాఖలు, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఏపిఎస్ఆర్‌టిసి), ఆయా శాఖల ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ఏర్పాటు చేసిన శకటాల ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ శకటాల ప్రదర్శనకు గాను వ్యవసాయ దాని అనుబంధ శాఖల శకటానికి మొదటి బహుమతి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, సంక్షేమ శాఖల శకటాలకు సంయుక్తంగా రెండో బహుమతి, విద్యా శాఖ శకటానికి తృతీయ బహుమతి లభించగా, సంబంధిత శాఖల అధికారులకు మెమోంటోలను అందజేశారు.

మెప్మా, ఆర్‌డబ్ల్యూఎస్, మహిళా శిశు సంక్షేమ శాఖ, వ్యవసాయ శాఖ, విద్యా శాఖ, ఉద్యాన శాఖ, జల వనరుల శాఖ, మత్స్య శాఖ, అటవీ శాఖ, పరిశ్రమల శాఖ, మైన్స్, పశు సంవర్ధక శాఖలు, ఆయా శాఖల ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలపై ప్రత్యేకంగా స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. మైన్స్ శాఖ స్టాల్‌కు మొదటి బహుమతి, పశు సంవర్ధక శాఖ స్టాల్‌కు ద్వితీయ బహుమతి, మెప్మా శాఖకు తృతీయ బహుమతి లభించగా, సంబంధిత శాఖల అధికారులకు, మంత్రి మెమోంటోలను అందజేశారు.

జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేసి తమ విధుల పట్ల ఉత్తమ సేవలందించిన అధికారులకు, ఉద్యోగస్తులకు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు మొత్తం 465 మందికి ప్రశంసా పత్రాలను మంత్రి అందచేశారు. ఈ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసుల రెడ్డి, ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధనరావు, ఏపి మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల




సత్యనారాయణ, ఏపి మాల వెల్ఫేర్ కార్పోరేషన్ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ డా. పెదపూడి విజయ కుమార్, ఒంగోలు పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ ఎస్.కె రియాజ్, పిడిసిసి బ్యాంక్ చైర్మన్ డా. కామేపల్లి సీతారామయ్య, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ, మార్కాపురం సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట త్రివినాగ్, డిఆర్ఓ చిన ఓబులేసు, వివిధ శాఖల జిల్లా అధికారులు, స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.












# రెపరెపలాడిన ముమ్వెన్నెల జెండా

## ఒంగోలులో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రజాప్రతినిధులు, ప్రభుత్వాధికారులు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఒంగోలు నగరంలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో జరిగిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు పాల్గొని ప్రసంగించారు. స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను స్మరించుకోవాలని పిలుపునిచ్చారు.

**కలెక్టరేట్‌లో....**

79వస్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని శుక్రవారం ఉదయం ఒంగోలు కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, జిల్లా పౌర సరఫరా అధికారి శ్రీమతి పద్మశ్రీ, జిల్లా సర్వే ల్యాండ్ రికార్డ్స్ అధికారి గౌస్ భాషా, కలెక్టరేట్ సిబ్బంది, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**ఒంగోలు టిడిపి కార్యాలయంలో...**

ఒంగోలు తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డితో పాటు ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, తెలుగు మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**జిల్లా టిడిపి కార్యాలయంలో....**

79వ భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీ పాల్గొని పార్టీ నాయకులతో కలిసి జాతీయ పతాకాన్ని ఎగురవేసి జెండా వందనం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పల్లపోతు వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శులు కేసన శేషమ్మ, గంగవరపు పద్మావతి, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు మొరబోయిన గంగరాజు యాదవ్,



తోక వీరయ్య, జిల్లా సంస్కృతి విభాగం కమిటీ సభ్యులు నల్లూరి నాగేశ్వరమ్మ, చిరుమామిళ్ల గోపి, బంకా చిరంజీవి, మువ్వా శివ, గట్టుబొయిన కృష్ణ,పెద్దన్న, ఎన్.నాగరాజు, యాలవర్తి శివకృష్ణ, ఎస్.నరసింహరావు, సుబ్రహ్మణ్యం, వెంకటేశ్వర్లు నాయకులు పాల్గొన్నారు.

**మున్సిపల్ కార్యాలయంలో....**

ఒంగోలు నగర పాలక సంస్థ కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఒంగోలు ఎంపి మాగుంట, ఎమ్మెల్యే దామచర్లలు పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ వెంకటేశ్వరరావు, అధికార, సిబ్బంది పాల్గొన్నారు.

**ఐరన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో.....**

నేడు 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా అద్దంకి బస్టాండ్‌లో ఐరన్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, శాసనసభ్యులు దామచర్ల జనార్దన్, ఒడా చైర్మన్ షేక్ రియాజ్, నగర మేయర్ గంగాడ సుజాత, పిడిసిసి బ్యాంక్ చైర్మన్ కామేపల్లి సీతారామయ్యలు పాల్గొన్నారు. జాతీయ జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

**జనసేన జిల్లా కార్యాలయంలో....**

ఒంగోలులోని జనసేన పార్టీ కార్యాలయంలో 79వ స్వతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా రవి శంకర్ గ్రూప్ అధినేత, ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ నాయకులు కంది రవిశంకర్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చిట్టెం ప్రసాద్, ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శులు చనపతి రాంబాబు, రాయని రమేష్, కళ్యాణ్ ముత్యాల, ఒంగోలు నగర జనపార్టీ ఉపాధ్యక్షులు పిల్లి రాజేష్, ఒంగోలు నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి పల్ల ప్రమీల, జనసేన పార్టీ సీనియర్ నాయకులు నాగిశెట్టి బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

**బిజేపి జిల్లా కార్యాలయంలో....**

బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బిజెపి ఒంగోలు అసెంబ్లీ ఇంచార్జి యోగయ్య యాదవ్ ముందుగా మాట్లాడారు. స్వాతంత్ర్య సమరయోధులను త్యాగాలను స్మరించుకోవాలన్నారు. జిల్లా అధ్యక్షులు శెగ్గెం శ్రీనివాసరావు జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ పార్టీ అధ్యక్షులు కృష్ణా రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాకినేని ఆరసింహ, జిల్లా అధికార ప్రతినిధి బొద్దులూరు ఆంజనేయులు, తీగల సత్యవతి, తదితరులు పాల్గొన్నారు.

**జేఎంబి చర్చిలో....**

ఒంగోలులోనిజూవీయట్ మెమోరియల్ బాప్టిస్ట్ చర్చ్ ఆవరణలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రత్యేక ప్రార్థన చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సంఘ కాపరి రెవరెండ్ కనుమల ప్రసాద్, అసిస్టెంట్ పాస్టర్ పసుమర్తి రంజిత్ కుమార్, సంఘ ట్రెజరర్ పాలేటి జరుష రవి, జాతీయ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కే. రవి, వై. అరుణ్ ధీరజ్, జైపాల్ తదితరులు పాల్గొన్నారు. క్రీస్తు ప్రభువు పరలోకానికి వచ్చిన తర్వాత పాపులను రక్షించుతూ దేశంలోని ప్రజలందరూ స్వాతంత్రంగా ఉండాలని కోరుకున్నాడని అన్నారు. అందరికీ 79 వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

**సివిఎన్ రీడింగ్ రూంలో....**

సివియన్ రీడింగ్ రూమ్, క్లబ్‌లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అధ్యక్షులు ఈదుపల్లి గురునాథరావు జెండా వందనం చేశారు. అధ్యక్షులు సి.వి.యన్ క్లబ్ యొక్క అభివృద్ధి ప్రణాళికను వివరిస్తూ, సభ్యుల సహకారాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులతో పాటు, కార్యదర్శి కోడూరి రాధాకృష్ణ, సంయుక్త కార్యదర్శి తోట సాయి నవీన్, ఉపాధ్యక్షుడు ఆర్.నితిన్ రాజ్ రెడ్డి, కోశాధికారి ఆరిగ వీర ప్రతాప్, ఈసీ సభ్యులు ఉన్నవ శేషు బాబు, కరేటి కిరణ్, జల్లిపల్లి పూర్ణచంద్రరావు, చక్కా రామకృష్ణారావు, తోట శ్రీధర్, యామల బాలకృష్ణ తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

**క్విస్ కళాశాలలో...**ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో స్వాతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన నిడమనూరి ఎడ్యుకేషనల్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ చెంచు ప్రసాద్ కళాశాల ప్రాంగణంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమనూరి సూర్య కళ్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ డాక్టర్ గాయత్రి దేవి ఉపాధ్యాయులకి, విద్యార్థులకి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

**జిల్లా కమ్మవారి సేవా సంఘం ఆధ్వర్యంలో....**

79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఒంగోలు నిర్మల్ నగర్ లోని ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం కార్యాలయం వద్ద అధ్యక్షుడు మండవ మురళీకృష్ణ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా మండవ మురళీకృష్ణ మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల పోరాట ఫలితమే స్వతంత్ర భారతమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాటిబండ్ల వెంకటేశ్వర్లు, నాగుబోయిన భాస్కరరావు, మండవ సుబ్బారావు, గోగినేని శ్రీనివాస రావు, వి.వి.సుజాతరావు, నంబూరి శ్రీరాములు, గోగినేని కిషోర్, మోటుపల్లి వెంకటేశ్వర్లు చౌదరి, మండవ చిన రంగారావు, తొట్టెంపూడి కృపారావు, మన్నం అంజయ్య, మాదాల రవి తదితరులు పాల్గొన్నారు.




**శర్మ కళాశాలలో....**నేటి బాలలే రేపటి పౌరులని దేశం గర్వించే పౌరులుగా వారిని తీర్చి దిద్దేందుకు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కృషి చేయాలని సిఎస్ఆర్ శర్మ కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ కరవది రాఘవ రావు పేర్కొ న్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం సిఎస్ఆర్ శర్మ కళాశాలలో ఏర్పాటు అయిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేయడంతో పాటు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

**డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో....**79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఒంగోలు నగరం గాంధీ నగర్ లో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య నగర కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ విజ్ఞాన కేంద్రం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం విజ్ఞాన కేంద్రం కన్వీనర్ ఎస్.కె పీరు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాసరావు జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు.







# జిల్లా గీతాన్ని ఆవిష్కరించిన మంత్రి గొట్టిపాటి

సూర్య ప్రతినిధి బాపట్ల



బాపట్ల జిల్లా చరిత్ర, వైభవాన్ని తెలియజేసే బాపట్ల జిల్లా గీతాన్ని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి కలిసి ఆవిష్కరించారు. 79వ స్వాతంత్ర స్వాతంత్ర్య దినోత్సవం బాపట్ల మహిళ ఇంజినీరింగ్ కళాశాల ఆవరణలో శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి, కలెక్టర్ చేతుల మీదుగా సిడిని ఆవిష్కరించారు. జిల్లాపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న కలెక్టర్ రచయితలకు పోటీలు నిర్వహించారు. అందులో నందిరాజు విజ య్ కుమార్ రచించిన ఉత్తమమైన గీతాన్ని ఎంపిక చేశారు. జె నాగపూర్ణ, రమాదేవి స్వరకల్పనతో సంజయ్ కుమార్, రమాదేవి, కుమారి కీర్తి, స్వాతిలు గానం చేసిన గీతాన్ని వేదికపై ప్రదర్శించారు. ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి డాక్టర్ పి సి సాయిబాబు, వి ఆర్ క్రియేషన్స్ అధినేత చంద్రశేఖర్ ఈ పాటను రూపొందించడ ంలో విశేషంగా కృషి చేశారని కలెక్టర్ మంత్రి దృష్టికి తెచ్చారు. కరతాల ధ్వనుల మధ్య మంత్రి చేతుల మీదుగా సిడిని అతిధులకు పంపిణీ చేశారు. జిల్లా చరిత్ర, ప్రాశస్త్యాన్ని వెలుగులోకి తీసుకురావడం, అలాగే జిల్లా అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్న జిల్లా కలెక్టర్ జె వెంకట మురళిని మంత్రి రవికుమార్ ప్రత్యేక ంగా అభినందించారు. శాసనమండలి సభ్యు రాలు పోతుల సునీత, బాపట్ల, చీరాల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ, ఎం ఎం కొం డయ్య, ఏపీ చేనేత కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ సజ్జల హేమలత, జిల్లా ఎస్పీ తుషార్ డూడీ, ఇంచార్జి సం యుక్త కలెక్టర్, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, జిల్లా అధికారులు, ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.



## స్వాతంత్ర సమరయోధుల త్యాగఫలం స్వాతంత్ర్యం

– శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి

మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి మార్కాపురం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం, అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ కార్యాలయం, మార్కాపురం మండలంలోని రాయవరంలోని గురుకుల పాఠశాలలో 79 వ స్వాతంత్ర దినోత్సవం వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎందరో స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు.



## పోలేరమ్మ తల్లి పొంగళ్లలో ఎమ్మెల్యే ఇంటూరి

ఉలవపాడు మేజర్‌న్యూస్: మండలంలోని కృష్ణాపురం గ్రామంలో గ్రామస్తుల ఆహ్వానం మేరకు శ్రీశ్రీశ్రీ పోలేరమ్మ తల్లి పొంగళ్ల కార్యక్ర మానికి కందుకూరు నియోజకవర్గ శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు గురువారం రాత్రి పాల్గొన్నారు. శ్రీ పోలేరమ్మ దేవాలయంలో అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజా కార్యక్రమంలో గ్రామస్తులతో కలిసి పాల్గొన్నారు. ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి గ్రామస్తులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు చక్రవర్తుల విజయకుమార్, పార్టీ నాయకులు మందాడి సుశీలమ్మ, హనుమంతరావు, సవిడి బోయిన హరిబాబు, నక్క మస్తాన్, కొల్లి శేషయ్య, కోడిపల్లి పోతురాజు, ప్రసాద్ మందాడి వినోద్, వెంకటేష్, మహేష్, పవన్ కుమార్, మందాడి దశయ్య పాల్గొన్నారు.

## సేవా రత్న నేషనల్ అవార్డును అందుకున్న'నంబూరు'




భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం వెల్లటూరు గ్రామానికి చెందిన విశ్రాంత ఉద్యోగి నంబూరు నాగభూషణ రావు గురువారం పలు అవార్డులను అందుకున్నారు. హైదరాబాద్ కళాభారతి లో నీతి ఆయోగ్ గవర్నమెంట్ ఆఫ్ ఇం డియా వారిచే నిర్ధారించబడిన,మనం ఫౌం డేషన్ వారు 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకు ని కల్చరల్ ప్రోగ్రామ్స్ జి అవార్డు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నాగభూషణరావు వివిధ రంగాలలో చేసిన సేవలను గుర్తించి ఈ సంస్థ వారు ఆయనకు"భారత సేవా రత్న"నేషనల్ అవార్డు 2025, మరియు గౌరవ"డాక్టరేట్" అవార్డు 2025 అందించారు. ఈయన గత మూడు దశాబ్దాలుగా విద్యాభివృద్ధి కొరకు మరి యు వివిధ సేవా రంగాలకు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు మరియు గ్రామ స్థాయి నుండి మహాసభ వరకు ఆర్యవైశ్య సంఘంలో ఉన్న పలు పదవులు నిర్వహించి అందరి మన్ననలను పొంది ఉన్నారు. వాసవి క్లబ్‌ను వెల్లటూరు గ్రామంలో స్థాపించి ఇంటర్నేషనల్ స్థాయిలో పదవులను అలంకరించి అన్నిట ఎన్నో అవార్డును సాధించి ఉన్నారు. నంబూరు నాగభూషణరావు అవార్డులో అందుకున్న నేపథ్యంలో మండల పరిధిలో తదితర గ్రామాల లోనున్న ఆయన మిత్ర బృందం శుభాకాంక్షలు తెలిపారు.



## త్యాగధనుల త్యాగాన్ని మరువరాదు: అన్నా

మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని స్థానిక వైస్సార్సీపీ కార్యాలయం నందు మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయనతో పాటు పలువురు వైస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.

## కిట్స్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



మార్కాపురం, మేజర్‌న్యూస్: స్థానిక కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాం డెంట్ అన్నా కృష్ణ చైతన్య పాల్గొని జెండాను ఆవిష్కరించారు. స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను స్మరించారు. ఈ సందర్భంగా అన్నా కృష్ణ చైతన్య మాట్లాడుతూ స్వాతంత్ర్యం మనకు లభించిన వరం, దానిని కాపాడటం మన బాధ్యత. కృషి, క్రమశిక్షణ, నిజాయితీతో ముందుకు సాగి దేశాభివృద్ధికి తోడ్పడాలి' అని విద్యార్థులను ఉద్దేశించి కార్యదర్శి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## వాడవాడలా త్రివర్ణపతాక రెపరెపలు

అద్దంకి, మేజర్‌న్యూస్: భారత స్వాతంత్ర్యం కోసం పోరాడిన యోధులు, మహనీయుల చరిత్ర అందరూ తెలుసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి డి. నాగవెంకటలక్ష్మి అన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అద్దంకిలో ఘనంగా జరిగాయి. కోర్టు భవనముల సముదాయం వద్ద జరిగిన వేడుకల్లో సీనియర్ సివిల్ జడ్జి జాతీయజెండాను ఎగురవేశారు. రెవిన్యూ కార్యాలయం వద్ద తహసీల్దార్ జీ.శ్రీ చరణ్, పురపాలక కార్యాలయం వద్ద చైర్పర్సన్ ఎస్తేరమ్మ, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ అవిశన జ్యోతి, ఏఎంసీ కార్యాలయం వద్ద చైర్పర్సన్ పద్మావతి, పోలీస్ స్టేషన్ వద్ద సీఐ సుబ్బరాజు, సామాజిక ఆసుపత్రి, పట్టణ ఆరోగ్యకేంద్రం, కార్మికశాఖ, తపాలా, ఉపఖజానా, సబ్ రిజిస్ట్రార్, వెలుగు తదితర ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాలయాల వద్ద మూడురంగుల జెండాను ఎగురవేశారు. విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. మైలవరం జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు మానవహారంగా ఏర్పడి ప్రదర్శన చేశారు. షాదీఖానా వద్ద ముస్లిం విద్యార్థులు త్రివర్ణపతాకాలతో అలరించారు.







## వరలక్ష్మీ వ్రత నిర్వహణతో మాంగల్యబలం'



అద్దంకి, మేజర్‌న్యూస్: ప్రసన్నాంజనేయస్వామి ఆలయం వద్ద 500 మంది మహిళలతో నిర్వహణ. వరలక్ష్మి వ్రతంలో పాల్గొన్న మహిళ మాంగల్య బలం పెరుగుతుందని వేదపండితులు వంగల హరిశంకరావధాని అన్నారు. శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి ఆలయం పరిధిలోని తితిదే కళ్యాణ మండపం వద్ద సామూహిక వరలక్ష్మీవ్రతం శుక్రవారం నిర్వహించారు. ఆధ్యాత్మిక సాధకురాలు వేమూరి రమాసుందరి నేతృత్వంలో పట్టణ మరియు పరిసర గ్రామాలకు చెందిన సుమారు 500 మంది ముత్తయిదువలు ఇందులో భాగస్వాములయ్యారు. ఆలయం వద్దకు చేరుకున్న మహిళా భక్తులు ఆలయ ప్రదక్షిణలు నిర్వహించిన అనంతరం తితిదే కళ్యాణ మండపం వద్దకు చేరారు. అర్చకులు కోట లక్ష్మీనారాయణ, అన్నవరపు సత్యనారాయణ, వేలమూరి శ్రీరామ్మూర్తి చంద్రశేఖర్, లక్ష్మీనా రాయణ నేతృత్వంలో వ్రత నిర్వహణ జరిగింది. అనంతరం భక్తులకు అన్నసంతర్పణ జరిగింది.



## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

కొండేపి, మేజర్‌న్యూస్: డెబ్బై తొమ్మిదవ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలి ముప్పవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కోటిరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా వందనం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యాకమిటీ ఛైర్మన్, గ్రామ సర్పంచ్ సులోచన, పూర్వ విద్యార్థుల సంఘం సభ్యులు,ఇన్నర్ క్లబ్ ఛైర్మన్ గారు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఉపాధ్యాయులు ఎల్.వి.ప్రసాద్ రవీంద్ర, శివశంకర్, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

### ఉలవపాడులో...



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండల ంలోని 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడు కలు శుక్రవారం ఘనంగా జరిగాయి. మండల కేంద్రమైన ఉలవపాడు రెవెన్యూ కార్యాల యంలో తహశీల్దార్ కె.శ్రీనివాసరావు జాతీ య జెండాను ఎగురవేశారు. మండల ప్రజా పరిషత్, ఐ.సి.డి.ఎస్. కార్యాలయం, పోలీస్ స్టేషన్, హాస్పిటల్స్, సచివాలయాలతోపాటు ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో జాతీయ జెండాను ఎగురవేసి విద్యార్థులచే పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## అభివృద్ధి చెందుతున్న దేశాల్లో భారతదేశం అగ్రగామి







నగరం, మేజర్‌న్యూస్: స్థానిక మండల పరిధిలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి అన్నారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్య చౌదరి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ వద్ద సిఐ మార్టురి శ్రీరామ్‌ప్రసాద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో సబ్ ఇన్‌స్పెక్టర్ ఎ. విజయలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు. బీజేపీ కార్యాలయం వద్ద ఆ పార్టీ మండల అధ్యక్షుడు జుజ్జువరపు సురేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆయా గ్రామ పంచాయితీల వద్ద గ్రామ సర్పంచ్‌లు, పాఠశాలల వద్ద ఎస్ఎంసీ చైర్మన్లు జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల






## స్త్రీశక్తి పథకాన్ని ప్రారంభించిన మంత్రి గొట్టిపాటి

### గుర్తింపు కార్డుతో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ప్రయాణం ఉచితం

### ఐదు రకాల బస్సుల్లో రాష్ట్రమంతా ఉచిత ప్రయాణం

### సూపర్ సిక్స్ పథకాలు సమర్థవంతంగా అమలు

చీరాల, మేజర్‌న్యూస్: సూపర్ సిక్స్ హామీలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. ఎన్నికలకు ముందు ప్రకటించిన హామీల్లో భాగంగానే స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించినట్లు పేర్కొన్నారు. పంద్రాగస్టు వేడుకల్లో భాగంగా మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణాన్ని ఈ మేరకు చీరాలలో మంత్రి గొట్టిపాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళలతో కలిసి ఆర్టీసీ బస్సులో ప్రయాణించి, ఉచిత ప్రయాణానికిగా జీరో ఫేర్ టికెట్‌ను జారీ చేశారు. మంత్రి మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీలను కూటమి ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. ఆ హామీల్లో భాగంగా స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించామని, గుర్తింపు కార్డు కలిగిన మహిళలు ఐదు రకాల ఆర్టీసీ బస్సుల్లో రాష్ట్రం అంతటా ఉచితంగా ప్రయాణించవచ్చని చెప్పారు. ప్రస్తుతం ఆర్టీసీలో ఉన్న 74 శాతం బస్సులను ప్రత్యేకంగా స్త్రీ శక్తి పథకానికి కేటాయించామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వెయ్యి కొత్త బస్సులను కొనుగోలు చేశామన్నారు. 13 లక్షల కిలోమీటర్లకు పైగా ప్రయాణించిన పాత బస్సులను మార్చామని వెల్లడించారు. గతంలో జగన్మోహన్‌రెడ్డి ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని చెప్పి, ఐదేళ్లలో ఆర్టీసీని సర్వనాశనం చేశారని ఆరోపించారు. గత వైసీపీ ప్రభుత్వంలో బస్సులకు సరైన మెయింటెనెన్స్ లేక ప్రయాణం మధ్యలో ఆగిపోయిన ఉదంతాలు ఎన్నో ఉన్నాయని చెప్పారు. ప్రయాణికులను ఇబ్బందులు గురిచేసిన ఏకైక ప్రభుత్వం జగన్మోహన రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ ప్రభుత్వమే అని మంత్రి విమర్శించారు.

# మహిళా సాధికారతకు తొలి ప్రాధాన్యత

### ఆర్థిక సంక్షోభంలోనూ సూపర్ సిక్స్ పథకాలు అమలు - బస్సును నడిపిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్

### ఆర్టీసీ డిపోలో 'స్త్రీ శక్తి' పథకం ప్రారంభోత్సవంలో మంత్రి స్వామి, ఎంపి మాగంట, కలెక్టర్, ప్రజాప్రతినిధులు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : మహిళా సాధికారతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వం అందులో భాగంగానే వారికి ఉచిత ప్రభుత్వ బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తూ 'స్త్రీ శక్తి 'పథకాన్ని ప్రవేశపెట్టిందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి చెప్పారు. శుక్రవారం ఇతర ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులతో కలిసి ఒంగోలు బస్టాండ్‌లో ఈ పథకాన్ని ఆయన ప్రారంభించారు. విజయవాడ బస్టాండులో నిర్వహించిన రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కె. పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రారంభించగా, దానికి అనుబంధంగా ఒంగోలులోని బస్టాండులో ఏర్పాటు చేసిన పెద్ద ఎల్ఈడి స్క్రీన్ ద్వారా వీరు వీక్షించారు. జిల్లాస్థాయిలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మంత్రి స్వామితో పాటు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, స్థానిక శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్‌రావు, సంతనూతలపాడు శాసనసభ్యులు





బి.ఎన్.విజయ్‌కుమార్, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ, పిడిసిసి బ్యాంక్ చైర్మన్ కామేపల్లి సీతారామయ్య, ఒడా చైర్మన్ రియాజ్, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, ప్రముఖ వైద్యురాలు, దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని హామీలను ప్రభుత్వం నెరవేరుస్తున్నట్లు చెప్పారు. అధిక మొత్తంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు మంజూరు, దీపం-2, డిఎస్సీ పరీక్షల నిర్వహణ, ల్యాండ్ టైటిల్ చట్టం రద్దు, ఎంతమంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం పథకాలను ఇప్పటికే అమలు చేశామన్నారు. తాజాగా ప్రభుత్వ బస్సులలోనూ మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ జి.సత్యనారాయణ, డిపో మేనేజర్ జి.శ్రీనివాస్, సూపరింటెండెంట్ బి.ఫణి కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.





# 2047 లక్ష్యంగా సీఎం చంద్రబాబు విజన్

### స్వాతంత్ర్య దినోత్సవాన ఆడబిడ్డలకు 'స్త్రీ శక్తి' - బర్లీ కొనుగోలు దేశచరిత్రలో నూతన అధ్యాయం

### స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఎమ్మెల్యే ఏలూరి - రూ.27,53,016ల సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందించిన ఎమ్మెల్యే ఏలూరి

పర్చూరు, మేజర్‌న్యూస్: వైసిపి హయాంలో అస్తవ్యస్తమైన పాలన.. విధ్వంసం, దౌర్జన్యం, అరాచకంతో ధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మాణమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పాలన సాగిస్తున్నారని, రాష్ట్ర ప్రజలు ఎంతో నమ్మకంతో ఇచ్చిన తీర్పును ప్రజల ఆశలు ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం భవిష్యత్తుకు బాటలు వేస్తుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని క్యాంపు కార్యాలయంలో ఆయన మువ్వన్నెల పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అపార అనుభవం సమర్ధత అద్భుత ప్రణాళికలతో రాష్ట్రాన్ని పునర్నిర్మించాలనే ఏకైక లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. విజన్ 2047 లక్ష్యంతో ముఖ్యమంత్రి అద్భుత ప్రణాళికలతో ముందుకు సాగుతున్నారని ఆయన మేధస్సు దేశానికే దిక్సూచి అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆడబిడ్డలకు 'స్త్రీ శక్తి' పేరుతో ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణాన్ని కానుకగా ఇస్తున్నామని ఎమ్మెల్యే ఏలూరి వెల్లడించారు.

**పేదల కుటుంబాల్లో చంద్రన్న వెలుగులు**

సీఎంఆర్ఎఫ్ ద్వారా అనేకమంది పేదల కుటుంబాల్లో వెలుగులు ప్రసరిస్తున్నాయని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. పర్చూరు నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతూ కార్పొరేట్ వైద్యాన్ని పొందిన పలువురికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఎమ్మెల్యే ఏలూరి సిఫారసు మేరకు మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే ఏలూరి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా 44 మందికి రూ 27,53,016 ల చెక్కులను ఎమ్మెల్యే ఏలూరి అందజేశారు.















## కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సందడిగా 'ఎట్ హోం'

### హాజరైన మంత్రి స్వామి, ఎంపి మాగుంట, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు

ఒంగోలు, మేజర్‌న్యూస్: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా శుక్రవారం సాయంత్రం నిర్వహించిన 'ఎట్ హెూం' కార్యక్రమం సందడిగా జరిగింది. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, మార్కాపురం, ఎస్ఎన్ పాడు, కనిగిరి శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, బిఎన్ విజయకుమార్, డా ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, మేయర్ గంగాడ సుజాత, 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్, ఏపి మాల వెల్ఫేర్ కార్పొరేషన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డా పెదపూడి విజయకుమార్, మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ, పిడిసిసి బ్యాంకు చైర్మన్ డా. కామేపల్లి సీతారామయ్య, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జి డా గొట్టిపాటి లక్ష్మీ, ఎర్రగొండ పాలెం నియోజకవర్గం ఇంచార్జి ఎరిక్షన్ బాబు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన ప్రజాప్రతినిధులను, అధికారులను జిల్లా కలెక్టర్ స్వయంగా పలకరించి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణతో కలసి పాటలు పాడి ఉత్సాహపరిచారు. విధి నిర్వహణలో నిత్యం బిజీగా ఉండే జిల్లా స్థాయి అధికారులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా గడిపారు.

# రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: ఎంతోమంది వీరుల ప్రాణ త్యాగంతో దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించింది. వారి త్యాగాలను గుర్తు చేసుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది.స్వాతంత్ర భారతావనిలో ప్రతి భారతీయుడు స్వేచ్ఛ వాయువులను పీల్చుతూ గుండె నిండా నింపుకున్నదే మన మువ్వన్నెల త్రివర్ణ పతాకం. ప్రతి ఒక్కరూ తలెత్తి సగర్వంగా సెల్యూట్ చేసి దేశభక్తిని చాటుకున్న జెండా. భారతీయుల ఏకత్వానికి, శౌర్యానికి, స్వాభిమానానికి, సార్వభౌమత్వానికి, సమున్నతకి ప్రతీక మన త్రివర్ణ పతాకం. ఈ 79వ స్వాతంత్ర దినోత్సవం పుల్లలచెరువు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.ప్రతి ప్రభుత్వ కార్యాలయం, పాఠశాలలో మూడు రంగుల జెండా రెపరెపలాడింది.

**పోలీస్ స్టేషన్‌లో....**

పుల్లలచెరువు పోలీస్ స్టేషన్‌లో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం పోలీస్ నందు ఎస్సై సంపత్ కుమార్ జాతీయ జెండాను ఎగర వేశారు. తదుపరి ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం కోసం పాటు పడిన సమరయోధులు ప్రత్యేకంగా గుర్తు చేశారు. జాతీయ జెండా గొప్పతనం వివరించారు.ఈ కార్యక్రమానికి హాజరైన సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి మిఠాయిలను అందజేశారు.

**ఎంపీడీవో కార్యాలయంలో......**

79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కందుల వెంకటయ్య జాతీయ జెండాను ఎగురవేశారు. మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జాతీయ జెండా ఆవిష్కం ణలో కార్యాలయం సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు. ఎంతో మంది త్యాగాల ఫలితమే ఈ స్వాతంత్ర్యమని ఎంపీపీ పేర్కొన్నారు.

**తహశీల్దార్ కార్యాలయంలో...**

తహశీల్దారు కార్యాలయంలో 79వ స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ కందుల వెంకటయ్య జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ కె వెంకటేశ్వరరావు మరియు సిబ్బంది హాజరయ్యారు.

**జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో....**

పుల్లలచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక పెరెన్స్ కమిటి ఛైర్మన్ కొలుకులూరి కిష్టయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఉపాధ్యాయులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడరు. స్వాతంత్రం గొప్పతనాన్ని,స్వాతంత్ర సమరయోధుల గురించి మాట్లాడారు.ఆగస్టు 15 పర్వదినాన్ని ఆనందంగా జరుపుకున్నారు.





## ఉత్తమ ఎంపిడివోగా ఎలీషాబాబు

పిట్టలవానిపాలెం మేజర్‌న్యూస్: భారతదేశ 79 స్వాసంత్ర్య దినోత్సవం సందర్భంగా కళాశాలలోలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పాల్గొని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్,జిల్లా కలెక్టర్ వెంకట మురళి,జిల్లా ఎస్పీ తుషార్ డూడి,బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు,చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య చేతుల మీదుగా ఉత్తమ ఎంపీడీవో గా ప్రశంసా పత్రం అందజేశారు.



## ఉత్తమ పోలీస్ సేవలకు వాలేశ్వరరావు ఎంపిక

రేపల్లె, మేజర్‌న్యూస్: 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు బాపట్ల జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో వైభవంగా నిర్వహించారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి జెండా ఆవిష్కరణ చేసి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబరిచన వివిధ శాఖలకు సంబంధించిన అధికారులకు ప్రశంసా పత్రాన్ని అందజేసి అభినందించారు. రేపల్లె పట్టణంలో ఇంటిలిజెన్స్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న కొల్లిపర వాలేశ్వరరావు జిల్లా ఉత్తమ పోలీస్ సేవలకు ఎంపికయ్యారు. ఈ మేరకు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, కలెక్టర్ వెంకట మురళి, ఎస్పి తుషార్ డూడీ చేతుల మీదగా ప్రశంసా పత్రం, ఉత్తమ సేవా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా వాలేశ్వరావును పలువురు పోలీస్ అధికారులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, సహచర మిత్రులు, శ్రేయోభిలాషులు, అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు.



## జాతీయ జెండా ఆవిష్కరించిన ట్రైనీ ఎస్ఐ రాజ్యలక్ష్మి

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా చందోలు ఆటో స్టాండ్ వద్ద ట్రైనింగ్ ఎస్ఐ రాజ్యలక్ష్మి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు అందరూ కలసి రాజ్యలక్ష్మి ఎస్ ఐ కు బోకేను అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ హుస్సేన్ బేగ్ (దాదా),వైస్ ప్రెసిడెంట్ కంచర్ల అనిల్, కోడూరు కోటేశ్వరరావు, కుమార్, ఏసుబాబు, సుభాని, బాజీ బేగ్, ఆది శేషు,సలీం, అస్సాన్ బేగ్, బాజీ భాష బేగ్, నాగరాజు యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## మాట ఇచ్చాం స్త్రీశక్తి అమలు చేస్తున్నాం: అనగాని శివప్రసాద్



రేపల్లె, మేజర్‌న్యూస్: మహిళా శక్తికి మరింత బలం చేకూర్చే విధంగా ప్రభుత్వం స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయాన్ని అమలు చేస్తున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి సోదరులు అనగాని శివప్రసాద్ అన్నారు. శుక్రవారం స్థానిక ఆర్టీసీ డిపోలో మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ రాష్ట్ర మహిళలపై ఆర్థిక భారం తగ్గించేందుకు, వారి స్వావలంబన పెంచేందుకు ఈ పథకం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలు గ్రామీణ స్థాయి నుంచి పట్టణ స్థాయిలో ఎక్కడైనా విద్య ఉపాధి వైద్య సేవలు కుటుంబ అవసరాలు ఇతర ప్రత్యేక పరిస్థితుల్లో ఎటువంటి అడ్డంకులు లేకుండా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించవచ్చన్నారు. ఈ పథకం కింద రాష్ట్రంలోని అన్ని ఆర్టీసీ పల్లె, పట్టణ, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఉచిత ప్రయాణం అందుబాటులో ఉంటుందని చెప్పారు. మహిళలు ఆధార్ కార్డు, స్మార్ట్ కార్డు వంటి గుర్తింపు పత్రాలతో ప్రయాణించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామలక్ష్మి తాసిల్దార్ శ్రీనివాసరావు, డిపో మేనేజర్ సునీల్ కుమార్ కృష్ణ పశ్చిమ డెల్టా నీటి సంఘాల చైర్మన్ పంతాని మురళీధరరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ మత్తి అనురాధ భాస్కరరావు, నగరం జడ్పిటిసి నాగమణి,తెలుగుదేశం జనసేన, బిజెపి పార్టీల నాయకులు మహిళలు పాల్గొన్నారు.



## మొక్కలు నాటిన అధ్యక్షులు చింతల సుబ్బారావు

నగరం, మేజర్ న్యూస్ :79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని శుక్రవారం స్థానిక మండల పరిధిలోని బెల్లంవారిపాలెం పిఏసీఎస్ కార్యాలయం వద్ద సంఘ అధ్యక్షుడు, టీడీపీ మండల అధ్యక్షుడు చింతల సుబ్బారావు జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ప్రాంగణంలో మొక్కలు నాటారు.





## స్త్రీశక్తి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి: ఏఎంసీ చైర్మన్ పద్మావతి

అద్దంకి, మేజర్‌న్యూస్: రాష్ట్రప్రభుత్వం ప్రవేశ పెట్టిన స్త్రీ శక్తి పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని అద్దంకి ఏఎంసీ చైర్మన్ వరగాని పద్మావతి అన్నారు. అద్దంకి ఆర్టీసీ డిపోలో ఏర్పాటు చేసిన మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు సదుపాయాన్ని ఆమె ప్రారంభించారు. డిపో మేనేజరు బెల్లం రామ్మోహనరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో చైర్మన్ పద్మావతి మాట్లాడుతూ కూటమి నేతలు ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ వాగ్దానాలకు అనుగుణంగా ఈ పథకాన్ని స్వాతంత్ర్య దినోత్సవం రోజున ప్రారంభించడం గర్వంగా ఉందన్నారు. ప్రభుత్వ నిర్దేశాలకు అనుగుణంగా మహిళా కూలీలు, చిరు వ్యాపారులు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. పురపాలక కమిషనర్ డి. రవీంద్ర మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న మంచి నిర్ణయం కారణంగా ఎంతోమంది పేదలకు ఆర్థికస్వావలంబన సాధ్యమవుతుందన్నారు. డిపోమేనేజరు బెల్లం రామ్మోహనరావు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం రెండు బస్సుల్లో ఎక్కిన మహిళా ప్రయాణీకులను అద్దంకి నుంచి శింగరకొండ వరకు తీసుకెళ్లి వెనక్కు తీసుకొచ్చారు. వీరం దరికీ 'జీరో టిక్కెట్ ఇచ్చారు. కార్యక్రమంలో తెదేపా కౌన్సిలర్లు మాగులూరి తిరుపతమ్మ, కంపా రజని, రంగిశెట్టి సుభాషిణి, జాకీరా, కొణిజేటి విజయలక్ష్మి తోపాటు స్థానిక నేతలు, తదితరులు ఉన్నారు.



## తహసీల్దార్‌కు ఉత్తమ సేవా పురస్కారం

రేపల్లె, మేజర్‌న్యూస్: మండల పరిధిలో ప్రజలకు ఉత్తమ సేవలు అందించినందుకు గాను రేపల్లె మండల తాసిల్దార్ మోర్ల శ్రీనివాసరావుకు శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ జిల్లా కలెక్టర్ వెంకట మురళీకృష్ణ చేతుల మీదుగా ఉత్తమ తాసిల్దార్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా తాసిల్దార్ ను సిబ్బంది ప్రజా ప్రతినిధులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.




## వేమూరులో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: నియోజకవర్గ కేంద్రమైన వేమూరులో 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. వేమూరు మార్కెట్ యార్డ్ ఆవరణలో చైర్మన్ గొట్టిపాటి పూర్ణ కుమారి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఎల్లమాటి మోహనరావు,తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ సుశీల, వేమూరు పోలీస్ స్టేషన్లో సీఐ వీరాంజనేయులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. అదేవిధంగా ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపు కున్నారు. మండలంలోని ఆయా గ్రామపంచాయతీలో సర్పంచులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. కుచ్చళ్లపాడులో జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మంద జనార్ధన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రధాని నరేంద్ర మోడీ నేత్రుత్వంలో భారత దేశ సమగ్రతను కాపాడే విధంగా పనిచేస్తుందన్నారు.

## ఉత్తమ జూనియర్ అసిస్టెంట్‌గా సురేష్



పిట్టలవానిపాలెం మేజర్ న్యూస్: భారతదేశ 79 స్వాసంత్ర్య దినోత్సవం సందర్భంగా కళాశాలలో లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పాల్గొని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్,జిల్లా కలెక్టర్ వెంకట మురళి,జిల్లా ఎస్పీ తుషార్ డూడి, బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు,చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య చేతుల మీదుగా ఉత్తమ జూనియర్ అసిస్టెంట్ గా సురేష్ కు ప్రశంసా పత్రం అందజేశారు.



## దుగ్గిరెడ్డి వారి వివాహవేడుకల్లో ప్రముఖులు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కోవిలంపాడు గ్రామానికి చెందిన నారాయణస్వామి దేవస్థానం ట్రస్టుబోర్డు మాజీచైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి శివలక్ష్మి దంపతుల కుమారుడు నితిన్ రెడ్డి అఖిలరెడ్డి వివాహ వేడుకల్లో గురువారం రాత్రి వైసిపి జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, కదిరి బాబురావు విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ కదిరి పార్ధసారధి, మాజీ ఎమ్మెల్యే బుర్రా మధుసూదనయాదవ్, నియోజకవర్గ వైసిపి ఇంచార్జి దద్దాల నారాయణ, పలువురు పాల్గొని నూతన వధూవరులు నితిన్ రెడ్డి అఖిలరెడ్డి దంపతులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బూచేపల్లి శివప్రసాదరెడ్డి, కదిరి పార్ధసారధి, బుర్రా మధుసూదన్ యాదవ్, దద్దాల నారాయణ, జడ్పిటిసి మేకల శ్రీనివాసులు యాదవ్, పాలగుళ్ల మల్లికార్జునరెడ్డి, ముత్యాల నారాయణరెడ్డి, దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## టీడీపీ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

రేపల్లె, మేజర్‌న్యూస్:79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అనగాని శివ ప్రసాద్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు, కృష్ణా పశ్చిమ డెల్టా నీటి సంఘాల చైర్మన్ పంతాని మురళీధరరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు మేక రామకృష్ణ, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సచివాలయాలు, పంచాయతీల వద్ద 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం జాతీయ జెండాలను ఎగురవేసి ఘనంగా నిర్వహించారు. స్థానిక జడ్పిటిసి కార్యాలయం దగ్గర జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ ఎన్.వాసు, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ రామన మహాలక్ష్మి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మాబు బాషా, పోలీస్ స్టేషన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా పరిషత్ హైస్కూల్‌ల్లో, కస్తూర్బా బాలికల విద్యాలయంలో జాతీయ జెండాలను ఎగురవేసి స్వతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు.

## మున్సిపల్ కార్యాలయంలో ....



కనిగిరి, మేజర్‌న్యూస్: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు కనిగిరి పురపాలక సంఘం కార్యాలయంలో మునిసిపల్ కమీషనర్ పి.కృష్ణ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను మునిసిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ ఆవిష్కరించారు. జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పారిశుధ్య కార్మికుల ఆరోగ్య భద్రతా దృష్ట్యా యాప్రాన్, గ్లౌజులు, మాస్కు, కొబ్బరినూనె, బట్టల సబ్బులు, బూట్లు, చీపుర్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ల పులి శాంతి, మాణిక్యరావు, మేనేజర్ ప్రసాద్, శానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్, మునిసిపల్, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 22వ రోజు కామాక్షమ్మ వారి శ్రావణమాస పూజలు





భట్టిప్రోలు,మేజర్ న్యూస్: మండల కేంద్రం భట్టిప్రోలులో శ్రావణమాసం 22వ రోజు శుక్రవారం పాలకుర్తి మురళీకృష్ణుడు- అనంతలక్ష్మి దంపతుల కుమారుడు రామకృష్ణ-నిర్మల దంపతుల గృహములో శుక్రవారోత్సవ కమిటీ ప్రధాన నిర్వాహకురాలు బూర్లె అరుణకుమారి ఆధ్వర్యంలో కామాక్షి అమ్మవారి అర్చన మరియు పాదారవింద శతకము పారాయణ తదుపరి సత్సంగము ను జరిపించారు. ఈ సందర్భంగా అరుణకుమారి మాట్లాడుతూ అష్టలక్ష్మిలుగా పూజిస్తూ ఆ అమ్మను వరలక్ష్మి అంటారు. ధనలక్ష్మి,ధాన్యలక్ష్మి, ధైర్యలక్ష్మి, విజయలక్ష్మి,ఆదిలక్ష్మి, సంతాన లక్ష్మి , గజలక్ష్మి,విద్యాలక్ష్మి ఎవరెవరు ఏ వరాలు కావాలంటే ఆ వరాలు ఇచ్చే తల్లి కనుక ఆమెను వరలక్ష్మి అని పిలుస్తారని తెలిపారు. ఇల్లాలు సాయం సంధ్యా సమయంలో నిద్రించరాదు,తల దువ్వరాదు,భోజనం చేయరాదు, లక్ష్మీ ఇంటి నుంచి వెళ్ళిపోతుందన్నారు. అమ్మ ఇంటిలో కొలువై ఉండాలంటే మంచి సద్గుణాలు కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మాటూరు స్వరూప, గృహలక్ష్మి,మద్దుల నలిని,ఎండురి సూర్యప్రభ,మానేపల్లి ధనలక్ష్మి, తూనుగుంట్ల వాణి,బొమ్మిశెట్టి వాణి,బూర్లె ధనలక్ష్మి, గౌతమి,సుజాత,కన్యాకుమారి కమిటీ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.

## మండల పరిధిలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండల పరిధిలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం పలు ప్రాంతాల్లో ఘనంగా జరిగాయి. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో వెంకటరాయణ అధ్యక్షతన జరిగింది ముందుగా బిఆర్ అంబేద్కర్,గాంధీ జీ చిత్ర పటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులులర్పించారు. తరువాత ఎంపీపీ దాపూరి. లలితా మల్లేశ్వరరావు జెండా ఆవిష్కరణ చేశారు. ఎంపీపీ మాట్లాడుతూ ఈరోజు మనమంతా స్వేచ్ఛాగా జీవిస్తున్నామంటే ఎంతో మంది త్యాగధనుల విరోచిత పోరాటం వలన జరిగిందని దారిలో అల్లూరి సీతారామరాజు,భగత్ సింగ్,ఘాన్సీలక్ష్మి బాఈ,గాంధీజీ ఎంతో ముంది త్యాగాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటర మణ,వైస్ యం పి పి పిచీయ్య శాస్త్రి యంపిటి సిలు పద్మావతి, వెంకటనారాయణ, యంఈఓ దేవరాజ్,పిఆర్ఎఈ రామసేతు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా మండల రెవెన్యూ కార్యాలయం వద్ద తహసిల్దార్ ఎం శ్రీనివాసరావు, భట్టిప్రోలు పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐఎం శివయ్య,సబ్ రిజిస్టర్ కార్యాల యం వద్ద రిజిస్టార్ లాబాన్,పలు ప్రభుత్వ కార్యాలయాల వద్ద,ప్రభుత్వ పాఠశాలలో ,ప్రైవేటు పాఠశాలల వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి విద్యార్థులకు మిఠాయిలను పంచిపెట్టారు.

## ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




కొమరోలు, మేజర్‌న్యూస్: ఎందరో త్యాగధనుల ఫలితమైన స్వాతంత్ర దినోత్సవ వేడుకలను మండలంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు మరియు ఇండియన్ గ్యాస్ ఆఫీసుల వద్ద 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను మండలంలోని అధికారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పాశ్చాత్య దేశాల బానిస చెరలో నుండి ఎందరో అమరవీరులు వారి ప్రాణాలను సహితం లెక్కచేయకుండా త్యాగం చేయడంతో, నేడు మనం స్వాతంత్రాన్ని అనుభవిస్తున్నామని, కావున మనమంతా స్వాతంత్రాన్ని అనుభవిస్తూ వారి ఆశయ సాధనకై, స్వాతంత్ర అమరవీరుల మార్గ దర్శనంలో ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాలలో మండల ప్రజా ప్రతినిధులు మండల అధికారులు ఉపాధ్యాయులు విద్యార్థులు ప్రజలు పాల్గొని ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు.






## ఏఎంసి చైర్మన్‌గా యారవ రమాదేవి బాధ్యతల స్వీకరణ

కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా యారవ రమాదేవి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. వైస్ చైర్మన్‌గా పి.వెంకటేశ్వర్లు, సభ్యులుగా బండారు వెంకట రమణయ్య, జయంపు సాలమ్మ, గాయం శివలక్ష్మి, కూడాలి రోశయ్య, మాదాల కొండలరావు, మారంరెడ్డి సుబ్బారెడ్డి, పల్లెపోగు చిన్ని, షేక్ వాజిదా, ఉల్లిపాయల సుభాషిణి, వాడ్డంపూడి మాధవరావు, షేక్ ఫాతిమా, తిప్పులూరి మనీష, బొగ్గరపు శ్రీనివాసరావులు బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి హాజరై నూతన పాలకవర్గానికి అభినందనలు తెలియజేశారు. నూతన పాలక వర్గం ఎమ్మెల్యేను శాలువా పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ షేక్ జైను లాబ్దిన్, పట్టణ టీడీపి అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులు రెడ్డి, యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్, రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి రాచమళ్ళ శ్రీనివాసులు రెడ్డి, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి తమ్మనేని వెంకటరెడ్డి, గాయం తిరుపతి రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నంబుల వెంకటేశ్వర్లు, పిచ్చాల శ్రీనివాసులు రెడ్డి, పువ్వాడి వెంకటేశ్వర్లు, బొమ్మనబోయిన వెంగయ్య, సానికొమ్ము తిరుపతిరెడ్డి, ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, టీడీపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## గృహప్రవేశ పూజలో ఎమ్మెల్యే ఉగ్ర

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన వెలిగండ్లలో ప్రకాశం జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి నూతనంగా నిర్మించిన గృహప్రవేశ పూజా కార్యక్రమానికి కనిగిరి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ముఖ్యఅతిథిగా శుక్రవారం పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేకు డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి మరియు కుటుంబ సభ్యులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, కనిగిరి నియోజకవర్గ రైతు అధ్యక్షుడు కేలం ఇంద్రభూపాల్ రెడ్డి, మాజీ డిసిఎంఎస్ అధ్యక్షులు బీరం వెంకటేశ్వర రెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు చిలకల కృష్ణారెడ్డి, కొండు విజయభాస్కర్ రెడ్డి, చిలకల వెంకటేశ్వ రరెడ్డి, ముక్కు పెద్దిరెడ్డి, కేసరి రమణారెడ్డి, బొబ్బ తిరుప తిరెడ్డి( పైలట్ ), గవదకట్ల బ్రదర్స్, బొబ్బ రమణారెడ్డి, మీనిగా కాశయ్య, సానా జైపాల్ రెడ్డి, కర్నాటి భాస్కర్ రెడ్డి, సోము చౌడారెడ్డి, చెంచిరెడ్డి శ్యామల కాశిరెడ్డి, శ్రేయోభిలా షులు కుటుంబ సభ్యులు, అభిమానులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ సర్పంచ్‌గా వెలిగండ్ల సురేష్‌బాబుకు పురస్కారం

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలం వెలిగండ్లలో సర్పంచ్‌గా పని చేస్తున్న తాతపూడి సురేష్ బాబుకు శుక్రవారంనాడు స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని ఒంగోలులోని కలెక్టర్ తమీమ్ అన్సారీయా ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి ముఖ్యఅతిథిగా విధి నిర్వహణలో ఉత్తమ పనితీరు కనబరిచిన వారికి ఉత్తమ అధికారి పురస్కారాల్ని అందించారు. అందులో భాగంగా వెలిగండ్ల మండలం సర్పంచ్ తాతపూడి సురేష్ బాబుకు ఉత్తమ గ్రామ సర్పంచ్‌గా పురస్కారం లభించింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మరియు కలెక్టర్ తమీమ్ అన్సా రీయా చేతుల మీదుగా ఉత్తమ అధికారి పురస్కారాన్ని, ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా మండ లం లోని పలువురు నాయకులు, ప్రజా ప్రతినిధులు మండలం లోని సర్పంచ్‌లు సురేష్ బాబుకి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



తర్లుపాడు, మేజర్‌న్యూస్: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కెకె కిషోర్ కుమార్ జాతీయ జెండాను ఎగరవేశారు. తర్లుపాడు రక్షక భట కార్యాలయంలో ఎస్ఐ బ్రాహ్మనాయుడు జెండాను ఎగరవేశారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి జెండాను ఎగరవేశారు, విద్యాశాఖ కార్యాలయంలో యంఈఓ అచ్యుత్ సుబ్బారావు జెండాను ఎగరవేశారు. పశు వర్ధన కార్యాలయంలో డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి జెండాను ఎగరవేశారు. అనంతరం తర్లుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు భారీ జాతీయ జెండా తో గ్రామం లో భారత్ మాతాకీ జై అంటూ స్వాతంత్ర సమరయోధుల నినాదంతో జాతీయ పతాక ర్యాలీ నిర్వహించారు, పాఠశాలకు భారీ జాతీయజెండాను కాళంగి శ్రీనివాసులు పాఠశాలకు బహుకరణగా ప్రధానోపాధ్యాయులు యం.సుధాకర్ బాబు, పాఠశాల చైర్మన్ వెన్నా రాజా రామ్ రెడ్డికి అందజేశారు. అనంతరం కాలంగి శ్రీనివాసులు మాట్లాడుతూ 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటుంది. ప్రతి సంవత్సరం ఆగస్టు 15న జాతీయ జెండా ఎగురవేసి, స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన వీరులకు నివాళు లు అర్పిస్తు స్మరించటం భారత స్వాతంత్ర పోరాటం ఒక అలుపెరగని పోరాటం, ఎందరో త్యాగాలకు ప్రతీక. అహింస సిద్దాంతాన్ని ఏకతాటిపై నడిపించిన గాంధీ, కోట్లాది మందిభారతీయుల్లో స్ఫూర్తిని నింపారు. దేశ ప్రజల కోసం మంచి పనులు చేస్తామని ప్రతిజ్ఞ చేద్దాం! ప్రతి ఒక్కరు బాధ్యతాయుతమైన పౌరులుగా ఉంటూ భారతదేశ అభివృద్ధికి కృషి చేయాలనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బుర్రిచంద్రశేఖర్, కోఆప్షన్ అక్బర్ వలి, గ్రామ పెద్దలు ఈర్ల వెంకటయ్య, గౌతు కట్ల సుబ్బయ్య, గోసు వెంకటేశ్వర్లు, షేక్ ఖాసీం వలి, గాయం లక్ష్మిరెడ్డి, అన్ని కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలో శుక్రవారం జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని తూర్పునాయుడుపాలెం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద ఆంధ్రప్రదేశ్ మారి టైం బోర్డు చైర్మన్ దామ చర్ల సత్య జండా ఎగరేశారు. మండల తహసీల్దార్ కార్యాల వద్ద తహసిల్దార్ ఆంజనేయులు జండా ఎగరవేశారు. స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ మమత, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై వి నాగమల్లేశ్వరరావు జాతీయ జెండా ఎగరేశారు. స్థానిక శ్రీ చైతన్య హైస్కూల్ వద్ద కరస్పాండెంట్ వివి రమణ, ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద జాతీయ జెండాలను ఎగరవేశారు. ఈ కార్యక్రమాలలో మాజీ సర్పంచ్ బెల్లం జయంతి బాబు, మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్, మండల టిడిపి కామని విజయకుమార్, పలువురు అధికారులు నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



## వివేకానంద స్కూల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

మార్టూరు, మేజర్‌న్యూస్: 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా వివేకానంద స్కూల్లో గత సంవత్సరం 10వ తరగతి చదివిన విద్యార్థిని పి.తేజస్విని 600/595 మార్కులు మార్టూరు మండలంలోని ప్రథమ స్థానం సాధించిన విద్యార్థినికి మార్టూరు రోటరీ క్లబ్ తరఫున పారితోషకము మరియు బహుమతి అందజేయడం జరిగినది. మార్టూరు రోటరీ క్లబ్ తరఫున వివేకానంద స్కూలు ఆవరణలో మొక్కలు నాటడం జరిగినది. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు మాదాల సాంబశివరావు మాజీ అధ్యక్షులు జాష్టి సాంబశివరావు రొటీరియన్ వివేకానంద స్కూల్ వ్యవస్థాపకులు ఏలూరి కృష్ణమూర్తి, చల్లగుండ్ల శ్రీనివాసరావు, బొల్లేపల్లి సత్యనారాయణ, స్కూల్ టీచర్స్ పిల్లలు పాల్గొన్నారు.

## మాజీ సైనికులు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




కంభం, మేజర్‌న్యూస్: స్థానిక గాయత్రీ నవోదయ కోచింగ్ సెంటర్ ఎదురుగా ఉన్న మాజీ సైనికుల సంఘం కార్యాలయంలో శు క్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం మాజీ సైనికుల సంఘం అధ్యక్షులు సెట్లెం వేణు గోపాల్, అంకయ్య గౌడ్, ఉపాధ్యక్షులు కేసిహెచ్ పుల్లయ్య, సెక్రటరీ ప్రసాదు జాయింట్ సెక్రెటరీ ఎన్.పోలయ్య, మాజీ సైనికులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమా నికి ముఖ్య అతిథులు గా జడ్పిటిసి కొత్తపల్లి జ్యోతి, ఎంపీపీ చేగిరెడ్డి తులశమ్మ, కందులా పురం సర్పంచ్ బత్తుల రజిని, కంభం సిఐకే మల్లికార్జున రావు, బహు జన పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు దాసరి యోబులు పాల్గొన్నారు. అనంతరం సిఐ మల్లికార్జున జెండా ఆవిష్కరణ గావించారు. అనంతరం స్వాతంత్ర దినోత్సవం పలు విషయాలు తెలియజేశారు. అనంతరము మాజీ సైనికు లను, పలువురిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమానికి మాజీ సైనికులు తోపాటు పలు రాజకీయ నాయకులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నీట మునిగిన పంట పొలాలను పరిశీలించిన అధికారి



రేపల్లె, మేజర్‌న్యూస్: గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా నీట మునిగిన పొలాలను శుక్రవారం మండల వ్యవసాయ అధికారి మోహన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి పంట ప్రస్తుతం 20 నుండి 40 రోజుల వయస్సు ఉందని అన్నారు. మండలంలోని చాలా మంది రైతులు యంటీయు-1224,1262,1061,

బి పి టీ 5204 రకాలను సాగు చేశారని ఆయన అన్నారు. ఈ రకాలు దాదాపు 5 నుండి 6 రోజుల పాటు వరదలను తట్టుకోగలవని బి. పీ .టి 5204 ఇతర రకాలు మూడు నుండి నాలుగు రోజుల పాటు వరదలను తట్టుకోగలవని ఆయన అన్నారు. వరదలకు కొన్ని రోజుల ముందు ఎరువులు వేసిన పొలాల్లో నష్టం ఎక్కువగా ఉండే అవకాశం ఉందని మూడు నుండి నాలుగు రోజులు మాత్రమే నీట మునిగిన పొలాల్లో నష్టం తక్కువగా ఉందని ఆయన అన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం, వరద నీరు పొలాల్లోకి బయటకు వెళ్లిపోతుందని ముంపునకు గురైన పొలాలను త్వరగా పునరుద్ధరించడానికి, 5 సెంట్ల నారుమడి ఒక కిలోగ్రాము యూరియాను వేయాలి అనిఅలాగే ఒక కిలోగ్వరితో పోటాష్ ను వేయాలని దీనిని వరితో పాటు వేయాలి. మొలకలు నాటుకునే దశలో నీరు ఇంకిపోయిన వెంటనే, 20 కిలోల యూరియా 20 కిలోల పొటాష్‌ను పై పాటుగా వేయాలి, దీనివల్ల పంట త్వరగా కోలుకుంటుందన్నారు. నష్టం చాలా వరకు తగ్గుతుంది. ఈ వాతావరణంలో ఆశించే తెగుళ్లను నివారించడానికి, లీటరు నీటికి ఒక గ్రాము కార్బెండిజ్ లేదా రెండు గ్రాముల కార్బెండిజ్ మాంకోజబి ను పిచికారీ చేయాలి. డ్రోన్‌లను ఉపయోగించడం ద్వారా తక్కువ సమయంలోనే పెద్ద ప్రాంతంలో పిచికారీ చేయవచ్చు అన్నారు.

## కారు బైక్ ఢీకొని ఒకరికి గాయాలు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దోర్నాలలోని జాతీయ రహదారి పై కార్ బైకు ఢీ కొనడంతో బైక్‌పై ఉన్న రామచంద్ర కోట గ్రామానికి చెందిన అంబటి అల్లు రెడ్డికి తీవ్ర గాయాలయ్యారు. క్షతగాత్రు డిని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం మార్కాపురం తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఉత్తమ తహసీల్దార్‌గా డి.భాగ్యలక్ష్మి

కొమరోలు, మేజర్‌న్యూస్: మండల తహసీల్దార్ డి.భాగ్యలక్ష్మి శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా జిల్లా కేంద్రమైన ఒంగోలు పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంత్రి డిబివి స్వామి, కలెక్టర్ తమీం అన్సారియా చేతుల మీదుగా ఉత్తమ తహసీల్దార్‌గా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. గ్రామీణ ప్రాం తంలో తాసిల్దార్గా పనిచేస్తూ ప్రజలకు అందు బాటులో ఉంటూ ఎప్పటికప్పుడు ప్రజలకు భూ సమ స్యలను పరిష్కరిస్తూ, మండల ప్రగతి విషయంలో సిబ్బంది సహకారంతో అధికారుల మన్ననలను పొంది ఉత్తమ సేవలు అందించినందు కుగాను, జిల్లా అధికారులు ఉత్తమ తాసిల్దార్గా ప్రశంసా పత్రాన్ని అందజేసి ఇంకా మంచి సేవలు అందించి, ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభు త్వానికి మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు.



## అమ్మ ఆశ్రమంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

మార్టూరు, మేజర్‌న్యూస్: ఇన్నీర్ వీల్ క్లబ్ ఆఫ్ శతాబ్ది వారు స్థానిక అమ్మ ఆశ్రమంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఎగురు వేసి వృద్ధులకు పండ్లు బిస్కెట్స్, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ శతాబ్ది అధ్యక్షురాలు కందిమళ్ళ నిర్మల సభ్యులు పాల్గొన్నారు. వారికి ఆశ్రమం అధ్యక్షులు గుంటుపల్లి చందు ధన్యవాదాలు తెలియజేశారు.



## అమరవీరుల త్యాగ ఫలితమే నేటి స్వాతంత్ర్య దినోత్సవం

అర్ధవీడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన అర్ధవీడు గ్రామ పంచాయతీ ప్రాంగణం నందు శుక్రవారం జిల్లా పంచాయతీ అధికారి వారి ఆదేశాల ప్రకారం డిప్యూటీ మండల అభివృద్ధి అధికారి వారి సూచన మేరకు అర్ధవీడు గ్రామ పంచాయతీ సర్పంచ్ శ్రీమతి మునగాల వసంతమ్మ అధ్యక్షుతన శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా సర్పంచ్ చేతుల మీద జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, పంచాయతీ సచివాలయం సిబ్బంది, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

అర్ధవీడు, మేజర్‌న్యూస్: మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలలో మరియు ప్రభుత్వ కార్యాలయాలలో శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బహుజన పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు దాసరి యోబు, పలువురుని శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమాలలో పలువురు విద్యాసంస్థల విద్యా కమిటీ చైర్మన్‌లు, ప్రధానోపాధ్యాయులు ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, తల్లిదండ్రులుతోపాటు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## కొలలపూడిలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

మార్టూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కొలలపూడిలో 79వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. సచివాలయంలో సర్పంచ్ ఎం.సతీష్ కుమార్ జండా ఎగురవేశారు. అనంతరం స్వీట్స్ పంపిణీ చేశారు. హైస్కూల్‌లో విద్య కమిటీ అధ్యక్షుడు నాగేశ్వరరావు జండా ఆవిష్కరించారు. త్రిబుల్ ఐటిలో సీట్ సాధించిన నాగతేజ, మణికంఠలకు సర్పంచ్ సతీష్ కుమార్, రామకోటేశ్వరవు, ఇంఛార్జి ప్రధానోపాధ్యాయులు రవిలు నగదు, షీల్డ్ బహుకరించారు. విద్యార్థులకు స్వీట్స్ పంపిణీ చేశారు. నాగార్జున, కొండలరావు, రంగబాబు, సాంబశివరావు, గంగారావు తదితరులు పాల్గొన్నారు.



## పేటేరు పంచాయతీలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

రేపల్లె, మేజర్‌న్యూస్: ఎందరో త్యాగమూర్తులు ఫలితమే మనం స్వేచ్ఛగా జీవించగలుగుతున్నామని గ్రామ సర్పంచ్ కనపర్తి వసుమతి అన్నారు. శుక్రవారం తూర్పు వైపు అంబేద్కర్ నగర్ స్కూల్ పంచాయతీ ఆఫీస్ నందు జెండా ఎగరవేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కనపర్తి వసుమతి కుమారుడు కనపర్తి రవికిరణ్ రేపల్లె మండల ప్రజా పరిషత్‌వైస్ ఎంపీపీ రావు నెహ్రూ లక్ష్మీ ప్రభాకర్,గ్రామ సెక్రెటరీ దాసరి శ్రీనివాసరావు, సచివాలయం సిబ్బంది గ్రామ ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కోవిలంపాడులో ...



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కోవిలంపాడు ప్రాథమికోన్నత పాఠశాల, మిట్టపాలెం ప్రాథమిక పాఠశాల, కోవిలంపాడు సచివాలయంలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బ్రిటీషుపాలకుల వెట్టిచాకిరి నుండి దేశప్రజలకు విముక్తి కలిగించి దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చి స్వతంత్రంగా జీవించడానికి మహనీయులు త్యాగాలు చేశారని అదేవిధంగా ప్రతిఒక్కరు సమాజసేవలో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ బుజ్జి, అమడసాని బాలకేశవరెడ్డి,షేక్ బడేసాయాబ్ రసూల్, ఆర్.కె.వలి, డి.మోహనరెడ్డి, పి.నారాయణరావు, షేక్ ఖలీల్, ఉపాధ్యాయులు, పియంసి ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## వైయస్సార్ పార్టీ కార్యాలయంలో ....



రేపల్లె, మేజర్‌న్యూస్: స్వాతంత్రం రావడం వలనే స్వేచ్ఛ గా జీవించగలుగుతున్నామని పట్టణ మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షులు కరేటి శేషగిరి,మేడికొండ అనిల్ అన్నారు. 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు రేపల్లె పట్టణ వైఎస్ఆర్సిపి కన్వీనర్ రేపల్లె మండల కన్వీనర్ లు జాతీయ జెండాను ఎగరవేసి అనంతరం నియోజకవర్గ ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కౌన్సిలర్ చదలవాడ శ్రీనివాసరావు,అధికార పతినిధి కృష్ణారెడ్డి,జాయింట్ సెక్రెటరీ చిత్రాల ఒబేదు, చిమటా బాలాజీ, ఆళ్ల రాజ్ పాల్, అబ్దుల్ కుద్దుస్, లియాకత్ భాషా , గోరిపర్తి గోపి గౌస్ వసంత రావు ఖాదర్ ప్రభు నాగిశెట్టి పవన్ నాంచరయ్య ప్రదీప్ శేషు తదితర నాయకులు పాల్గొన్నారు.

## మోర్లవారిపాలెంలో ...



రేపల్లె, మేజర్‌న్యూస్: దేశ స్వాతంత్రం కోసం ఎందరో ప్రాణాలను అర్పించారని గ్రామ సర్పంచ్ యార్లగడ్డ లక్ష్మీ సోమశేఖర్ అన్నారు. శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మోర్లవారిపాలెం గ్రామ పంచాయతీ లో గ్రామ సచివాలయం,ఎం.పి.యు.పి స్కూల్,వేజల్ల వారిలంక గ్రామములో స్కూల్ నందు నిర్వహిస్తున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొని జెండా ఎగరవేసారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సామ్రాజ్యం, అధ్యా, సచివాలయ సిబ్బంది, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ప్రభుత్వ పాలన







భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: సమాజంలో మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యత కల్పించే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం మాత్రమేనని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు తెలియజేశారు. శుక్రవారం సాయంత్రం వేమూరులో స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆనందబాబు మాట్లాడుతూ డ్వాక్రా గ్రూపుల సృష్టికర్త చంద్రబాబు నాయుడు అని గుర్తు చేశారు. అదేవిధంగా ఎన్నికల ముందు ఇచ్చిన హామీల వరకు సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ఇప్పటికీ ఐదు పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు. స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం నేటి నుంచి అమల్లోకి వస్తుందన్నారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఇచ్చిన హామీ మేరకు ప్రతి పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా జెండా ఊపి ఉచిత బస్సు ను ప్రారంభించారు. అనంతరం బస్సులో వెల్లటూరు వరకు ప్రయాణం చేశారు. భట్టిప్రోలు మండలం వెల్లటూరు లో మోటూరు పుణ్య శ్రీనివాసరావు అధ్యక్షతన స్థానిక బస్టాండ్ సెంటర్లో జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ వేలకోట్ల రూపాయలు అప్పులు ఉన్నప్పటికీ 2047 విజన్తో చంద్రబాబు నాయుడు పరిపాలన ముందుకు సాగుతుందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ గొట్టిపాటి పూర్ణకు మారి,పార్టీ నాయకులు జొన్నలగడ్డ విజయ బాబు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా, నియోజకవర్గ పరిశీలకులు వంగా సామిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గాజుల వెంకటసుబ్బయ్య, తమ్మా శివారెడ్డి,వాకా ఆనంద శేషుబాబు, మైనేని మురళీకృష్ణ,డాక్టర్ కనగాల మధుసూధన ప్రసాద్,భట్టిప్రోలు ఎంపీడీవో ఎస్ వెంకట రమణ, భట్టిప్రోలు మండల పరిధిలోని తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు,అధిక సంఖ్యలో మహిళలు తదితరులున్నారు.







# పలువురు ఉద్యోగులకు ఉత్తమ ఉద్యోగుల అవార్డు

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: మండలంలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన పలువురు మండల ఉద్యోగులకు స్వతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఉత్తమ ఉద్యోగుల అవార్డులు దక్కాయి. మండల ఎస్సైగా బాధ్యతలు నిర్వహిస్తున్న రమేష్,తహశీల్దార్ జె.ప్రభాకరరావు, ఎపిఎమ్ జె.సుబ్బారావు, 104 డేటా ఎంటి ఆపరేటర్ పోలిది రాఘవకు ఉత్తమ ఉద్యోగులుగా అవార్డులు వరించాయి. శుక్రవారం బాపట్ల కలెక్టరేట్ నందు జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంకట మురళి, రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవి, చిరాల శాసనసభ్యులు ఎమ్.ఎమ్.కోండయ్య సమక్షంలో విరాకి ఉత్తమ ఉద్యోగ ప్రశంసా పత్రం అందించారు. వృత్తి పట్ల అంకిత భావంతో వుంటు విధుల్లో అత్యుత్తమ సేవలు అందిస్తున్న ఉత్తమ ఉద్యోగులను మండలంలోని పలువురు ప్రముఖులు, ప్రజలు అభినందించారు.

# ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



చిన్నగంజాం, మేజర్‌న్యూస్: 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా బాపట్ల జిల్లా చిన్నగంజాం నందు స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. వాడ వాడలా మువ్వన్నెల జెండా రెపరెపలా డింది. ఎంపిపి కోమట్ల అంకమ్మరెడ్డి ముఖ్య అతిథిగా మువ్వన్నాల జెండాను ఎగరవేశారు. రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ జె.ప్రభాకరరావు జెండా ఎగరవేసారు. ఇ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ 200 సంవత్సరాల పరదేశి పాలన నుండి విముక్తికై ఎందరో మహనీయులు తమ ప్రాణాలను బలిదానం చేశారు. నాటి మహనీయుల త్యాగ ఫలితంగా, నేడు మనం స్వేచ్ఛగా స్వతంత్రంగా బ్రతుకగలుగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రేపల్లె అర్బన్ పోలీస్ స్టేషన్‌లో...



రేపల్లె, మేజర్‌న్యూస్: 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. తెలియజేసిన రేపల్లె అర్బన్ సీఐ మల్లికార్జునరావు శుక్రవారం పట్టణ పోలీస్ స్టేషన్ లో జండా వందనం చేసి మాట్లాడుతూ ఎందరో యోధుల ప్రాణ త్యాగ ఫలితమే ఈ స్వాతంత్ర్యం. ప్రజాస్వామ్యం, స్వేచ్ఛను కాపాడుకోవడం మనందరి బాధ్యత. గత వీరుల త్యాగాలను స్మరిస్తూ.. వికసిత్ భారత్ ను నిర్మిద్దాం. మనదేశాన్ని మరింత ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు అందరం కలిసికట్టుగా కృషి చేద్దాం అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఎస్ఐ రాజశేఖర్ పాల్గొన్నారు.



## జనసేన కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

రేపల్లె మేజర్ న్యూస్: జనసేన పార్టీ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పట్టణ జనసేన పార్టీ అధ్యక్షులు రాశంశెట్టి మహేష్, నాయకులు మెండు సుబ్బారావు,గరికపాటి వెంకట గిరిధర్, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ ప్రశంసాపత్రం అందుకున్న రూరల్ ఎస్ఐ మల్లవరపు శ్రీనివాసులు

బాపట్ల మేజర్ న్యూస్: భారతదేశ 79 స్వాసంత్ర్య దినోత్సవం సందర్భంగా కళాశాలలో లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పాల్గొని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్,జిల్లా కలెక్టర్ వెంకట మురళి,జిల్లా ఎస్పీ తుషార్ డూడి,బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు,చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య చేతుల మీదుగా ఉత్తమ రూరల్ ఎస్సైగా మల్లవరపు శ్రీనివాసులు ప్రశంసా పత్రం అందుకున్నారు.



## న్యాయస్థానాల సముదాయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

రేపల్లె, మేజర్‌న్యూస్: ఎందరో త్యాగమూర్తులు ఫలితమే మనకు స్వాతంత్రం వచ్చిందని సీనియర్ సివిల్ న్యాయమూర్తి ఎస్. పి.డి. వెన్నెల అన్నారు. శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను కోర్టు ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు న్యాయమూర్తి వెన్నెల కోర్టు ఆవరణలో జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ న్యాయమూర్తి వి.దివ్య సాయి శ్రీవాణి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు గరికపాటి వెంకట గిరిధర్, కార్యదర్శి ఉప్పల శ్రీనివాసరావు,సీనియర్ న్యాయవాది కేసన రామస్వామి, ఇతర న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ పురస్కారాన్ని అందుకున్న ఎస్సై నరసింహారావు



కంభం, మేజర్‌న్యూస్: మండలంలోని కంభం ఎస్సై నరసింహారావు ఉత్తమ పురస్కారాన్ని జిల్లా ఎస్పీ దామోదర్ చేతుల మీదుగా అందుకున్నారు. శుక్రవారం ఒంగోలులోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో భాగంగా విధి నిర్వహణలో అంకితభావం ప్రదర్శించిన అధికారులకు జిల్లా ఎస్పీ దామోదర్ ఉత్తమ పురస్కారాలు అందజేశారు.

# ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు






చీరాల, మేజర్‌న్యూస్: ఎందరో స్వాతంత్ర సమరయోధుల ప్రాణ త్యాగాల ఫలితమే దేశ స్వాతంత్రానికి కారణమని వారి ఆదర్శాలను అందరూ కొనసాగించాలని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య అన్నారు. దేశవ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవం సందడి నెలకొన్న వేళ చీరాల పట్టణంలో దేశభక్తి ఉత్సాహంతో కళకళలాడింది. ఉదయం నుండే జాతీయ పతాక ఆవిష్కరణ వేడుకలు ఊపందుకున్నాయి. పాఠశాలల ప్రాంగణాలు, ప్రభుత్వ కార్యాలయాలు, వీధుల వెంట చిన్నారులు, యువత దేశభక్తి నినాదాలతో జాతీయ పతాకం రెపరెపలాడింది.

**మునిసిపల్ కార్యాలయంలో.....**

మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మునిసిపల్ అధికారులు ఏర్పాటు చేసిన జాతీయ పతాకాన్ని చీరాల నియోజకవర్గ శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి భారతీయుడి కర్తవ్యమని, వారి చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మించాలా సాంబశివరావు, వైస్ చైర్మన్ పొత్తూరి సుబ్బయ్య, మున్సిపల్ కమిషనర్ రషీద్, కౌన్సిలర్లు,మున్సిపల్ సిబ్బంది, కూటమి నాయకులు,ఎన్‌సిసి విద్యార్థులు పాల్గొన్నారు.

**ఆర్డీఓ కార్యలయంలో...**

స్థానిక ఆర్డిఓ కార్యాలయ ప్రాంగణంలో రెవిన్యూ అధికారులు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన జాతీయ జెండా ఆవిష్కరణకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఎమ్మెల్యే మాల కొండయ్య జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో చంద్రశేఖర్, తాసిల్దార్ గోపికృష్ణ, మున్సిపల్ కమిషనర్ రషీద్, వైస్ చైర్మన్ పొత్తూరి సుబ్బయ్యతో పాటు అధికారులు, సిబ్బంది, కూటమి నాయకులు, ఎన్‌సిసి విద్యార్థులు హాజరయ్యారు. దేశభక్తి గీతాలు, ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

**ఎన్ఆర్ అండ్ పిఎం హైస్కూల్లో.......**

స్థానిక ఎన్ఆర్ అండ్ పిఎం హైస్కూల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన పలు సంస్కృత కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. జాతీయ పతాకాన్ని ఎమ్మెల్యే మాలకొండయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, కూటమి నాయకులు పాల్గొని దేశభక్తి కవితలు, పాటలతో అలరించారు. విద్యార్థులు రూపొందించిన స్వాతంత్ర్య సమరయోధుల చిత్ర ప్రదర్శనకు విశేష స్పందన లభించింది. ఈ నేపథ్యంలో వందే మాతరం, జనగణమణ గేయాలు పతాక సెల్యూట్ గగనతలం త్రివర్ణ పతాక కాంతులతో మెరిసింది. చీరాల పట్టణమంతా స్వాతంత్ర్య స్ఫూర్తి, జాతీయ ఐక్యత, దేశభక్తి భావాలతో నిండిపోయింది. ఆయా కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు,ఉపాధ్యాయులు విద్యార్థులు,పలువర సిబ్బంది పాల్గొన్నారు.



## కష్టపడే తత్వం విద్యార్థులు అలవర్చుకోవాలి

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: విద్యార్థులు కష్టపడే తత్వాన్ని అలవర్చుకొని ఇష్టంగా విద్య నేర్చుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని రిటైర్డ్ చీఫ్ క్విస్ విద్యాసంస్థల అధినేత నిడమానూరు నాగేశ్వరావు అన్నారు. మండలంలోని కెల్లంపల్లి గ్రామంలో పాఠశాలలో జాతీయ జెండాను ఆయన ఆవిష్కరించారు. సాంకేతిక విద్యాభివృద్ధి కొరకు పాఠశాలలను విద్యార్థులకు రూ.70వేలు విలువచేసే రెండు కంప్యూటర్లను ప్రింటర్, డిస్కలను అందచేశారు. నిడమానూరు రామాంజనేయులు హెచ్ఎం కొర్రపాటి కళ్యాణి, ఉపాధ్యాయులు ఏవి నారాయణ, షేక్ మస్తాన్ బి, సుభాషిని, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ఉత్తమ సేవా ప్రశంసాపత్రం అందుకున్న ఎస్ఐ

బల్లికురవ, మేజర్‌న్యూస్: బల్లికురవ మండల పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సబ్ ఇన్స్పెక్టర్ వై నాగరాజు ఉత్తమ పోలీస్ సేవ ప్రశంస పత్రం అందుకున్నారు. శుక్రవారం బాపట్లలో జరిగిన 79 స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ఆయనకు ఈ అరుదైన పురస్కారం దక్కింది. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్,జిల్లా ఎస్పీ తుషార్ డు డి,జిల్లా కలెక్టర్ వెంకట మురళి,బాపట్ల ఎమ్మెల్యే వేగేసిన నరేంద్ర వర్మల చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందుకున్నారు. బల్లికురవ మండలంలో శాంతి భద్రత తో పాటు కేసులు పరిష్కారంతోపాటు పలు సేవా కార్యక్రమాలు చేసినందుకు గాను ఎస్సై నాగరాజును ప్రత్యేకంగా జిల్లా ఎస్పీ తుషార్ అభినందించారు.




## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

బల్లికురవ, మేజర్‌న్యూస్: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలు, పలు కార్యాలయాలలో శుక్రవారం జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. బల్లికురవ మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో బల్లికురవ మండల అధ్యక్షులు బడుగు శ్రీలక్ష్మి,ఎంపీడీవో జి పాండురంగ స్వామి మరియు మండల కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు. అలాగే తాహశిల్దార్ కార్యాలయంలో, స్థానిక పోలీస్ స్టేషన్‌లో, అలాగే మండలం లోని బల్లికురవ, కొప్పెరపాడు పలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జెండా ఆవిష్కరించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అధికారులు, ఉపాధ్యాయులు జాతిని ఉద్దేశించి ప్రసంగించారు.

## నేడు రైతు రథం ర్యాలీ



దర్శి, మేజర్‌న్యూస్: అన్నదాతకు అండగా కూటమి ప్రభుత్వం నిలిచినందుకు 16.న శనివారం నియోజకవర్గంలో దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఆధ్వర్యంలో భారీ రైతు రథం ట్రాక్టర్ కృతజ్ఞత ర్యాలీ" నిర్వహిస్తున్నట్లు దరిశి మండల పార్టీ అధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు తెలిపారు. ఉదయం 9.00 గంటలకు ముండ్లమూరు మండలం, పులిపాడు గ్రామం నుండి దర్శి మార్కెట్ యాడ్ వరకు రైతు రథం ట్రాక్టర్ ర్యాలీ జరుగునని తెలిపారు. రైతు రథం ట్రాక్టర్ ర్యాలీ కార్యమానికి ముఖ్య అతిథులు గా నియోజకవర్గంలో టిడిపి అధ్యక్షులు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ మాజీ ఎమ్మెల్యేనారపుశెట్టి. పాపారావు ఏపీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్. నూకసాని బాలాజీ, రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, దర్శి ఏఎంసీ చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు పాల్గొంటారని తెలిపారు. అనంతరం దర్శి నియోజకవర్గం లోని నూతనంగా ఎన్నికైన పి.ఎ.సి.ఎస్ ప్రెసిడెంట్స్‌లను సన్మానిచటం జరుగుతుందని వెంకటేశ్వర్లు తెలిపారు. దర్శి నియోజకవర్గంలోని దొనకొండ, కురిచేడు, దర్శి, ముండ్లమూరు, తాళ్లూరు మండలాల రైతులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తమ వద్ద ఉన్న ట్రాక్టర్లతోలతో ఈ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



## ఉత్తమ టెక్నికల్ అసిస్టెంట్‌గా సుభాని

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండలం ఎన్ఆర్‌జిఎస్ టెక్నికల్ అసిస్టెంట్ విధులు నిర్వహిస్తున్న షేక్ సుభాని ఉత్తమ అవార్డుగా ఎంపికయ్యారు. శుక్రవారం స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా రాష్ట్ర సాంఘిక శాఖ మంత్రి డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి చేతుల మీదుగా ఉత్తమ అవార్డుగా ప్రశ్నాశ పత్రాలను సుభాని అందుకున్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ చేసే పని బాధ్యతతో నలుగురికి మెచ్చుకునే విధంగా పనిచేస్తే ప్రతి ఒక్కరికి గుర్తింపు వస్తుందని కష్టపడితే మంచి ఫలితాలు కూడా దక్కించుకోవచ్చని మంత్రి పేర్కొన్నారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ జిల్లా పిడి సమక్షంలో ఈ అవార్డు తీసినందుకు గొప్ప విశేషం.

## ఆధునిక పద్ధతులతో వ్యవసాయంలో అధిక దిగుబడులు



దర్శి, మేజర్‌న్యూస్: రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులు పాటించి అధిక దిగుబడులు పొందాలని, ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన సమయంలో రైతు లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కోరారు. తన నివాసంలో శుక్రవారం వ్యవసాయ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడు తూ. విత్తనాల కొరత లేకుండా సకాలంలో రైతులకు అవసరమైన విత్తనాలు అందేలా చూడాలని కోరారు. గ్రామాలలో వ్యవసాయ అధికారులు పర్యటించి రైతులుకి అవసరమైన విత్తనాల పిచికారి విధానాన్ని వివరించాలన్నారు. అదేవిధంగా ఎన్ఎస్పి అధికారులతో కూడా మాట్లాడారు. సాగర్ నీటి విడుదల సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నీటి డిస్ట్రిబ్యూషన్ చేయాల్సిన బాధ్యత ఎన్ఎస్పి అధికారులు చేపట్టాలి. సాగర్ కాలువలో చివరి భూములుగా ఉన్న దర్శి నియోజకవర్గంలో ప్రతి రైతుకు సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. రైతుల ప్రయోజనాల కోసం ఉన్నతాధికారులతో మాట్లాడి వారికి అవసరమైన అన్ని చర్యలు చేపడతామని ఆమె స్పష్టం చేశారు. పంటల బీమా పథకంపై రైతులు అవగాహన కలిగించి పంటల బీమా పథకాన్ని ప్రతి రైతు వినియోగించుకునేందుకు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలోపూర్ణ చంద్రరావు, దర్శి నియోజకవర్గంలోని అన్ని మండలాల అగ్రికల్చర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రెపరెపలాడిన జాతీయ జెండా

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మండల కేంద్రమైన జరుగుమల్లిలో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బెల్లం నిర్మల సత్యనారాయణ, స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై బి.మహేంద్ర, ఎమ్మార్వో కార్యాలయంలో మురళి, స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి కావ్య, స్థానిక పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కె.పున్నారావు జాతీయ జెండాలను ఎగురవేశారు. గ్రామాలలో ప్రాథమిక పాఠశాలలో పంచాయతీ కార్యాలయంలో సచివాలయంలో జాతీయ జెండాలను రెపరెపలాడింది. ఈ సందర్భంగా స్వాతంత్రం దినోత్సవ సందర్భంగా జాతీయ నాయకుల గురించి వివరించడం జరిగిందన్నారు.



## స్వాతంత్ర్య వేడుకల్లో లబ్ధిదారులకు సంతోష పత్రాలు

పామూరు, మేజర్‌న్యూస్: 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా మండలంలోని వీరభద్రాపురం పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పువ్వాడి జయమ్మ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో ఇళ్ల స్థలాలు లేని లబ్ధిదారులకు గృహస్థలాల మంజూరు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టిడిపి నేతలు పువ్వాడి రామారావు, పూనాటి వెంకటేశ్వర్లు, గొడుగులూరి కిరణ్‌తో పాటు గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## తహసీల్దార్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

రేపల్లె, మేజర్‌న్యూస్: ఎందరో మహనీయుల కష్టాల ఫలితం మనకు స్వాతంత్రం వచ్చిందని తహసిల్దార్ మోర్ల శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. మండలంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు ప్రశంసా పత్రాలను అందజేశారు ఈ కార్యక్రమంలో ఆర్ ఐ పెదలంక రాంబాబు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఆర్‌డిఓ కార్యాలయంలో...

రేపల్లె, మేజర్‌న్యూస్: మనము స్వేచ్ఛ గా జీవించడానికి మన మహాత్ములు చేసిన త్యాగాల ఫలితమే ఈ స్వాతంత్ర్య దినోత్సోవ వేడుకని రెవెన్యూ డివిజినల్ అధికారి యన్.రామలక్ష్మి అన్నారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో ఆర్.డి.ఓ జెండా ఎగరవేసారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ 79 సం.ల కాలములో మన భారత దేశం ప్రపంచ 4వ ఆర్థిక శక్తిగా ఎదిగినదని, ఇంకా అభివృద్ధి చెందడానికి మనమందరము కృషి చేయాలని తెలిపారు. మన చుట్టూ ఉన్న పర్యావరణమును కాపాడుకొనాలని, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని తెలుపుతూ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపియున్నారు. ఈ కార్యక్రమములో పలువురు కార్యాలయ సిబ్బందికి అవార్డులు అందజేసియున్నారు.



## ఉత్తమ పాలనాధికారి అవార్డు అందుకున్న రజని

కర్లపాలెం, మేజర్‌న్యూస్: జిల్లా ఉత్తమ మండల పరిషత్ పరిపాలన అధికారిగా అవార్డు రావడం ఆనందంగా ఉందని సూపర్టెండెంట్ రజని అన్నారు. కర్లపాలెం మండల పరిషత్ కార్యాలయంలో రజని మాట్లాడుతూ జిల్లా ఉత్తమ మండల పరిపాలనా అధికారిగా అవార్డు ఇచ్చిన కలెక్టర్ వెంకట మురళి, ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపీడీఓ ఐనంపూడి శ్రీని వాసరావుకు కృతజ్ఞతలు తెలియజేశారు. అవార్డు తో ప్రజలకు మెరుగైన సేవ లు అందించేందుకు తన బాధ్యత ఇంకా పెరిగిందన్నారు.పలువురు అధి కారు లు, ప్రజాప్రతినిధులు రజనికి ఫోన్‌లో శుభాకాంక్షలు తెలిపినట్లు తెలియజేశా రు.



## రేపు ఉచిత నేత్ర వైద్య శిబిరం

కర్లపాలెం, మేజర్ న్యూస్.కర్లపాలెం పెద్దింటమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో ఈ నెల 17 ఆదివారం పేదకాకాని శంకర్ నేత్రవైద్యశాల వైద్యులతో ఉచిత నేత్ర వైద్యశిబిరం జరుగుతుందని ప్రోగ్రాం కో ఆర్డినేటర్ తుమ్మల శ్రీనివాసరావు తెలిపారు. ఈ రోజు కరపత్రంను ఆవిష్కరించారు. ఉదయం 9.00 నుంచి 1.00 వరకు జరుగు ఈ శిబిరంకు వచ్చే వారు ఆధార్ కార్డ్ ఫోన్ నెంబర్ తెచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెనుమెత్స సత్యనారాయణరాజు,పి ఎల్ ఎన్ రాజు,వెంకటేశ్వరరాజు,యాజలి అల్లూరయ్య తదితరులు పాల్గొన్నారు

# కూటమితోనే స్వర్ణాంధ్ర సాధ్యం





దర్శి, మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించే లక్ష్యంతో ప్రభుత్వం పాలన సాగుతుందని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. స్థానిక ఎమ్మార్వో కార్యాలయం, మున్సిపల్ కార్యాలయాలలో శుక్రవారం జాతీయ జెండా వందన కార్యక్రమంలో దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వారితోపాటు టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ , తహసిల్దార్ శ్రవణ్ కుమార్ , ఎస్ఐమురళి , దర్శి దర్శి నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు పరుగులు తీస్తున్నాయి. దర్శి నియోజకవర్గంలో జలజీవన్ మిషన్ కింద మరో 100 కోట్లతో పనులు ప్రారంభించబోతున్నాం, తాళ్లూరు మండలంలో మొగిలి గుండాల రిజర్వాయర్ నిర్మాణం పూర్తి కాబోతుంది. దర్శిలో టిటిడి కళ్యాణమండపం ఐదుకోట్లతో నిర్మాణం జరుగుతుంది, మినీ స్టేడియాన్ని నిర్మించుకోబోతున్నాం. ప్రజా ప్రభుత్వానికి ప్రజలు అండదండలు అందించాలని ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ప్రముఖ





మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ 79ఏళ్ల స్వాతంత్రం మనకేమిచ్చింది అనేకంటే మనం దేశానికి ఏమి ఇచ్చామన్నదే ప్రధానంఅని స్వాతంత్రోద్యమస్ఫూర్తితో మన కూటమి కేంద్రంలో, రాష్ట్రంలో దేశ సర్వతో ముఖాభివృద్ధికి పాటుపడుతుందన్నారు. నియోజకవర్గంలో సుమారు 150 కోట్ల రూపాయల నిధులతో సంఘాసేవకులు .వి. రత్నం ని సన్మానించిన దర్శి టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి. ఈ కార్యక్రమం లో స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు, పిఎసిఎస్ అధ్యక్షులు కలవకలను చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనర్ మహేష్ దర్శి మండల పార్టీ అధ్యక్షులు మరెళ్ల వెంకటేశ్వర్లు, టౌన్ పార్టీ అధ్యక్షులు చిన్నా, మున్సిపల్ వైస్ చైర్మన్లు, వార్డ్ కౌన్సిలర్లు, వివిధ హోదాల్లో ఉన్న టిడిపి నాయకులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## హైవెండ్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం లోని హైవిండ్ హైస్కూల్లో శుక్రవారం 19వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. హైవెండ్ హైస్కూల్లోని చిన్నారులందరు పలు జాతీయ నాయకుల వేషధారణ వేసి ఆకర్షణగా నిలిచారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్కాట్ విద్యార్థులు కర్లపాలెం పురవీరులలో జాతీయజెండాలు చే తబూని భరతమాతకు జేజేలు పలుకుతూ కర్లపాలెం పురవీధులలో తిరంగర్యాలీ నిర్వహించారు. పాఠశాలలో మేనేజింగ్ డైరెక్టర్ సాయిమహేంద్రాబు త్రివర్ల పతాక జెండాను ఆవిష్కరించారు. జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. హైవెండ్ హైస్కూల్ విద్యార్థులు నందిని, అక్షయలు చేసిన వెలుగీతా లకు చేసిన కూచిపూడినృత్యం విద్యార్థుల తల్లిదండ్రులను చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. పలు దేశభక్తి గీతాలకు చిన్నారులు చేసిన నృత్యప్ర దర్శన చూపరులను అబ్బుర పరిచింది. పాఠశా లలో నిర్వహించిన వెలుపోటీలలో విజేతలకు మెమోంటోలను, సర్టిఫికెట్లను చైర్మన్ ఉదయ చంద్రరావు, ఎండి.సాయి మహేంద్రబాబు, డైరెక్టర్ ఆంజనేయప్రసా ద్ పొందినీలు విద్యా ర్థులకు అందించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రఫీ,షర్మిల, పరీదా, దివ్య,రజియా, వినిత తదితరులు పాల్గొన్నారు.



## హ్యాట్రిక్ అవార్డు అందుకొన్న సిద్ధార్థ

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం పేరలి గ్రామ ఆయుర్వేద వైద్యశాల వైద్యులుగా తీర ప్రాంతంలో ప్రజల నాడి పట్టిన ఆయుర్వేద వైద్యుడిగా, ప్రజల హృదయాలలో నమ్మకమైన వైద్యుడిగా పేరపొంది,ఆయుష్ వైద్య సేవలకు ఆయువు పోసిన డాక్టర్ సిద్దార్ధ మూడవ సారి బాపట్ల జిల్లా కలెక్టర్,మేజిస్ట్రేట్ వెంకట మురళి, విద్యుత్ మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్ చేతులమీదుగా బాపట్ల జిల్లా ఉత్తమ ఆయుష్ వైద్యునిగా డాక్టర్ సిద్దార్ధ



అవార్డు అందుకున్నారు. పలువురు అధికారులు ,ప్రజాప్రతినిధులు సిద్ధార్ధ అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

కర్లపాలెం, మేజర్‌న్యూస్: ఎందరో మహనీయులు తమ జీవితాలను త్యాగం చేయడం వల్లనే స్వాతంత్ర్యం సిద్దించిందని మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ ఏపూరి భూపతిరావు అన్నారు. కర్లపాలెం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల టీడీపీ పార్టీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు.స్వాతంత్ర్య సమరయోధుల చిత్ర పటాలకు పులమాలలు వేసి నివాళులర్పించారు. జాతీయ జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా భూపతిరావు, షేక్ బాజి మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు పార్టీతో దేశం పట్ల భక్తి కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి, చింతాయపాలెం సొసైటీ ప్రెసిడెంట్ బుల్లియ్య,నక్కల వెంకటస్వామి, పఠాన్ అహ్మద్ బాష,మాడా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## నవ జ్యోతి ఉత్తమ అవార్డు గ్రహీత

కొల్లూరు, మేజర్‌న్యూస్: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విధులు సక్రమంగా నిర్వహించిన సందర్భంగా కొల్లూరు కు చెందిన బాపట్ల ఆర్టీవో ఆఫీసులో పనిచేస్తున్న మోపర్తి నవజ్యోతి కి ఉత్తమ సీనియర్ అసిస్టెంట్ అవార్డును రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రిగొట్టిపాటి రవికుమార్ , బాపట్ల ఎమ్మెల్యేవేగేసేన నరేంద్ర వర్మ, జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి, జిల్లా ఎస్పీ తుషారా డూడి, జిల్లా స్థాయి అధికారుల సమక్షంలో అవార్డు, ప్రశంసా పత్రం అందచేశారు.



## నూతన దుస్తులు పంపిణీ

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం యాజలి సెంటర్ లోని విజన్ ఫర్ బెటర్ సొసైటీ అద్యక్షులు యం.ఒబద్య ఆధ్వర్యంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిదులుగా దమ్ము దాయానందరావు దమ్ము సర్వోన్నతరావు ,సుబ్బారావు ,శీలం బోసు ,మోషే తదితరులు పాల్గొని రిక్షా కార్మికులకు నూతన దుస్తులు అందజేశారు .ఈ సందర్భంగా పాస్టర్ ఒబద్య మాట్లాడుతూ అందరు దేశభక్తి కలిగి, ప్రతి మనిషిని గౌరవిస్తూ, రాజ్యాంగ బద్ధంగా జీవిస్తూ , దేశ ప్రగతికి పాటు పాటుపడాలన్నారు.



## ఉత్తమ ఆర్‌డిఓగా రామలక్ష్మి

రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారి ఎన్ రామలక్ష్మి డివిజన్ పరిధిలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంకట మురళీకృష్ణ, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చేతుల మీదగా ప్రశంసా పత్రము అందుకున్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం: మంత్రి గొట్టిపాటి





సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రజలకు కూటమి ప్రభుత్వం ఎన్నికలలో శిక్ష పథకాల్లో భాగంగా ఇచ్చిన మాటను నిలబెట్టుకొని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యాలు ఏర్పాటు చేసిందని ఇది మంచి ప్రభుత్వం అని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. శుక్రవారంసూపర్ సిక్స్ హామీల అమలలో భాగంగా స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించినట్లు పేర్కొన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణాన్ని ఈ మేరకు చీరాల నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య ఆధ్వర్యంలో మంత్రి గొట్టిపాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళలతో కలిసి ఆర్టీసీ బస్సులో ప్రయాణించి, ఉచిత ప్రయాణానికిగా జీరో ఫేర్ టికెట్ ను జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీలను కూటమి ప్రభుత్వం సమర్ధవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. ఆ హామీల్లో భాగంగా స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించామని, గుర్తింపు కార్డు కలిగిన మహిళలు ఐదు రకాల ఆర్టీసీ బస్సుల్లో రాష్ట్రం అంతటా ఉచితంగా ప్రయాణించవచ్చని చెప్పారు. ప్రస్తుతం ఆర్టీసీలో ఉన్న 74% బస్సులను ప్రత్యేకంగా స్త్రీ శక్తి పథకానికి కేటాయించామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 1,000 కొత్త బస్సులను కొనుగోలు చేశామన్నారు. 13 లక్షల కిలోమీటర్లకు పైగా ప్రయాణించిన పాత బస్సులను మార్చామని మంత్రి వెల్లడించారు. గతంలో జగన్ మోహన్ రెడ్డి ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని చెప్పి, ఐదేళ్లలో ఆర్టీసీని సర్వనాశనం చేశారని ఆరోపించారు. గత వైసీపీ ప్రభుత్వంలో బస్సులకు సరైన మెయింటెనెన్స్ లేక ప్రయాణం మధ్యలో ఆగిపోయిన ఉదంతాలు ఎన్నో ఉన్నాయని స్పష్టం చేశారు. ప్రయాణికులు ఇబ్బందులు పడిన ఏకైక ప్రభుత్వం జగన్మోహన రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ ప్రభుత్వమే అని మంత్రి విమర్శించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్, బుడా చైర్మన్ సలగల రాజశేఖర్, హ్యాండ్లూమ్ చైర్మన్ డాక్టర్ సజ్జా హేమలత, టిడిపి నియోజకవర్గ అధికార ప్రతినిధి మద్దలూరు మహేందర్ నాథ్, ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు, మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, ఏఎంసీ చైర్మన్ కౌతవరపు జనార్ధన్, ఆర్టిసి ఆర్ ఎం సామ్రాజ్యం,డి ఎం శ్యామల పలువురు ప్రజాప్రతినిధులు అధికారులు నాయకులు పాల్గొన్నారు.

# స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే విజయ్‌కుమార్



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు విజయ వాడలో సూపర్ సిక్స్ పథకాలు అమలులో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం నకు సంబంధించి ప్రవేశపెట్టిన స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించిన తదుపరి శు క్రవారం సాయంత్రం ఒంగోలు ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో సంతనూతలపాడు నియోజకవ ర్గానికి సంబంధించి ఒంగోలు - కొండేపి ఆర్టీసీ బస్సును ఈ పథకంలో భాగంగా సంతనూ తలపాడు శాసనసభ్యులు బి ఎన్. విజయ్ కుమార్ ప్రారంభించారు. ఎన్నికల ముందు నేటి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించిన హామీల్లో భాగంగా కూటమి ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అమలు చేయడం ఒక గొప్ప రికార్డు అని ఎమ్మెల్యే విజయ్ కుమార్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. మహిళలకు ఇది ఒక వరమన్నారు. తదుపరి ఎమ్మెల్యే విజయ్ కుమార్ సంతనూతలపాడు నియోజవర్గం పరిధిలోని టిడిపి నేతలు, మహిళా నేతలతో అదే బస్సులో ఒంగోలు నుండి సంతనూతలపాడు కు ప్రయాణం చేశారు. సంతనూతలపాడు బస్టాండ్ సెంటర్లో ఎమ్మెల్యే విజయ్ కుమార్ టిడిపి నేతలు, మహిళలతో కలసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి అడకా స్వాములు, నియోజవర్గ టిడిపి పరిశీలకులు మండవ జయంతి బాబు, సంతనూతలపాడు మండల టిడిపి అధ్యక్షులు మద్దినేని హరి బాబు, మండల టిడిపి వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్బూరి శ్రీనివాసరావు, మద్దిపాడు వ్యవ సాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు కె.వి. శ్రీలత, కే. ధనుష్, జిల్లా టిడిపి నాయకులు మన్నం ప్రసాద్, మండల తెలుగు యువత అధ్యక్షులు ముప్ప రాజు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి మార్పుడి జనార్ధన్, మండల టిడిపి మహిళా అధ్యక్షురాలు ఎన్ మాధవి లత, టిడిపి మహిళా నేతలు కే.పద్మ, అంజలి,టిడిపి నాయకులు పి.ఎస్.ఆర్, బొడ్డపాటి చంద్రశేఖర్, షేక్ నాయబ్, పి. మునీర్ నియోజవర్గం పరిధిలోని పలువురు టిడిపి మహిళా నేతలు పాల్గొన్నారు.

# కార్యాలయాల్లో జాతీయ జెండాలు రెపరెపలు



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండ లంలో శుక్రవారం పలు ప్రభుత్వ కార్యాల యాలు, గ్రామపంచాయతీ లు, ప్రభుత్వ పాఠ శాలలు ప్రైవేట్ సంస్థల వద్ద ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాలను ఎగరవేశారు. సంతనూతలపాడు రెవెన్యూ కార్యాలయం వద్ద తాహ సిల్దార్ ఎస్ ఎల్. నారాయణ రెడ్డి, మండల టిడిపి అధ్యక్షులు మద్దినేని.హరిబాబు, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ. బుడంగుంట విజయ, ఎంపీడీవో. డి సురేష్ బాబు, స్థానిక, హై స్కూల్ వద్ద ఏ. ధనలక్ష్మి, హెచ్ఎం. ఏ ప్రమోద, పోలీస్ స్టేషన్ వద్ద హెడ్ కానిస్టేబుల్ ఎం. శ్రీనివాసరావు, ప్రభుత్వ హాస్పిటల్ వద్ద మెడికల్ ఆఫీసర్ సుధామణి, ఎన్ఎస్పి కార్యాలయం వద్ద డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పద్మావతి, విద్యుత్ కార్యాలయం వద్ద సబ్ ఇంజనీర్ కృష్ణ, సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద సబ్ రిజిస్ట్రార్ సిహెచ్. శ్రీనివాసరావు, సంతనూతలపాడు గ్రామపంచా యతీ కార్యాలయం వద్ద సర్పంచ్ దర్శి నాగమణి, మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద ఎంఈఓ. డి.వెంకా రెడ్డి, ఆర్యవైశ్య కళ్యాణ మండపం వద్ద వాసవి క్లబ్ అధ్యక్షులు వేమూరి శేషారావు, వాసవి మహిళా క్లబ్ అధ్యక్షు రాలు చలువాది చంద్రావతి, మద్దులూరు గ్రామపంచా యతీ వద్ద సర్పంచి బి. శైలజ సంతనూతలపాడు లోని టిడిపి కార్యాలయం వద్ద మండల టిడిపి అధ్యక్షులు మద్దినేని హరిబాబు, జెండాలను ఎగరవేశారు. కార్యక్రమాల్లో ఎంపీడీవో. డి. సురేష్‌బాబు, తాహ సిల్దార్ ఎస్ ఎల్. నారా యణ రెడ్డి, మండల ఆర్యవైశ్య సం ఘం అధ్యక్షులు పబ్లిశెట్టి శ్రీనివాసరావు, వాసవి క్లబ్ జిల్లా ప్రతినిధులు వేమూరి నాగేంద్ర ప్రసాద్ రావు, జి ఎల్ ప్రసాద్ రావు, జడ్పిటిసి దుంపా రమణమ్మ, వైస్ ఎంపీపీ. తన్నీరు రాగమ్మ, సంతనూతల పాడు సర్పంచ్ దర్శి నాగమణి, మాజీ సర్పంచ్ రంప తోటి అంకారావు, మాజీ జెడ్పిటిసి తన్నీరు శ్రీనివాసరావు, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి రావులపల్లి వెంకట సురేష్ బాబు, మండల తెలుగు యువత అధ్యక్షులు ముప్పరాజు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి మార్పుడి. జనార్ధన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు కెవి.శ్రీలత, దుంపా సుబ్బారెడ్డి, గ్రామ టిడిపి అధ్యక్షులు బొడ్డు శంకర్ బాబు, టిడిపి నాయకులు చిట్టెం శెట్టి.శ్రీనివాసరావు, కొప్పోలు శ్రీనివాసరావు, వి. కోటేశ్వరరావు, కార్యదర్శులు, వీఆర్వోలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో వేగం ఉండాలి: మంత్రి గొట్టిపాటి



అద్దంకి, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో అన్ని రకాల అభివృద్ధి పనుల్లో వేగం ఉండాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ సూచించారు. శుక్రవారం రాత్రి అద్దంకి భవానీకూడలి వద్ద స్థానిక నేతలు, అధికారులతో మాట్లాడారు. పట్టణంలోని 17వ వార్డులో నెలకొన్న దారి సమస్యపై కమిషనర్ తో మాట్లాడారు. ఇరు వర్గాల వారితో మాట్లాడి సమస్యను పరిష్కరిం చాలన్నారు. శింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి సహాయ కమిషనర్ ఎం. తిమ్మానాయు డుతో మాట్లాడుతూ ప్రాకార మండపాల నిర్మాణానికి సంబందించిన అనుమతులపై ఆరా తీశారు. వెంటనే పనులు ప్రారంభించేలా చూడాలన్నారు. బైపాస్ నిర్మాణంలో భాగంగా ఎన్నెస్పీ కాలువకట్టపై నివాసముంటున్న వారికి ప్రత్యామ్నాయం గురించి పురపాలక కమి షనర్తో మాట్లాడారు. ప్రస్తుతం.. అద్దంకి కొండపై 48 మందికి పట్టాలు ఇచ్చేందుకు సిద్ధం చేశామని, మరికొంత భూసేకరణ అవసరమని చెప్పారు. అవసరమైతే మరి స్థల సేకరణ. చేపట్టాలన్నారు. మీనీ బైపాస్ మొదటి దశ రోడ్డు నిర్మాణ పనులు పీ4 ద్వారా జరిపేందుకు రంగం సిద్ధమైందన్నారు. తక్షణం. కాలువకట్టకు ఉన్నవారికి ప్రత్యామ్నాయం చూపాలన్నారు. స్థానిక తెదేపా నేతలు ఉన్నారు.



## టిడిపి కార్యాలయంలో జెండా ఆవిష్కరణ

సి.యస్.పురం, మేజర్‌న్యూస్: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరిం చుకుని శుక్రవారం స్థానిక మండల టిడిపి కార్యాలయంలో జాతీయజెం డాను మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, నాయకులు ఆవిష్కరించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం స్వాతంత్ర్య పోరాటంలో మహనీయుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని గ్రామస్వరాజ్య అభివృద్ధికి కృషిచేస్తున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి అధ్యక్షుడు బి.వెంగయ్య, ప్రధానకా ర్య దర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, మాజీ ఎంపిపి టిపి అల్లూరయ్య,సొసైటీ చైర్మన్ వెంకటరెడ్డి, యన్.సి.మాలకొండయ్య, బొబ్బూరి రమేష్, కామనబోయిన వెంకటస్వామి(సర్పంచ్) వెంకటకొండయ్య, పోకల మల్యాద్రి, ఆర్.వెంకటేశ్వర్లు, కోటగిరి ప్రసాద్, మున్నా తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ సీనియర్ అసిస్టెంట్‌గా అజయ్‌కుమార్

**- మంత్రి స్వామి చేతులమీదుగా ప్రశంసాపత్రం అందజేత**

పామూరు, మేజర్‌న్యూస్: పామూరు తాహసిల్దార్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ అజయ్ కుమార్ ఉత్తమ సేవలకుగాను ఘన సత్కారం అందుకున్నారు. శుక్రవారం స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఒంగోలు పరేడ్ గ్రౌండ్‌లో మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి చేతుల మీదుగా ప్రశంస పత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్, జిల్లా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## విభిన్న ప్రతిభావంతులకు ట్రై సైకిల్ పంపిణీ చేసిన మంత్రి గొట్టిపాటి

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: చీరాల తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో 31 మంది విభిన్న ప్రతిభావంతులకి ఎలక్ట్రికల్ ట్రై సైకిల్, 20 మందికి చెవిటి మిషన్లు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వంలో ఇచ్చిన మాటకు కట్టుబడి దివ్యాం గులకు రెట్టింపు పెన్షన్ అందజేసి మాట నిలబెట్టుకున్నని సందర్భంగా గుర్తు చేశారు. అదేవిధంగా అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి అజెండాగా విజనరీ లీడర్ సీఎం నారా చంద్రబాబు పనిచేస్తున్నారని చెప్పారు. అనం తరం విభిన్న ప్రతిభావంతులు అధ్యక్షులు బందు గురవయ్యను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మద్దులూరి ,మాలకొండయ్య తెలుగుదేశం పార్టీ బాపట్ల అధ్యక్షులు బుడా చైర్మన్ సలగల రాజశేఖర్ చీరాల తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి శ్రీ మద్దులూరి మహేంద్రనాథ్ గారు ఆప్కో చైర్మన్ సజ్జ హేమలత మున్సిపల్ చైర్మన్ సాంబశివరావు ఏఎంసీ చైర్మన్ జనార్ధన్ టిడిపి జనసేన బిజెపి నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండలంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలలో కార్యాలయాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను అధికారులు ప్రజా ప్రతి నిధులు ఘనంగా నిర్వహించారు. మండలంలోని గ్రామపంచాయతీ కార్యాలయాలలో గ్రామ సర్పంచులు పంచాయితీ కార్యదర్శులు ఘనంగా వేడుకలు నిర్వహించారు ఎందరో అమరవీరుల త్యాగఫలం పురస్కరించుకొని దేశానికి స్వాతంత్రం సిద్ధించిందని అతివాదులుగా మితవాదులుగా దేశం కోసం ఎంతోమంది త్యాగధనులు వారి జీవితాన్ని ఫణంగా పెట్టారని పుట్ట వారి పాలెం సర్పంచ్ మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు సన్నె బోయిన గురు యాదవ్ అన్నారు ఆయన గ్రామపంచాయతీ కార్యాలయంలో జెండా వందన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు

## గీతాంజలి స్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




పొదిలి, మేజర్‌న్యూస్:పట్టణంలోని గీతాంజలి స్కూల్‌లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా సీనియర్ ఉపాధ్యాయులు గౌసియా, మెర్సీలు పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులు దేశ ప్రగతిలో భాగస్తులు కావాలని , ఎన్నో ఉన్నత శిఖరాలను చేరుకుని దేశం పేరుని ఉన్నత శిఖరాలకు చేర్చాలన్నారు. స్కూల్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కె.భాగ్యలక్ష్మి గారు విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు అందిస్తూ విద్యార్థులు చదువులో మంచి ప్రతిభ కనపర్చి చక్కటి భవిష్యత్తును సాధించటం ద్వారా దేశ ప్రగతిలో భాగస్తులు కాగలరని చెప్పారు. ఏ భేదం లేకుండా అందరూ కలసి మెలసి ఉండటం వలన సమాజం లో శాంతి భద్రతలు మెరుగుపడతాయన్నారు. అనంతరం విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్స్ దుర్గాప్రసాద్, ప్రజ్వలా, అలేఖ్యా, ప్రిన్సిపాల్ ప్రశాంతి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చినారికట్ల సొసైటీ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



కొనకొనమిట్ల, మేజర్‌న్యూస్: మండలంలోని చినారికట్ల సొసైటీ కార్యాలయంలో 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చినారికట్ల సొసైటీ అధ్యక్షులు సానికొమ్ము వెంకటేశ్వర రెడ్డి, రేగడపల్లి సొసైటీ అధ్యక్షులు కనకం నరసింహారావులు జాతీయ జెండాను ఆవిష్కరించి, వందనం చేశారు. కార్యక్రమంలో కోపరేటివ్ బ్యాంక్ సెక్రటరీ మస్తాన్, సొసైటీసభ్యులు తిరుపతయ్య, ముత్యాల వెంకటేశ్వర్లు, ఉడుముల లక్ష్మిరెడ్డి, మాజీ మండల కన్వీనర్ తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, కంది వెంకటరెడ్డి, దేవిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పగడాల వెంకటరెడ్డి, వీరిశెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు. అనంతరం చినారికట్ల, రేగడపల్లి సొసైటీ అధ్యక్షులుగా నియమితులైన సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి, కనకం నరసింహారావులకు వారు పూలమాలలు వేసి శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు.







## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

పంగులూరు మేజర్‌న్యూస్: ఎందరో యోధుల త్యాగాల ఫలితంగా మనకు స్వతంత్రం వచ్చిందని మండల తాసిల్దార్ సింగారావు అన్నారు. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా తాసిల్దార్ కార్యాలయం ప్రాంగణంలో జాతీయ జెండాను ఎగరవేశారు. విద్యార్థులకు మిఠాయి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది వీఆర్వోలు గ్రామస్తులు పాల్గొన్నారు.

**ఎంపీడీవో కార్యాలయంలో..**

స్వాతంత్ర్య దినోత్సవమును పురస్కరించుకొని జమ మండల ప్రజా పరిషత్ కార్యాలయము నందు మండల పరిషత్ అధ్యక్షులు శతేళ్ళ నాగమ్మ అధ్యక్షతన జండా వందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు శతేళ్ళ నాగమ్మ, జెడ్పిటిసి సభ్యులు రాయిని ప్రమీల వెంకట సుబ్బారావు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు యర్రం శ్రీనివాసరెడ్డి నాయకులు రావూరి రమేష్, రాయిని వెంకట సుబ్బారావు, నూతలపాటి వీరరాఘవులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సుమంత్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.హనుమంతరావు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది మరియు ఉపాధిహామీ సిబ్బంది, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

**పోలీస్ స్టేషన్లో ..**

స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మండలంలోని రేణింగ వరం గ్రామంలోని పోలీస్ స్టేషన్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎస్సై వినోద్ బాబు జాతీయ జెండాను ఎగరవేసి గౌరవ వందనం చేశారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో స్టేషన్‌సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లోని పాఠశాలల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల నాయకులు అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొని జాతీయ జెండా ఎగరవేసి వారి దేశభక్తిని చాటుకున్నారు.

**రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో...**



ఎందరో వీరుల పోరాడి త్యాగఫలంతో మనం స్వాతంత్రం సాధించామని, ఎందరో మహానుభావులు స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని దేశం కోసం ప్రాణాలర్పించారని వారిని స్మరించుకోవడం మన విధి అని రోటే క్లబ్ పంగులూరు అధ్యక్షులు డాక్టర్ బత్తుల వీరనారాయణ అన్నారు. మండల కేంద్రం పంగులూరులోని రోటరీ భవనంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా జెండాను ఎగరవేసి గౌరవ వందనం చేశారు. అందరికీ స్వాతంత్రదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రోటరీ సభ్యులు స్వాతంత్ర సమరం కోసం పోరాడిన యోధుల గురించి ప్రసంగించారు. చిన్నారులకు విద్యార్థులకు చాక్లెట్లు, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రాయిని ప్రమీల, రోటరీ బాధ్యులు షేక్ కాలిషావలి, పోతిన ప్రసాద్, రాయిని వెంకటసుబ్బారావు, ఐ సుబ్బారావు, బివి రామారావు, డాక్టర్ బి రమేష్, పలువురు రోటరీ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన త్రిపురాంతకం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జరిగిన 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాడిపర్తి చంద్రశేఖర మువ్వన్నెల పతాకవందన స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆళ్ల సుబ్బమ్మ. మాజీ ఎంపీపీ ఆళ్ళ ఆంజనేయ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు కార్యాలయ సిబ్బంది పాల్గొని వందల స్వీకారం చేశారు. అదేవిధంగా స్థానిక తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో ఇంచార్జ్ తాసిల్దార్ వెంకటేశ్వర్లు కార్యాలయ అధికారులు వీఆర్వోలు సిబ్బంది పాల్గొని వందన స్వీకారం చేశారు. అదేవిధంగా త్రిపురాంతకం సచివాలయాల్లో డిప్యూటీ ఎండిఓ ఎం మురళి మేజర్ పంచాయతీ కార్యదర్శి పి రామసుబ్బయ్య సచివాలయ ఉద్యోగ సిబ్బంది మువ్వన్నెల పతాకాన్ని ఎగురవేసి వందన సమర్పణ చేశారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కూడా ఇదేవిధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో మువ్వన్నెల పథకాన్ని ఎగురవేశారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొని ప్రసంగించారు.




కార్యక్రమానికి ముందు విద్యార్థులు జాతీయ గీతాలాపనలతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇదే విధంగా మండలంలోని 24 గ్రామ పంచాయతీలలోని పాఠశాలలో సచివాలయాల్లో ఈ 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను అందరూ ఘనంగా నిర్వహించారు.

## దాతల సహకారంతో పాఠశాల అభివృద్ధి : మాజీ ఎంపిపి

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: పాఠశాల అభివృద్ధికి దాతలు సహకారం ఎంతో అవసరమని మాజీ ఎంపీపీ బెల్లం సత్యనారాయణ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన జరుగుమల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో పాఠశాల అభివృద్ధికి బాటలో నడిపించేందుకు రాష్ట్ర సాంఘిక శాఖ మంత్రి వర్యులు డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి రాష్ట్ర మానిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య సహకారం ప్రతి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పిస్తూ పాఠశాల అభివృద్ధికి బాటలో నడిపిస్తారని మరోసారి గుర్తు చేశారు. కష్టపడి చదవకుండా ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చని మరోసారి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బెల్లం నిర్మల, ఎంపీడీవో ఎంవి రమణమూర్తి, పాఠశాల ఉపాధ్యాయులు, ఎల్ఎస్ఆర్ పాల్గొన్నారు.



## ఉత్తమ సేవా పతకాలు సాధించిన అధికారులు



సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండలం నుండి ఆగస్టు 15 పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రభుత్వము నుండి పలువురు అధికారులు ఉత్తమ సేవా అధికారులుగా పథకాలు సాధించారు. సంతమాగులూరు ఎండిఓ జ్యోతిర్మయి సీఐ ఆఫీసులో పనిచేస్తున్న పెంట్యాల వెంకట సుబ్బారావు సంతమాగులూరు పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న బ్రహ్మం స్థానిక డిప్యూటీ తాసిల్దార్‌గా పనిచేస్తున్న కే రాఘవరావు జిల్లా స్థాయిలో ఉత్తమ పథకాలను సాధించారు. వీరిలో సంతమాగులూరు సర్కిల్ ఆఫీస్‌లో ఐడబ్ల్యూగా పనిచేస్తున్న పెండ్యాల వెంకట సుబ్బారావు కు కేంద్ర ప్రభుత్వం ద్వారా అతి వృత్తిష్ట అవార్డు సాధించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు ప్రజాప్రతినిధులు వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## కె.వి.నరసయ్య లక్ష్మమ్మ ప్లస్ కళాశాలలో జెండా ఆవిష్కరణ



సి.యస్.పురం, మేజర్‌న్యూస్: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా శుక్రవారం మండలంలోని కదిరివెంకటనరసయ్య లక్ష్మమ్మ జిల్లా పరిషత్ ప్లస్ కళాశాలలో జాతీయజెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరించి అనంతరం ఇటీవల కాంపిటీషన్ పోటీల్లో రాణించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం కదిరిబాబురావు విద్యా సంస్థల సెక్రటరీ కదిరిపార్థసారథి, పలువురు మాట్లాడుతూ విద్యతోనే దేశాభివృద్ధి అని దేశప్రజలకు స్వేచ్ఛను సాధించిన స్వాతంత్ర్య సంగ్రామంలో పోరాటం చేసిన మహనీయులను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు ఉన్నతశిఖరాలు అధిరోహించి పాఠశాల ప్లస్ కళాశాలకు మంచిపేరు తీసుకురావాలని అన్నారు. ఈకార్యక్రమంలో కదిరిపార్థసారథి, ప్రధానోపాధ్యాయుడు బి.ప్రసాద్,అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇరగని చలపతిరావు, పియంసి మస్తానయ్య, సయ్యద్ దౌలత్ బాషా, అమడసాని బాలకేశవరెడ్డి, యం.నారాయణరెడ్డి, యం.వెంకటేశ్వర్‌రెడ్డి,టి.యల్.నారాయణ, ఆర్.కె.వలి, దుగ్గిరెడ్డి వెంగళరెడ్డి, యం.సుధాకర్, డి.మోహనరెడ్డి, కాశిరెడ్డి, కాశయ్య, అహ్మద్, ఇరగని మాధవరావు, కె.నరసయ్య, వెంకటయ్య, నాయబ్ రసూల్, గోపి, పలువురు గ్రామస్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దేవాంగపురిలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: మండలం దేవాంగపురి గ్రామ పంచాయతీ ఆవరణలో 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు పంచాయతీ సెక్రటరీ మండలపు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రతినిధులు మాట్లాడుతూ బ్రిటిష్ వారి బానిసత్వం నుండి కాపాడటానికి మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, సీతారామరాజు, సర్దార్ వల్లభాయ్ మొదలగు త్యాగధనులు, వేలాదిగా ప్రజలు ప్రాణాలర్పించారని కొనియడారు. వారందరి స్ఫూర్తి జాడల్లో భారతీయులందరూ నడుచుకోవాల్సిన అవసరం ఖచ్చితంగా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పృథ్వి లలిత మోహన్, సజ్జా సూర్య బాలానందం, సజ్జా రేణుక, పృథ్వి వెంకటేశ్వర్లు, బందారు వెంకట సుబ్బారావు, నాసిక శివాజీ, ఉపాధ్యాయులు గుత్తి ఉమాదేవి, రత్నమాణిక్యం, శివకుమారి, దేశ సైనికులు హవల్దార్ పెండెం లింగ మూర్తి, రామకుమార్, సుబ్రహ్మణ్య ప్రసాద్, షేక్ జిలాని తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ సుధాకర్‌కు ప్రశంసా పత్రం ప్రదానం



కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రకాశం జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ పోలీస్ ప్రశంస పత్రమును, జిల్లా ఎస్పీ దామోదర్. చేతుల మీదుగా ఎస్సై వేముల సుధాకర్ అందుకున్నారు. ప్రశంసపత్రమును, నేరనియంత్రణలో ప్రతిభ చూపినందుకు, ప్రజల్లో మంచి పేరు తెచ్చుకున్నందుకు గాను,ఈ అవార్డును ఆయనకు వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సామాన్య పౌరుడైన సర్వేపల్లి ఏసుపదం. మాట్లాడుతూ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ, ఎలాంటి ఇబ్బందులు వచ్చినా, తక్షణమే ఆ సమస్యలను పరిష్కరిస్తూ ప్రజలకు న్యాయం చేస్తున్న, ఎస్సైకి ఈ అవార్డు రావడం చాలా సంతోషమని తెలిపారు. స్టేషన్ సిబ్బంది, ఎస్సైకి అభినందనలు తెలియజేశారు.

# ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

### స్త్రీశక్తి పథకం ఫ్రీ ఆర్టీసీ బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే కందుల



పొదిలి, మేజర్‌న్యూస్: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక ఆర్టీసీ డిపోలో శ్రీ శక్తి పథకం ఫ్రీ ఆర్టీసీ బస్సు లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాల హామీల్లో భాగంగా మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం ఏర్పాటు చేసింది అన్నారు. ఈ పథకం ద్వారా మహిళలు గుర్తింపు కార్డులు చూపించి రాష్ట్ర మొత్తం ఉచితంగా ప్రయాణించవచ్చన్నారు. ఈ పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నిటి ని నెరవేర్చిందన్నారు. ఆ ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి దక్కుతుందన్నారు. అనంతరం శ్రీ శక్తి పథకం కింద మహిళల ఏర్పాటు చేసిన ఫ్రీ ఆర్టీసీ బస్సులో ఆయన మహిళతో కలిసి కొద్దిదూరం ప్రయాణించారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ శంకర్రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ సయ్యద్ ఇమామ్ సాహెబ్, ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ స్వర్ణ గీత, మాజీ జెడ్పిటిసి కాటూరి పెదబాబు, మాజీ సర్పంచ్ కాటూరి చిన్నబాబు, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి ఎలమంద, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, పట్టణ కన్వీనర్ ముల్లా ఖుద్దూస్,జిల్లా కార్యదర్శి ఎర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, జిల్లా బిజెపి అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి, చినారికట్ల సొసైటీ అధ్యక్షులు సానికొమ్ము వెంకటే శ్వరరెడ్డి, శివాలయం చైర్మన్ ఒగ్గు వెంకట రామయ్య, మాజీ శివాలయం చైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ బాషా, ఉద్యోగ సంఘం నాయకులు మల్లా షరీఫా, మండల యువ నాయకుడు అంజిరెడ్డి,మహిళా నాయకులు సోమిశెట్టి శ్రీదేవి, షేక్ షహనాజ్ బేగం, షేక్ మెహరున్నిసాబేగం, సీనియర్ నాయకులు కల్లూరి సోమయ్య, తానికొండ వెంకటరావు,ముని శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి నాయకులను సన్మానించిన బడే నాయబ్ రసూల్



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కోవిలంపాడు గ్రామానికి చెందిన మండల టిడిపి సీనియర్ నాయకులు, పంచాయతీ ప్రముఖులు షేక్ బడేనాయబ్ రసూల్(చంద్రాపూర్,మహారాష్ట్ర) పలువురు టిడిపి నాయకులకు ఆత్మీయ అభినందనలు తెలిపి ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ఇటీవల అనంతపురం శ్రీకృష్ణదేవరాయలు విశ్వ విద్యాలయం న్యాయవిభాగంలో డాక్టరేట్ సాధించిన మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మన బోయిన వెంగయ్య, మండల సొసైటీ అధ్యక్షుడుగా నియమితులైన చెరుకుపల్లె వెంకటరెడ్డి, మండల టిడిపి నాయకులు బొబ్బూరి రమేష్‌లకు బడేనాయబ్ రసూల్ అభినందనలు తెలిపి జ్ఞాపికలను అందజేసి ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా వెంగయ్య,పలువురు మాట్లాడుతూ తెలుగుదేశం ఆవిర్భావం నుండి కోవిలంపాడు పంచాయతీలో టిడిపి అభివృద్ధికి కృషిచేసిన బడేనాయబ్ రసూల్ కుటుంబం ప్రతిఎన్నికల్లో పార్టీకి నాయకత్వానికి అండగా ఉంటూ సమాజసేవ ప్రజాసేవ లక్ష్యంగా పంచాయతీ అన్నివర్గాల ప్రజల అభిమానం పొందుతున్న బడేనాయబ్ రసూల్ కృషిని అభినందిస్తున్నట్లు అన్నారు. ఈకార్యక్రమంలో మండల టిడిపి నాయకులు,కోవిలంపాడు ప్రముఖులు, పంచాయతీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నియంత్రణకు వ్యాపారులు సహకరించాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలో ప్లాస్టిక్ నిషేధానికి వ్యాపారులు సహకరించాలని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. ప్లాస్టిక్ వినియోగంపై దుకాణాదారులతో మునిసిపల్ కమీషనర్ పిల్లి కృష్ణమోహన్ రెడ్డి అధ్యక్షతన అమరావతి గ్రౌండ్స్‌లో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దుకాణ దారులు నుంచి సలహాలు తీసుకుని స్వచ్ఛ కనిగిరిగా మార్చేందుకు కృషి చేద్దామన్నారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చూపించాలని దుకాణ దారులు కోరారు. ప్లాస్టిక్ కవర్ల స్థానంలో గుడ్డ సంచులను వినియోగించాలన్నారు. ఇందుకు ప్రజలు కూడా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దుకాణ దారులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ ఫలాలు లబ్ధిదారులకు అందాలి: సిడిపిఓ



కనిగిరి, మేజర్‌న్యూస్: 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కనిగిరి ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపిఓ పి.లావణ్య జెండా ఆవిష్కరణ చేశారు. సిడిపిఓ మాట్లాడుతూ ఎంతో మంది స్వాతంత్ర సమరయోధుల పోరాట ఫలితంగా స్వాతంత్రం సాధించుకున్నామని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా ప్రవర్తించాలని, అర్హులైన లబ్ధిదారులకు పౌష్టికాహార సేవలు అందేలా చూడాలని సూచించారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు పద్మజ, జరీనా, పార్వతి, మల్లేశ్వరి, ధనలక్ష్మి, సుమతి, సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్‌కు ఘన సత్కారం



పామూరు, మేజర్‌న్యూస్: కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా యారవ రమా శ్రీనివాసులు శుక్రవారం ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా పామూరు మండల టిడిపి అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు నేతృత్వంలో ఘన సత్కారం నిర్వహించారు. టిడిపి నాయకులు అదుసుమల్లి ప్రభాకర్, కొండిశెట్టి రమణయ్య, యస్.డి. అమీర్ బాబు, మన్నం రమణయ్య, మార్నేని రామకృష్ణ, షేక్ హాజీగౌస్, బద్ధిపూడి మార్కు, పత్తుమస్తాన్, యస్.కె. సుభాని పాల్గొన్నారు.

## ఏఎంసి చైర్మన్ యారవకు అభినందనలు



సి.ఎస్.పురం, మేజర్ న్యూస్: కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మనుగా బాధ్యతలు స్వీకరించిన యారవ రమాదేవి శ్రీనివాస్ దంపతులను మండల కేంద్రమైన సిఎస్ పురం పట్టణానికి చెందిన టిడిపి యువనేత మన్నేపల్లి కార్తీక్ నాయుడు కలిసి అభినందలు తెలిపారు. శుక్రవారం కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో కలిసి సన్మానించి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏయంసి చైర్మన్ యారవ రమా,శ్రీనివాస్, మన్నేపల్లి కార్తీక్, యం.రవికుమార్, పలువురు అభిమానులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం మహిళా పక్షపాత ప్రభుత్వం

## ఉచిత బస్సు ప్రయాణం స్త్రీ శక్తి పథకం ప్రారంభించిన ఎమ్మెల్యే ఇంటూరి



కందుకూరు మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలోని కూటమి ప్రభుత్వం మహిళ పక్షపాతి ప్రభుత్వం అని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. కందుకూరు పట్టణంలోని ఆర్టీసీ డిపో నందు శుక్రవారం సాయంత్రం కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు స్త్రీ శక్తి పథకం పేరుతో మహిళలకు ఉచిత బస్సు పథకమును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మొన్న దీపం నిన్న తల్లికి వందనం నేడు స్త్రీ శక్తి పథకాన్ని ప్రవేశపెట్టి మహిళలకు ఒక అన్నగా ఇంటికి పెద్ద కొడుకుగా అండగా నిలుస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ముందుగా కందుకూరు నియోజకవర్గం మహిళలు అందరి తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలిపారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు పరిపాలన నుంచి ఈనాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వరకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడు మహిళ పక్షపాతిగా మహిళ అండగా తెలుగుదేశం పార్టీ నిలిచిందని తెలిపారు. నేటి నుంచి మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణానికి శ్రీకారం చుడుతున్నామని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుని పాలన సాగిస్తుంద న్నారు. రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్న ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్ స్తున్నామన్నారు. ప్రతి నియోజకవర్గంలో టైలరింగ్ శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేసి మహిళలను ఆర్థికంగా వెనుకబడిన మహిళలందరికీ ఉచితంగా టైలరింగ్ శిక్షణ ఇచ్చి మహిళలకు ఉచిత కుట్టుమిషన్ అందజేస్తున్నామన్నారు. నాడు యువ నాయకులు రాష్ట్ర మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం ముందుకు వెళు తుందని ఎమ్మెల్యే తెలిపారు. పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ అల్ట్రా ఎక్స్‌ప్రెస్ వంటి ఐదు బస్సుల్లో మహిళలకు ఎక్కడికైనా ప్రయాణం చేయవచ్చు అన్నారు. ప్రయాణ సమయంలో ఏదైనా ఒక ప్రభుత్వ గుర్తింపు కార్డు తప్పనిసరిగా వెంట తీసుకుని వెళ్లాలని ఎమ్మెల్యే తెలియజేశారు. అనంతరం కందుకూరు ఆర్టీసీ డిపో నుండి మోపాడు గ్రామం వరకు ప్రయాణికులతో కలిసి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు ప్రయాణం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ ఆర్ శ్రీనివాసులు, కందుకూరు పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుసారెడ్డి కృష్ణారెడ్డి, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగిర్ల నాగరాజు, లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు పూరి మెట్ల గురునాథం, వలేటివారి పాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం పాల్గొన్నారు.

## చిలుకూరుపాడు విద్యార్థికి నగదు పారితోషికం బహుకరణ



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చిలుకూరుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు 50 వేల రూపాయలు నగదు పారితోషికాని చెంచురామయ్య వారి సోదరులు కే.వెంకటేశ్వర్లు నగుదును పంపిణీ కార్యక్రమం శుక్రవారం ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి.అనురాధకు ఆధ్వర్యంలో ఆ విద్యార్థికి అందజేశారు అంతేకాక మాతంగి రాజరత్నం జ్ఞాపకార్థం వారి కుమారులు బాబు పదివేలు 116 10వ తరగతి పాస్ అయిన విద్యార్థులకు అందించడం జరిగిందన్నారు విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు నలదల సురేంద్రబాబు ఆర్థికంగా వెనుకబడిన 10వ తరగతి విద్యార్థికి 2,000 కూడా అందించడం జరిగినట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తెలిపారు. కెనడా బ్యాంక్ మేనేజర్ గుంటూరు వెంకట్రావు, విద్యార్థులకు అకౌంట్ నగదు జమ చేసి పాస్ బుక్కులను ఇవ్వడం జరిగిందన్నారు, క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమ తులు కూడా అందించడం జరిగిందన్నారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోటే శ్వరమ్మ, ఉపసర్పంచ్ రామారావు, కొత్తపల్లి జాలయ్య, నల్లదల సుబ్బారావు, నలదల సురేంద్రబాబు, ఆరికట్ల రమణయ్య, నలదల కృష్ణారావు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థికి ఆర్థిక సాయం



జరుగుమల్లి, మేజర్ న్యూస్: మండల పరిధిలోని కే.బిట్రగుంట గ్రామంలో కేజీబీవీ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న మేడి కొండల ఐశ్వర్య అనే విద్యార్థి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి ఎంపికైనట్టు మండల విద్యా శాఖ అధికారి బి.నాగేంద్రవదన్ తెలిపారు. మన పాఠశాల విద్యార్థిని జపాన్ వెళ్తున్న సమయం మన మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఆ విద్యార్థికి ఎంఈఓ రూ.10వేలు, రూ.5వేలు బి.వేణుగోపాల్‌రావు, రూ.15000లు ఎం.మాధవ రావు 5000, లక్ష్మీనారాయణ 3000, బ్రహ్మయ్య 2000, మిగిలిన ఉపాధ్యాయులు రూ.1000లు చొప్పున 11మంది మండల ఉపాధ్యాయులు మొత్తం కలిపి 50 వేల రూపాయలు జపాన్‌కి వెళ్తున్న ఐశ్వర్యకు హార్థిక సహాయం మండల విద్యాశాఖ తరపున నుంచి ప్రోత్సాహం కింద నగదును అందించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఈ విద్యార్థికి సహకరించిన ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా మండల విద్యాశాఖ అధికారి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ సపోర్ట్ ని పుష్కరించుకుని జపాన్ నుండి తిరిగి వచ్చిన తరువాత మండల స్థాయిలో ఆ విద్యార్థి అనుభవాలను మన్నంలోని అన్ని పాఠశాలకు స్ఫూర్తిగా తెలియపరుస్తామని మండల విద్యాశాఖ అధికారి భక్తుల నాగేంద్రవదన్ శుక్రవారం విలేకరులకు తెలిపారు.

## విద్యార్థుల ప్రతిభకు నగదు బహుమతులు



పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని వీరభద్రాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రధానోపాధ్యాయులు బి.సుధాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథులుగా సర్పంచ్ పువ్వాడి జయమ్మ పాల్గొన్నారు.గతేడాది 10వ తరగతిలో ప్రతిభ కనబరిచిన గుర్రం విష్ణుప్రియకు రూ.14,000, చెప్పల్లి చిన్న తిరుపతయ్యకు రూ.11,000, చెప్పల్లి పెద్ద తిరుపతయ్యకు రూ.10,000, సిహెచ్. భరత్‌కు రూ.10,000 లు అందజేశారు. పాఠశాలకు సైన్స్ మాగజైన్ కోసం రూ.1,000 మంజూరు చేశారు. ఉల్లాల్ ట్రస్ట్ (హైదరాబాద్) తరపున మరో పదిమందికి ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల చొప్పున చెక్కులు, సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఇంగ్లీషు ఉపాధ్యాయులు ఎన్.జనార్దన్‌రావు, ఎం.మధుసూ దన్‌రావు, ఎస్‌కే భాషా తమ సబ్జెక్టుల్లో టాప్ మార్కులు సాధించిన వారికి రూ.3,500 బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పువ్వాడి రామారావు, గొడుగులూరి కిరణ్, అభిని, మన్నే చంద్రశేఖర్, కొంపల్లి రాజేంద్ర, ధనెంకుల వెంకటరామయ్య, గంగాధర్ రెడ్డి, ఏవి సుబ్బరాజు, టీ.రమేష్, జీవీకే ప్రసాద్, పూనాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పోలేరమ్మ ఆలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతం



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కామేపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న పోలేరమ్మ దేవస్థానం ఆలయంలో శుక్రవారం శ్రావణ మాసం సందర్భంగా సామూహిక వరలక్ష్మీ వ్రతం వేడుకలు ఆలయ ఈవో వై బైరాగి చౌదరి ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా ఉదయం 8 గంటలకు పంచామృత అభిషేకాలు 10 గంటలకు వరలక్ష్మి వ్రత పూజ 11:30కు అమ్మవారి పల్లకి సేవ 12 గంటలకు అమ్మవారికి నివేదన అనంతరం వచ్చిన భక్తులందరికీ తీర్థప్రసాదాలు స్వీకరించినట్టు ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

## ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### ఎమ్మెల్యే ఇంటూరి చేతులమీదుగా జెండా ఆవిష్కరణ



కందుకూరు మేజర్‌న్యూస్: కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శుక్రవారం ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కళాశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. విద్యార్థులు, సిబ్బంది, ప్రాంతీయ ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు కళాశాల ఎన్సిసి విద్యార్థులు పరేడ్‌తో గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ, స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల త్యాగాల ను ఎప్పటికీ మరువరాదని, వారి ఆశయాలను సాధించే దిశగా ప్రతి విద్యార్థి కృషి చేయాలని సూచించారు. ఆయన లక్ష్యాన్ని కొనసాగిస్తూ సంస్థను విజయ వంతంగా నడుపుతున్న డాక్టర్ కంచర్ల విజయ్ శ్రీనివాస్ ను అభినందించారు. కళాశాల చైర్మన్ డాక్టర్ విజయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ, స్వాతంత్ర్య దినోత్సవం వంటి జాతీయ పండుగలు విద్యార్థుల్లో దేశభక్తిని నింపుతాయని, ఈ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేసి కార్యక్రమాన్ని మరింత గౌరవవంతం చేసిన ఎమ్మెల్యే నాగేశ్వరరావు కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల కోసం కళాశాలలో ఆధునిక లాబ్‌లు, అనుభవజ్ఞులైన అధ్యాపకులు, సృజనాత్మక వాతావరణం అందుబాటులో ఉంచుతున్నామని, భవిష్యత్తులో కూడా ఈ సౌకర్యాలను మరింత విస్తరించేందుకు కృషి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ చదలవాడ రవికుమార్ పాల్గొన్నారు

## మహిళా సాధికారత కూటమి ప్రభుత్వ లక్ష్యం

### స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి



కనిగిరి, మేజర్‌న్యూస్: మహిళా సాధికారత కొరకు సూపర్ సిక్స్‌లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు, బాలికలకు, ట్రాన్స్ జండర్‌లకు ఆర్‌టిసి బస్సులో ఉచిత ప్రయాణం కల్పించడం జరిగిందని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. స్త్రీశక్తి మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని కనిగిరి డిపో నందు శుక్రవారం శాసన సభ్యులు డాక్టర్ ఉగ్ర నరసింహ రెడ్డి ప్రారంభించారు. ఈ పథకం ద్వారా ఏపీ వ్యాప్తంగా ఉన్న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందని ఎంఎల్ఎ అన్నారు. కనిగిరి డిపో నుండి విజయవాడకు బయలుదేరిన బస్సులో ఎమ్మెల్యే ప్రయా ణిస్తూ ఈ పథకాన్ని ప్రారంభించారు. వీరంతా పామూరు బస్టాండ్ వరకూ బస్సులో ప్రయాణించారు. పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు బస్సుల్లో అలాగే సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లోనూ మహిళలు ఉచిత ప్రయాణం చేయవచ్చునని తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన ఆధార్, రేషన్ కార్డు, ఓటర్ ఐడీలలో ఏదో ఒకటి చూపించి కండక్టర్ జారీ చేసే జీరో ఫేర్ టికెట్‌తో మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చునని డిపో మేనేజర్ మహ మ్మద్ సయనా బేగం అన్నారు .కనిగిరి డిపో పరిధిలో ఉన్న 23 ఎక్స్‌ప్రెస్ బస్సు లలో కనిగిరి నుండి పొదిలి, ఒంగోలు మీదగా విజయవాడ ప్రయాణించవచ్చు నని అలాగే 31 పల్లె వెలుగు బస్సులలో కందుకూరు, సి యస్ పురం, కంభం, వెదుళ్ల చెరువు, పులికుంట్ల, పామూరు గుడిపాటిపల్లి, ఇర్లపాడు, గుడిపాడు కొత్తపాలెం, కృష్ణ పురం రుట్లలోప్రయాణించవచ్చునని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా రవాణా శాఖ సిబ్బంది, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.



# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర



కనిగిరి, మేజర్‌న్యూస్: 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ప్రభుత్వ కార్యాలయాలు,ప్రభుత్వ,ప్రయివేటు పాఠశాలలు, కళాశాలల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అమరావతి గ్రౌండ్, ఆర్డీఓ కార్యాలయం, సీఐ కార్యాలయం, ప్రభుత్వాసుపత్రి, ఎంపిడిఓ కార్యాలయాల్లో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ ఎంతోమంది మేధావులు, మహనీయుల ప్రాణ త్యాగమే ఈ స్వతంత్ర దినోత్సవ వేడుకలన్నారు.ఆ మహానీయుల ఆశయాలు నెరవేర్చినప్పుడే మన దేశానికి నిజమైన స్వతంత్రం వచ్చినట్లు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఒ కేశవర్ధన్ రెడ్డి, డిఎస్పీ సాయి ఈశ్వర్ యస్వంత్ ,వైద్యశాల సూపరిండెంట్ వెంకట సుబ్బయ్య, తహశీల్దార్ రవి శంకర్, ఎస్సై శ్రీరామ్, టీడీపి నాయకులు తమ్మనేని శ్రీనివాసులు రెడ్డి, షేక్ ఫిరోజ్, రాచమళ్ళ శ్రీనివాసులు రెడ్డి, తమ్మనేని వెంకటరెడ్డి, గాయం తిరుపతిరెడ్డి, నంబుల వెంకటేశ్వర్లు, పిచ్చాల శ్రీనివాసులు రెడ్డి, షేక్ అహ్మద్, కె.సత్యాలు, కె.మారుతీ కుమార్, కె.నాగప్రసాద్, కె.సురేష్, తిరుపాలు తదితరులు ఉన్నారు.



# కిడ్నాప్‌నకు గురైన బాలిక సురక్షితం

## రెండు గంటల్లోనే కిడ్నాపర్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు

### జిల్లా ఎస్పీ దామోదర్ సమక్షంలో తల్లిదండ్రులకు బాలిక అప్పగింత

చీమకుర్తి, మేజర్‌న్యూస్: స్కూల్లో చదువుతున్న బాలిక కిడ్నాప్ కు గురి అయింది. కిడ్నాప్ అయిన బాలిక తండ్రికి కిడ్నాపర్ కు మధ్య ఉన్న ఆర్థిక లావాదేవీలే కిడ్నాప్ జరిగింది. బాలిక కిడ్నాప్ అయింది అన్న విషయాన్ని పోలీసులకు సమాచారం ఇవ్వడంతో కిడ్నాపర్‌ను గంట వ్యవధిలోనే పోలీసులు పట్టుకోవడం జరిగినట్లు సమాచారం. పోలీసులు తెలిపిన వివరాలు చీమకుర్తిలోని విద్యా నికేతన్ హై స్కూల్లో 8వ తరగతి చదువుతున్న కుంచాల మేఘన బాలిక కిడ్నాప్ గురి అయింది.. ఆ తర్వాత కిడ్నాపర్ బాలిక తండ్రికి ఫోన్ చేయించాడు వెంటనే బాలిక తల్లిదండ్రులు చీమకుర్తి పోలీసులను ఆశ్రయించారు. కిడ్నాప్ గురైన బాలికను కిడ్నాపర్ తిరుపతి వైపు తీసుకెళ్లడంతో పోలీసులు కిడ్నాపర్ ఈశ్వర్ రెడ్డిని కావలి వద్ద అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. కిడ్నాప్ జరిగిన గంటల వ్యవధిలోనే కిడ్నాప్ మిస్టరీని ఛేదించడంతో జిల్లా ఎస్పీ ఆర్ దామోదర్, ఒంగోలు డిఎస్పి శ్రీనివాసరావులు చీమకుర్తి సీఐ ఎం సుబ్బారావు, ఎస్ఐ కృష్ణయ్య, పోలీసులను అభినందించి, ప్రశంసించారు.

# ఆవులమందకు ఉత్తమ సేవా పురస్కారం

## మంత్రి డోలా చేతులమీదుగా పురస్కారం అందుకున్న సర్పంచ్ కావేరి సూర్య




ఒంగోలు ప్రతినిధి : అభివృద్ధి ప్రతిభను గుర్తిస్తూ కురిచేడు మండలానికి గర్వకారణమైన ఆవులమంద పంచాయతీకి ఉత్తమ సేవ పురస్కారం లభించింది. శుక్రవారం జిల్లాకేంద్రంలోని పేరేడ్ గ్రౌండ్లో జరిగిన 79వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల్లో మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి చేతుల మీదుగా పంచాయతీ సర్పంచ్ సిహెచ్ కావేరి ఈ అవార్డును స్వీకరించారు. శుభ్రత, పచ్చదనం, సంక్షేమంలో ఆవులమంద పంచాయతీ సాధించిన ప్రతిభ జిల్లావ్యాప్తంగా ఆదర్శంగా నిలిచిందని అధికారులు ప్రశంసించారు.

# శ్రీ చైతన్యలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

కందుకూరు మేజర్‌న్యూస్: 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శ్రీ చైతన్య హైస్కూలు, కోటారెడ్డి నగర్, కందుకూరు నందు ఘనంగా జరిగాయి. ప్రిన్సిపల్ బి.సురేష్ జండా వందన సమర్పణ కార్యక్రమము చేశారు. అనంతరం దేశ భక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఉపన్యాసాలు, పోటీలలో గెలుపొందిన వారికి బహుమతి ప్రధానోత్సవము జరిగింది. ఈ కార్యక్రమములో ప్రి ప్రైమరీ, ప్రైమరీ, హైస్కూలు టీచర్లు మరియు నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ డీన్ జి బ్రహ్మయ్య, సి.బ్యాచ్ ఇంచార్జి శివయ్య పాల్గొన్నారు.




# రాజ్యాంగంపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలి



ఒంగోలు, మేజర్‌న్యూస్ :భారత రాజ్యాంగంపై ప్రతి ఒక్కరూ కనీస అవగాహన కలిగి ఉండాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆచార్య రంగ భవన్లో శుక్రవారం ప్రకాశం జిల్లా అభివృద్ధి వేదిక, ఓపిడిఆర్, ప్రజా సంఘాలు, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం కనీస అవగాహన అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ప్రకాశం జిల్లా అభివృద్ధి వేదిక అధ్యక్షులు, సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జాతీయ సమాచార హక్కుల కమిషన్ మాజీ కమిషనర్ మాడభూషి శ్రీధరాచార్యులు ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో నేటికీ చాలామందికి భారత రాజ్యాంగంపై కనీస అవగాహన లేదన్నారు. వీరిలో గణతంత్రం అన్న, స్వాతంత్రం అన్న చాలామందికి తెలియదన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశ ప్రజల అందరికీ సమాన హక్కులు దక్కేలా, స్వేచ్ఛ, స్వాతంత్రం దక్కేలా రాజ్యాంగంలో పొందుపరిచారు అన్నారు. అయితే అధికారంలోకి వచ్చిన పాలకులు తమ ఇష్టానుసారం సవరణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. సదస్సుకు అధ్యక్షత వహించిన చుండూరి రంగారావు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని సక్రమంగా అమలు చేయించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని పేర్కొన్నారు. వకృత్వ పోటీ విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఓపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావలి సుధాకర్‌రావు, ప్రగతిశీల ప్రజాస్వామ్య మేధావుల వేదిక నాయకులు, సీనియర్ అడ్వకేట్ పంగులూరి గోవిందయ్య, ఆచార్య రంగ కిసాన్ సంస్థ ప్రధాన కార్యదర్శి చుంచు శేషయ్య, పేలప్రోలు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పేలప్రోలు రామకృష్ణ పరమహంస, తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోలవరపు వెంకటరామయ్య, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కే వీరారెడ్డి, పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు ఎల్ రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# దేశ అభివృద్ధికి 'మేకిన్ ఇండియా' నినాదమే మార్గం

## జెడ్పీ పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో డాక్టర్ చాపల వంశీకృష్ణ దంపతులు



కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : జిల్లా పరిషత్‌దేశ అభివృద్ధికి 'మేకిన్ ఇండియా' నినాదమే మార్గమని శ్రీరామ్ హాస్పటిల్ అధినేత డా. చాపల వంశీకృష్ణ పిలుపునిచ్చారు. జెడ్పీ పాఠశాలలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో డాక్టర్ చాపల వంశీకృష్ణ దంపతులు పాల్గొని మాట్లాడుతూ 200 సంవత్సరాల బ్రిటిష్ వలసవాదం నుండి విముక్తి పొంది, ఎంతోమంది ప్రజలు, నాయకులు పోరాడి ప్రాణ త్యాగం చేయడం వలన మనకి స్వాతంత్ర్యం లభించింది అని తెలియజేశారు. పోలీస్ స్టేషన్ నందు రంగయ్య ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీడీవో శ్రీకృష్ణ తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ కే శాంతి సచివాలయం నందు కొత్తపట్నం గ్రామ సర్పంచి మాట్లాడి శ్రావణితో పాటు మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగరేశారు. ఈతముక్కల జడ్పీహెచ్ఎస్ స్కూల్ నందు ఎంఈఓ పద్మావతి హాజరయ్యారు. అన్ని రంగాలలో అసాధారణ పురోగతితో భారతదేశం స్వావలంబన దేశంగా మారే మార్గంలో ఉంది గొప్ప విశ్వాసంతో ముందుకు సాగుతోంది. శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రసూతి స్త్రీ వ్యాధి వైద్య నిపుణులు డా. చాపల శాంత కుమారి మాట్లాడుతూ దేశ అభివృద్ధికి 'మేక్ ఇన్ ఇండియా' నినాదాన్ని మనమందరం ఆచరణలో పెట్టా లన్నారు. డాక్టర్ చాపల వంశీ కృష్ణ తమ గ్రామం కొత్తపట్నంలో విద్యార్థులను ప్రోత్సహించే దిశగా ఆరో తరగతి నుండి పదవ తరగతి వరకు ప్రతి తరగతిలో మొదటి ర్యాంక్ సాధించిన విద్యార్థులకు 'ఉత్తమ ప్రతిభ, 'ఉత్తమ విద్యార్థి అవార్డు'లను బహూకరించి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్, హైస్కూల్ చైర్మన్ వంశీకృష్ణ, పాఠశాల పూర్వ విద్యార్థి పిన్ని బంగారయ్య, గ్రామస్తులు, దాతలు ఉపాధ్యాయ ,ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.

# ప్రశంసాపత్రాలు అందుకున్న అధికారులు







కనిగిరి, మేజర్‌న్యూస్: 79వ స్వాతంత్ర్య దినోత్సవం సంధర్భంగా ఒంగోలు పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో తమ శాఖలలో అంకిత భావంతో విధులు సంక్రమంగా నిర్వహిస్తున్న పలువురు అధికారులు సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా బాల వీరాంజ నేయస్వామి, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ చేతుల మీదుగా శుక్రవారం ప్రసంశాపత్రాలు అందుకున్నారు. ప్రశంసా పత్రాలు అందుకున్న వారిలో ఉత్తమ సీఐగా కనిగిరి సీఐ షేక్ ఖాజావలి, ఉత్తమ ఈఓగా కనిగిరి గ్రూపు దేవస్థానములు ఈఓ గిరిరాజు నరసింహ బాబు, ఉత్తమ సిసిగా కనిగిరి ఆర్డీఓ సిసి రజనీ బాబు ఉన్నారు. ప్రశంసా పత్రాలు అందుకున్న వారిని ఆర్డీఒ కేశవర్ధన్ రెడ్డి ,డిఎస్పీ సాయి ఈశ్వర్ యస్వంత్, ప్రజా ప్రతినిధులు, అధికారులు అభినందించారు.





# ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వం ధ్యేయం

## స్త్రీ శక్తి పథకం ఫ్రీ ఆర్టీసీ బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే కందుల

పొదిలి, మేజర్‌న్యూస్: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక ఆర్టీసీ డిపోలో స్త్రీ శక్తి పథకం ఫ్రీ ఆర్టీసీ బస్సు లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాల హామీల్లో భాగంగా మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం ఏర్పాటు చేసింది అన్నారు. ఈ పథకం ద్వారా మహిళలు గుర్తింపు కార్డులు చూపించి రాష్ట్ర మొత్తం ఉచితంగా ప్రయాణించవచ్చన్నారు. ఈ పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నిటి ని నెరవేర్చిందన్నారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ శంకర్రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ సయ్యద్ ఇమామ్ సాహెబ్, ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ స్వర్ణ గీత, మాజీ జెడ్పిటిసి కాటూరి పెదబాబు, మాజీ సర్పంచ్ కాటూరి చిన్నబాబు, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి ఎలమంద, జిల్లా మైనార్టీసెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, పట్టణ కన్వీనర్ ముల్లా ఖుద్దూస్,జిల్లా కార్యదర్శి ఎర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, జిల్లా బిజెపి అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి, చినారికట్ల సొసైటీ అధ్యక్షులు సానికొమ్ము వెంకటేశ్వర రెడ్డి, రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి ఎస్ఎం భాష, శివాలయం చైర్మన్ ఒగ్గు వెంకట రామయ్య, మాజీ శివాలయం చైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు,టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ బాషా, ఉద్యోగ సంఘం నాయకులు మల్లా షరీఫా, మండల యువ నాయకుడు అంజిరెడ్డి,మహిళా నాయకులు సోమిశెట్టి శ్రీదేవి, షేక్ షహనాజ్ బేగం, షేక్ మెహరున్నిసాబేగం, సీనియర్ నాయకులు కల్లూరి సోమయ్య, తానికొండ వెంకటరావు, ముని శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్నేషనల్ స్టార్ అవార్డు పురస్కారం, గోల్డ్ మెడల్ అందుకున్న డాక్టర్ మద్దాళి



చీమకుర్తి, మేజర్‌న్యూస్: డాక్టర్ మద్దాళి మాధవరావు కు సామాజిక ఆధ్యాత్మిక సేవా రంగాలలో ఇంటర్నేషనల్ స్టార్ అవార్డు పురస్కారం లభించింది. ఈ మేరకు మహారాష్ట్రకు చెందిన రాతి వెల్నెస్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మాన్సీ బాజ్పాయ్ మెయిల్ ద్వారా సమాచారం సర్టిఫికేట్ పంపడం జరిగింది. ప్రకాశంజిల్లా చీమకుర్తికి చెందిన డాక్టర్ మద్దాళి మాధవరావు సామాజిక ఆధ్యాత్మిక సేవా రంగాలలో తనకంటూ ఒక ప్రత్యేకమైన విభిన్న శైలిని ఏర్పరచుకుని సమాజ పరంగా కృషి చేస్తున్నారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా అరుదైన గౌరవాన్ని డాక్టర్ మద్దాలి మాధవరావు అందుకోవటం జరిగింది. మన సంస్కృతి సాంప్రదాయాలను గౌరవిస్తూ ఇతరులకు మార్గదర్శకంగా ఉంటూ తనకంటూ ఒక ప్రత్యేకమైన శైలిని ఏర్పరచుకున్న డాక్టర్ మద్దాలి మాధవరావు ఆదర్శమని చెప్పవచ్చు ఇంటర్నేషనల్ స్టార్ అవార్డు మరియు గోల్డ్ మేడల్ పురస్కారాన్ని డాక్టర్ రాజ్‌విమల్ చేతుల మీదుగా అందుకోవటం జరిగింది. ఈ పురస్కారం తనకు రావడం చాలా సంతోషంగా ఉందని ఈ మేరకు వెల్నెస్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మన్సీ బాజ్ పైయ్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్సిఈఎస్ ఫౌండేషన్ నిర్వాహకులు బుచ్చే స్వర్, శర్మ శ్రీ స్రవంతి జూనియర్ కాలేజ్ డైరెక్టర్ స్రవంతి ప్రముఖసామాజికవేత్త మారెళ్ల సుబ్బారావు, సామాజికవేత్త సుజాత, ప్రముఖ సినీనటులు మస్తాన్‌రావు, సామాజిక వేత్త శ్రీదేవి డాక్టర్ కొలకలూరి రవిబాబు మన్నే శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఈ ఊరు- ఈ దేశం నాది అనే భావన అందరిలో కలగాలి



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ డా.సావిత్రి మాట్లాడుతూ ఎందరో వీరుల త్యాగాల ఫలితం నేటి మన స్వేచ్ఛకు మూలధనం మన నేటి స్వేచ్ఛకు కారణమైన స్వాతంత్ర్య సమరయోధులను జీవిత చరిత్రను తెలుసుకొని నవభారత నిర్మాణానికి విద్యార్థులు యువకులు సంకల్పం చేయాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకకు ముఖ్యఅతిథిగా హాజరైన మైనార్టీ జిల్లాఉపాధ్యక్షులు ఎస్కే మాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈ ఊరు నాది ఈ దేశం నాది మనమంతా భారతీయులైన భావన అందరిలో కలగాలని కోరారు. వివిధ రకాల క్రీడల పోటీలలో విజేతలైనటువంటి విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెచ్చ హరి గోపాల్, డిగ్రీ కళాశాల అధ్యాపకులు డాక్టర్ కే.విజయబాబు, డాక్టర్ జోన ఫిలిఫ్, రమేష్, జైసింహ, అతిథి అధ్యాపకులు నాన్ టీచింగ్ స్టాఫ్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్తమ పోలీస్ అవార్డు అందుకున్న ఎస్ఐ వి.మహేష్



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: 79వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా ఎస్పీ దామోదర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. విధి నిర్వహణలో అంకితభావంతో విధులు నిర్వహించి అవార్డు అందుకున్న ఎస్సై వి.మహేష్‌ను పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు, సహచర ఉద్యోగులు, స్థానికులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# అనాధ వృద్ధాశ్రమానికి నిత్యావసర సరుకులు

చీమకుర్తి, మేజర్‌న్యూస్: స్వర్గీయ కార్యంపుడి దినకర్ 8 వ వర్ధంతి సందర్భంగా వీరి జ్ఞాపకార్థం వీరి ధర్మపత్ని శ్రీమతి లక్ష్మీ తిరుపతమ్మ కుమారుడు ఇషాంత్ మరియు దినకర్ అత్తమామలు వీర రాఘవమ్మ జయరాం దినకర్ వర్ధంతి సందర్భంగా చీమకుర్తిలోని ఖాదర్ భాష అనాధ వృద్ధాశ్రమానికి 50 కేజీల బియ్యం రెండు నూనె డబ్బాలు సమర్పించారు జయరాం గారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం దినకర్ వర్ధంతికి ఈ ఆశ్రమానికి తనకు తోచిన సహాయం అందిస్తానని చెప్పి ఉన్నారు ఈ కార్యక్రమంలో ఖాదర్‌బాషా అనాధ వృద్ధాశ్రమం వ్యవస్థాపకులు ఖాదర్ బాషా చీమకుర్తి పద్మశాలి సంఘం అధ్యక్షులు చింత క్రింది అశోక్ కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, మద్దాలి మాధవరావు, రవి మేస్త్రి, తదితరులు పాల్గొన్నారు



## నూతన గృహప్రవేశంలో ఎమ్మెల్యే ముత్తుముల

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని పాండురంగారెడ్డి నగర్‌లో పోస్టల్ డిపార్ట్మెంట్ ఉద్యోగి సిద్ధారెడ్డి రంగస్వామిరెడ్డి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి దంపతులు ముఖ్య అతిథులుగా పూజా కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## ఎందరో త్యాగమూర్తుల కష్ట ఫలితమే నేటి స్వేచ్ఛా జీవితం: ఎంపిపి



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఎంపీపీ తాటికొండ శ్రీనివాస పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ దేశం పట్ల ప్రజల పట్ల గౌరవంతో మెలగాలని, అని ఆయన అన్నారు. త్రివర్ణ పతాకం ఎగరవేసి వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జడ్పీటీసీ మారం వెంకటరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మేడగం వెంకటేశ్వర రెడ్డి, వి.సుబ్బయ్య, సమర, పిన్నిక రమేష్ బాబు, రాచకొండ వెంకట్రావు, ఐ.శ్రీనివాస్ రెడ్డి, తాసిల్దార్ బివి రమణారావు, ఏంఈఓ జీ.సుబ్బయ్య, పోశం శ్రీకాంత్ రెడ్డి, జాస్తి గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో ఆదిమూలపు సురేష్

కొండేపి, మేజర్‌న్యూస్: నియోజకవర్గం కొండేపి మండలం అనకర్లపూడి గ్రామంలో శుక్రవారం జరిగిన దంతం వారి వివాహ మహోత్సవ కార్యక్రమంలో మాజీ మంత్రి, వైయస్ఆర్‌సీపీ పిఏసి సభ్యులు, కొండేపి నియోజకవర్గ ఇంఛార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్, ప్రకాశం జిల్లా పీడీసీసీ మాజీ బ్యాంక్ చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య పాల్గొన్ని నూతన వవరులు ఫిలిప్, దివ్యను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చిలుకూరి వారి దేవర ప్రతిష్ఠాపన పూజలు



పంగులూరు, మేజర్ న్యూస్: మండల కేంద్రం పంగులూరులో చిలుకూరి వారి వంశదేవర భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయం, విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం పూజలు ఘనంగా నిర్వహిస్తున్నారు. చిలుకూరి వారి దంపతులు పీటలపై కూర్చుని స్వామివారికి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. కలసపూజ, పలు హెూమాలు యజ్ఞాలు నిర్వహిస్తున్నారు. ఆదివారం ఆలయ ప్రారంభంతో పాటు శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి విగ్రహాలను ఘనంగా ప్రతిష్టాపన చేస్తున్నామని , ఈ కార్యక్రమానికి చిలుకూరి వారు, వారి ఆడపడుచులు, గ్రామస్తులు పాల్గొని అమ్మవారి కరుణాకటాక్షాలు పొందాలని ఆలయ కమిటీ బాధ్యులు చిలుకూరి వీరరాఘవయ్య, చిలుకూరి రామాంజనేయులు కోరారు.

## ఉత్తమ విఆర్ఓగా కిలారి సుబ్బారావు



పొదిలి, మేజర్‌న్యూస్: మండలంలోని ఏలూరు విఆర్ఓగా పనిచేస్తున్న కిలారి సుబ్బారావు ఉత్తమ అవార్డు అందుకున్నారు. 79వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఒంగోలు పెరేడ్ గ్రౌండ్లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలాబాల వీరాంజనేయ స్వామి చేతులమీదుగా ఉత్తమ అవార్డుతో పాటు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఉత్తమ విఆర్ఓగా అవార్డు అందుకున్న కిలారి సుబ్బారావును మండల ప్రజలు, రైతులు అభినందించారు.

## పర్చూరులో ఆర్టీసీ బస్సు - లారీ ఢీ

### డ్రైవర్‌కి గాయాలు ప్రయాణికులు సురక్షితం



పర్చూరు, మేజర్‌న్యూస్: పర్చూరు మండలం తిమ్మరాజువారి పాలెం సమీపంలో శుక్రవారం ఉదయం తీవ్ర రోడ్డు ప్రమాదం జరిగింది. చిలకలూరిపేట నుండి పర్చూరు వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సును, పర్చూరు నుండి పేట వైపు వెళ్తున్న లారీ వేగంగా వచ్చి ఢీకొట్టింది. దీంతో లారీ ముందు భాగం పూర్తిగా నుజ్జు నుజ్జు కాగా, డ్రైవర్ క్యాబిన్‌లో ఇరుక్కుపోయాడు. స్థానికులు వెంటనే స్పందించి పోలీసులకు సమాచారం అందించగా వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని డ్రైవర్‌ను బయటకు తీశారు. అనంతరం అతడిని అత్యవసరంగా సమీప ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న పలువురికి స్వల్ప గాయాలు అయ్యాయి. అదృష్టవశాత్తు పెద్ద ప్రాణ నష్టం తప్పింది. ఈ ఘటన కారణంగా ఆ ప్రాంతంలో కొంతసేపు ట్రాఫిక్ నిలిచిపోయింది. పోలీసులు వాహనాలను పక్కదారి మళ్లించి ట్రాఫిక్‌ను సవ్యంగా నిర్వహించారు. ప్రమాదానికి అధిక వేగమే కారణమని ప్రాథమిక సమాచారం తెలిసింది. కేసు నమోదు చేసిన పోలీసులు, లారీ డ్రైవింగ్ విధానం, వాహనాల సాంకేతిక లోపాలు తదితర అంశాలపై దర్యాప్తు చేస్తున్నారు. ఈ సంఘటనతో స్థానికులు రహదారి భద్రతపై ఆందోళన వ్యక్తం చేస్తూన్నారు. అయితే ఆ ప్రాంతంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో వేగనియంత్రణ చర్యలు, ప్రమాద హెచ్చరిక బోర్డులు ఆ ప్రాంతంలో ఏర్పాటుకు సంబంధించిన అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



బాపట్ల, మేజర్‌న్యూస్: 79వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా బాపట్ల పట్టణంలోని పటేల్ నగర్ 1 వ లైన్‌లో జనసేన పార్టీ కార్యాలయంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు, బాపట్ల నియోజకవర్గ జనసేన నాయకులు విన్నకోట సురేష్ జాతీయ జెండా ఎగరువేశారు. స్వతంత్ర పోరాటంలో ప్రాణాలర్పించిన ప్రతి ఒక్కరినే స్ఫూర్తిగా తీసుకొని ముందుకు నడవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి గుంటుపల్లి తులసి కుమారి, బాపట్ల మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కర్లపాలెం మండల అధ్యక్షుడు గొట్టిపాటి శ్రీకృష్ణ, విష్ణు మొలకల చంద్రమోహన్, కారుమూరి అంజనేష్, పసుపులేటి మహేష్, పడమటి ధర్మారావు గౌడ్, తిరుమలశెట్టి సాగర్, కామిశెట్టి సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తితో ముందుకు సాగాలి



పామూరు, మేజర్‌న్యూస్: ప్రతి విద్యార్థి స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తితో మెలగాలని మార్కొండాపురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చావా శ్రీనివాసులు సూచించారు. శుక్రవారం పాఠశాలలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా 2025 యస్ఎస్‌సి ఫలితాల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన కాకర్ల మహేశ్వరి, కాకర్ల శిరీషలకు ఇంగ్లీషు ఉపాధ్యాయిని మట్లె విజయ ప్రకటించిన రూ.5,000, రూ.4,000 నగదు బహుమతులను ఎస్ఎంసి చైర్మన్ కాకర్ల జనార్దన్ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో కె.లక్ష్మికుమారి, ఎం.తిరుపతిరాజు, బి.పిచ్చయ్య, కె.శ్రీను, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# స్త్రీ శక్తి - ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే




గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు అమలు చేసిన "స్త్రీ శక్తి - ఉచిత బస్సు" ప్రయాణాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. బస్టాండ్ ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మహిళలు భారీగా తరలివచ్చారు. ఉచిత బస్సు ప్రారంభోత్సవానికి ముందు సీఎం చంద్రబాబు చిత్రపటానికి మహిళలు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఆగస్టు 15 నుంచి ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో మహిళలందరికీ ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించేందుకు ఉచిత బస్సు ప్రయాణాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించారని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి అన్నారు. పల్లె వెలుగులు, అల్ట్రా పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సులలో రాష్ట్ర వ్యాప్తంగా తిరగవచ్చని నెలకు మహిళలకు 1000 నుంచి 2000 వరకు ఆదా అవుతుందని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి పేర్కొన్నారు. దీపం పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేయడం, మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణ డ్వాక్రా సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. మేలు చేసిన ప్రభుత్వాన్ని మర్చిపోరాదని ఈరోజు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలలో ఒకటైన ఉచిత బస్సు ప్రయాణం సూపర్ హిట్ పథకం అని అన్నారు. ఈ సందర్భంగా ఉచిత బస్సు ప్రారంభించిన అనంతరం మహిళతో పాటు బస్సులో ఎమ్మెల్యే ప్రయాణించారు.

ఈ కార్యక్రమంలో గిద్దలూరు జనసేన ఇన్చార్జ్ బెల్లంకొండ సాయిబాబు, నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, ఆర్టీసీ ఇన్చార్జ్ డిఎం షేక్ మౌనిక, మున్సిపల్ కమిషనర్ ఈవి రమణ, తహసీల్దార్ ఆంజనేయరెడ్డి, సొసైటీ బ్యాంకు చైర్మన్ దుత్తా బాల ఈశ్వరయ్య, పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేశా వలి, పట్టణ కౌన్సిలర్లు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలి: ఏఎంసి చైర్మన్



దర్శి మేజర్ న్యూస్. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఏఎంసీ చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు అన్నారు. మార్కెట్ యాడ్ నందు ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలును శుక్రవారం నిర్వహించారు. జాతీయ జెండాను దర్శి మార్కెట్ యాడ్ చైర్మన్ దారం నాగవేణి ఎగురవేశారు. అనంతరం సిబ్బందికి నూతన యూనిఫామ్‌ను చైర్మన్ దారం నాగవేణి - సుబ్బారావు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మస్తాన్రావు ఎ యంసి కార్యదర్శి పద్మ శేఖర్ సూపర్వైజర్ మస్తాన్ రావు డైరెక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తమ పురస్కారాన్ని అందుకున్న మార్కాపురం సిఐ



మార్కాపురం, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా మార్కాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ వి.సుబ్బారావు ఉత్తమ పురస్కారాన్ని జిల్లా ఎస్పీ దామోదర్ చేతుల మీదుగా అందుకున్నారు. శుక్రవారం ఒంగోలులోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో భాగంగా విధి నిర్వహణలో అంకిత భావం ప్రదర్శించిన అధికారులకు జిల్లా ఎస్పీ దామోదర్ ఉత్తమ పురస్కారాలు అందజేశారు. ఉత్తమ పురస్కారాన్ని అందుకున్న మార్కాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ వి. సుబ్బారావుకు అధికారులు, పలు పార్టీ నాయకులు, ప్రజలు, శుభాకాంక్షలు తెలిపారు.

## స్వాతంత్ర్యోత్సవంలో అక్షర కళాశాల సందడి

పామూరు, మేజర్‌న్యూస్: 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అక్షర జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగాయి. పట్టణంలోని పువ్వాడి రాధాకృష్ణ ఫంక్షన్ హాల్‌లో జాతీయ జెండాను కళాశాల కరస్పాండెంట్ కదిరి బాబు రంగారావు ఆవిష్కరించారు. ఎన్సీసీ విద్యార్థులు ఆయనకు గౌరవ వందనం అర్పించారు. దేశభక్తి గీతాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్తమ పాఠశాలగా అమ్మనబ్రోలు గురుకుల పాఠశాల

### సియం చంద్రబాబు చేతుల మీదుగా ప్రిన్సిపాల్ మాధవికి అవార్డు ప్రదానం



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: రాష్ట్ర స్థాయి ఉత్తమ పాఠశాల అవార్డును సాధించడం చాలా ఆనందంగా, గర్వంగా ఉందని రాష్ట్ర గురుకుల బాలికల పాఠశాల అమ్మనబ్రోలు ప్రిన్సిపాల్ కె.మాధవి తెలిపారు. 2024-25కు ఎస్ఎస్‌సి పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణతతో పాటు అత్యధిక సగటు మార్కులు సాధించడం వలన ఈ అవార్డుకు ఎంపికైనట్లు ఎతలిపారు. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం విజయవాడలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఈ అవార్డును అందుకోవడంతో తమ పాఠశాలపై మరింత బాధ్యతను పెంచిందని ప్రిన్సిపాల్ కె.మాధవి తెలిపారు. ఈ అవార్డు 2024-25 విద్యార్థులకు, పాఠశాల బోధన, బోధనేతర సిబ్బందికి అంకితమని తెలిపారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: తిమ్మారెడ్డిపల్లి గ్రామపంచాయతీలో 79వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా సచివాలయంలో జాతీయ జెండాను తిమ్మారెడ్డిపల్లి సర్పంచ్ కూడలి అరుణ దశరథ ఎగురవేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామ పార్టీ అధ్యక్షులు దోసపాటి వెంకట నరసయ్య, సొసైటీ చైర్ పర్సన్ కుందూరు నారాయణరెడ్డి, నీటి సంఘం అధ్యక్షులు ముక్కు శ్రీనివాసుల రెడ్డిలు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది వీఆర్వో బాదుర్ల, అసిస్టెంట్ ఇంజనీర్ అనిల్ కుమార్ రెడ్డి, వెల్ఫేర్ అసిస్టెంట్ వినోద్ కుమార్, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ నవ్య, డిజిటల్ అసిస్టెంట్ నవ్య, వార్డు నెంబర్స్ ఇరకసాని నరసయ్య, వేసపోగు తిరుపాలు, టిడిపి నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల త్యాగాలు స్ఫూర్తిదాయకం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: స్వాతంత్ర్య సంగ్రామంలో మహనీయులు పోరాటస్ఫూర్తిని ప్రతిఒక్కరు మార్గదర్శకంగా తీసుకుని దేశాభివృద్ధికి కృషి చేయాలని మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బి.వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం స్థానిక యస్సీప్రాథమిక పాఠశాలలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి అనంతరం పలువురు మాట్లాడుతూ అవినీతి రహిత సమాజానికి కృషిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జేయస్ ఆనంద్ బాబు,మండల టిడిపి అధ్యక్షుడు బి.వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, బిజెపి అధ్యక్షుడు ఇండ్లసత్యం,సర్పంచ్ శ్రీరాంపద్మావతి, ఉపసర్పంచ్ పి.నరసయ్య,బొబ్బారి రమేష్, కె.వెంకటస్వామి, బత్తుల వెంకటాద్రి, జె.లక్ష్మీ,వెంకటేశ్వర్లు, రాజా, రవి,పియంసి ప్రతినిధులు,స్థానికులు పాల్గొన్నారు.